



# వినుకొండ వార్త

దినపత్రిక

epaper.vinukondavartha.com

vnkvarta66@gmail.com

సంపుటి : 7 సంచిక : 22 గుంటూరు మంగళవారం 20 మే 2025 పేజీలు : 8 వెల : రూ. 2.00/-


శ్రీ విశ్వావసు నామ సంవత్సరం వైశాఖ మాసం వసంత ఋతువు ఉత్తరాయణం తిథి -అష్టమి రాహుకాలం – ప. 3.00 నుండి 4.30 వరకు. యమగండం – ఉ. 9.00 నుండి 10.30 వరకు. దుర్ముహూర్తం ఉ. 8.24 నుండి 9.12 వరకు. వర్జ్యము – రా. 10.35 నుండి 12.08 వరకు. అమృత ఘడియలు శే. అమృతం ఉ. 6.55 వరకు

# పగబట్టిన పెద్దన్న..

## భారత్‌కు ట్రంప్ షాక్ మీద షాక్ లు..

## శత్రు దేశాలతో కలిసి బిగ్ స్కెచ్..?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతం అనుసరిస్తున్న తీరుపై ప్రపంచ దేశాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ పై ట్రంప్ పగబట్టినట్లు కనిపిస్తోంది. ఇందుకు గత కొన్ని రోజులుగా ఆయన వ్యవహరిస్తున్న తీరే సాక్ష్యం. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న భారత్ లాంటి దేశాలకు సహకారం అందించాల్సింది పోయి ప్రపంచ దేశాల ముందు భారత్ ను కావాలనే తక్కువ చేసి మాట్లాడటం.. పాకిస్థాన్ లాంటి ఉగ్ర దేశంతో పోల్చడం ఇటు భారతీయులకు అటు ప్రపంచ దేశాలకు మింగుడు పడటం లేదు. పహల్గాం ఉగ్రదాడితో ఉలిక్కి పడ్డ భారత్ కు ప్రపంచ దేశాలు సానుభూతి తెలిపాయి. ఉగ్రవాదాన్ని అణచివేయాలని పిలుపునిచ్చాయి. పాకిస్థాన్ వైఖరిని తీవ్రంగా ఖండించాయి. కానీ పెద్దన్నగా చెప్పుకునే ట్రంప్ మాత్రం ఆశించినంత స్థాయిలో స్పందించలేదు. కానీ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మొదలైనప్పటి నుంచే భారత్– పాక్ చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని శ్వేతసౌథం నుంచి ప్రకటనలు వెలువడటం గమనార్హం. అంతేకాక భారత్– పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం చేసి యుద్ధం ఆపేశానని.. యుద్ధం ఆగిపోవడానికి తానే కారణం అని చెప్పుకొచ్చారు ట్రంప్. గల్ఫ్ దేశాల్లో ఇటీవల పర్యటించిన ట్రంప్ అక్కడ కూడా ఇదే పాట పాడారు. అంతేకాక ప్రపంచ దేశాల ముందు భారత్ ను తక్కువ చేసి మాట్లాడారు. తనకు భారత్– పాకిస్థాన్ రెండూ మిత్ర దేశాలనీ..ఇరు దేశాలతో సత్సంబంధాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. దీంతో పాకిస్థాన్ లాంటి ఉగ్రదేశంతో భారత్ ను పోల్చడం ఏంటని యావత్ భారతావని నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు పాకిస్థాన్కు యుద్ధంలో టర్కీ సపోర్ట్ చేసిన విషయం తెలిసిందే. టర్కీ నుంచి భారీగా డ్రోన్లు, ఇతర ఆయుధాలను పాకిస్థాన్ సరఫరా చేసకుంది. ఇప్పుడు ట్రంప్ ఆ దేశానికి సాయం చేస్తున్నారు. 225 మిలియన్ డాలర్ల విలువైన AMRAAM మిస్సైల్స్ ను టర్కీకి ఇచ్చేందుకు అమెరికా సిద్ధమైంది. అంతేకాక 79.1 మిలియన్ డాలర్ల 60 బ్లాక్– 2 క్షిపణులను కూడా టర్కీకి అందించనుంది అమెరికా. ఇదే క్రమంలో పాకిస్థాన్ కు అన్నివైపులా టర్కీ అండగా నిలుస్తోంది. ఈ క్రమంలో ట్రంప్ వైఖరిపై భారత్ లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డొనాల్డ్ ట్రంప్ ఇటీవల సౌదీ అరేబియా పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే.

అయితే అక్కడ నిర్వహించిన ఓ ప్రెస్ మీట్ లో ట్రంప్ వివాదాస్పదంగా మాట్లాడారు. భారత ఆర్థిక, వాణిజ్య వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహరించారు. భారత్ లో యాపిల్ సంస్థ పెట్టుబడులు పెట్టడం, యాపిల్ ఫోన్లను తయారు చేయడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఇది మరువక ముందే భారత్ నుంచి అమెరికాకు వెళ్లిన 15 మామిడి పండ్ల షిప్ మెంట్ లను అక్కడి అధికారులు.. సరైన పత్రాలు లేవనే కారణంగా అడ్డుకున్నారు. వీటి విలువ 5 లక్షల అమెరికా డాలర్లు ఉంటుందని సమాచారం. ఇది భారతీయ కరెన్సీలో 4 కోట్లుగా ఉంది. దీంతో వీటిని తిరిగి భారత్ కు తీసుకెళ్లిపోవడం లేదా అక్కడే ధ్వంసం చేయాల్సిన పరిస్థితి రైతులకు ఎదురైంది. ఇలా భారత్ కు ట్రంప్ షాక్ మీద షాక్ లు ఇస్తున్నారు. ప్రస్తుతం అమెరికా, చైనా దేశాలు ప్రపంచంలో అగ్రగామిగా ఉన్నాయి. రష్యా, భారత్, జపాన్ లాంటి దేశాలు తరువాతి స్థానాల కోసం పోటీ పడుతున్నాయి. చైనాను ఎలాగో అధిగమించలేమని చేతులెత్తేసిన ట్రంప్.. ఇక భారత్ పై పగ బట్టినట్లు తెలుస్తోంది. భారత్ ను సూపర్ పవర్ కాకుండా అడ్డుకుంటే తమ దేశ పరువు నిలుస్తుందని ట్రంప్ భావిస్తున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే భారత్ ప్రస్తుతం తన ఆయుధ సంపత్తిని పెంచుకుంటోంది. ప్రపంచ దేశాల సాయం లేకుండానే స్వతంత్రంగా ఎదుగుతోంది. అమెరికా సాయం కూడా తీసుకోవడం లేదు. దీంతో ట్రంప్ భారత్ పై కక్ష కట్టినట్లు తెలుస్తోంది. అమెరికా లాంటి దేశం నుంచి సాయం పొందితే ఆ దేశం చెప్పినట్లే తోక ఆడించాల్సిన పరిస్థితిలో భారత్ లేదు. ఈ కారణంగానే భారత్ పై ట్రంప్ పగబట్టినట్లు సమాచారం.



## కసిరెడ్డి పిటిషన్‌పై ముగిసిన విచారణ..

## సుప్రీం తీర్పు త్వరలో...

న్యూఢిల్లీ, మే 19: ఏపీ లిక్కర్ స్కాం కేసులో తన అరెస్ట్ చట్ట వ్యతిరేకమంటూ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి దాఖలు చేసిన పిటీషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ పూర్తి అయ్యింది. తీర్పును జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం రిజర్వ్ చేసింది. హైదరాబాద్‌లో నోటీసు ఇచ్చినప్పుడు చెప్పిన కారణాలు వేరని, కస్టడీ రిపోర్టులో వేరే కారణాలను వెల్లడించారని కసిరెడ్డి తరపు న్యాయవాది వాదించారు. విజయవాడకు తీసుకొచ్చిన తరువాత అవినీతి నిరోధక చట్టం కింద కూడా కేసు నమోదు చేశారని తెలిపారు. అరెస్ట్ సమయంలో కానీ, కస్టడీ సమయంలో కాని పీసీ యాక్ట్‌పై కసిరెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయలేదని, సుప్రీం పిటీషన్‌లో మాత్రం కొత్త అభ్యంతరాలను లేవనెత్తుతున్నారని ఏపీ ప్రభుత్వ తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా వాదనలు వినిపించారు. ఆంధ్రాకు చెందిన సీఐడీ వేరే రాష్ట్రంలో నోటీసులు ఇవ్వడం కూడా చెల్లవంటూ కసిరెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఇరు తరపు వాదనలను లిఖిత పూర్వకంగా సాయంత్రంలోగా ఇవ్వాలని సుప్రీం ధర్మాసనం తెలిపింది. విచారణ ముగియడంతో తీర్పును తరువాత వెల్లడిస్తామని సుప్రీం కోర్టు పేర్కొంది.

౨అలాగే బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించాలంటూ ఉన్నతన్యాయస్థానం అభిప్రాయపడిం ది. ఏపీ మద్యం కేసులో తన అరెస్ట్ చట్ట వ్యతిరేకమని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, తన కొడుకు అరెస్ట్‌లో నిబంధనలు పాటించలేదని.. అంతేకాకుండా తనకు ఇచ్చిన నోటీసులు చెల్లవంటూ కసిరెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై ఈరోజు (సోమవారం) సుప్రీంలో విచారణ ముగిసింది.

జస్టిస్ పార్థివాలా ధర్మాసనం ఈ కేసు విచారణను ముగించి తీర్పును రిజర్వ్ చేసింది. కసిరెడ్డి, ఉపేందర్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది మహేష్ జత్మలానీ వాదించారు. ఆంధ్రాకు చెందిన సీఐడీ వేరే రాష్ట్రంలో నోటీసులు ఇవ్వడం చెల్లదన్న వాదనలను కూడా పరిగణలోకి తీసుకోవాలని వాదించారు. అయితే కసిరెడ్డి, ఆయన తండ్రి దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్‌లను గతంలో హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దీంతో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఇద్దరు కూడా సుప్రీంలో సవాల్ చేశారు. వాదప్రతివాదనలు విన్న ధర్మాసనం ఇరువురి వాదనలను లిఖిత పూర్వకంగా ఈరోజు (సోమవారం) సాయంత్రానికి ఇవ్వాలని ఆదేశించింది.

## తెలుగు రాష్ట్రాల సీఎంలను కలిసిన బండారు దత్తాత్రేయ.. కారణం అదే ?



సీనియర్ పొలిటీషియన్, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలిశారు. ముందుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ మేరకు త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన ఆత్మకథ తెలుగు అనువాదం 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కోరారు. అలానే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును సైతం దత్తాత్రేయ కలిశారు. తన ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. హైదరాబాద్ వేదికగా ఈ పుస్తకావిష్కరణ వేడుక నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే ఈ వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో దేశ వ్యాప్తంగా పరిస్థితులు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో అటు రాజకీయాల పరంగా.. ఇటు పర్సనల్ గా కూడా వీరి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది.

బండారు దత్తాత్రేయ తన రాజకీయ, వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలను వివరిస్తూ ఆత్మకథను రచించారు. ఈ పుస్తకం ఇప్పటికే హిందీలో 'జనతా కీ కహానీ, మేరీ ఆత్మకథా' పేరుతో విడుదలైంది. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఈ హిందీ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇప్పుడు తెలుగు పాఠకుల కోసం 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దీనిని తీసుకువస్తున్నారు.



## పర్యావరణ పరిరక్షణే పరమావధిగా...!

### ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో, దేశంలోనే తొలిసారి

# ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్!!

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం.. అమరావతే రాజధాని అని తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఇటీవలె ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వచ్చి మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే శరవేగంగా రాజధాని నిర్మాణాన్ని చేపట్టేందుకు టీడీపీ–జనసేన–బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అమరావతి రాజధానిని హరిత నగరంగా మార్చేందుకు నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. వినూత్న ప్రయత్నం చేస్తోంది. దేశంలోనే తొలిసారి ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతిని చేపడుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా అమరావతిని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఈ నేపథ్యంలోనే దేశంలోనే తొలిసారిగా భారీ ఎత్తున ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కార్యక్రమానికి చంద్రబాబు సర్కార్ చర్యలు చేపట్టింది. ఈ ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను ఉన్న ప్రాంతం నుంచి తీసి.. సురక్షితంగా మరో చోటుకు తరలించి అక్కడ మళ్లీ నాటుతోంది. దీని వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని భావిస్తోంది. సాధారణంగా రోడ్ల విస్తరణ లేదా మరేదైనా అభివృద్ధి పనులు చేస్తున్నారంటే.. ఆ ప్రాంతంలో ఉన్న చెట్లను నరికివేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ ఎత్తున చేపట్టే అభివృద్ధి పనుల్లో చెట్లను నరికేయడం ద్వారా.. పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ క్రమంలోనే పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇచ్చేందుకు.. చెట్లను నరికివేయకుండా ట్రీ ట్రాన్స్‌లొకేషన్ పద్ధతి ద్వారా వాటిని సురక్షితంగా తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో భాగంగానే చెట్ల కొమ్మలను కత్తిరించి.. చెట్టు మొదట్లో చుట్టూ తవ్వి కొంతమేర వేళ్లను కత్తిరిస్తారు. ఆ తర్వాత వేరు వ్యవస్థ కుళ్లిపోకుండా దానికి ఫంగల్ ట్రీట్‌మెంట్ కూడా ఇస్తారు. వేరు చుట్టూ ఉన్న మట్టితో సహా చెట్టును క్రేన్ సహాయంతో పైకి లేపి.. చుట్టూ గోనె సంచిని చుడతారు. ఆ తర్వాత.. అక్కడ తీసిన చెట్లను తుళ్లూరు మండలం అనంవరంలోని ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సెంటర్‌కు తరలిస్తారు. ఆ సెంటర్‌లో పెద్ద ప్లాస్టిక్ సంచుల్లో కోకోపిట్, ఎర్రమట్టి, ఎరువులు కలిపిన మిశ్రమాన్ని నింపి, డ్రిప్ ద్వారా నీటి తడులను ఆ చెట్లకు అందిస్తారు. సాధారణంగా ఈ పద్ధతిలో చెట్లు బతికే అవకాశం 40 శాతం మాత్రమే ఉంటుంది. అయితే ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా 85 శాతం వరకు చెట్లను కాపాడే అవకాశాలు ఉంటాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ఇలా కొన్నిరోజులు సంరక్షించబడిన వేలాది చెట్లను అమరావతిలోని గ్రీన్ జోన్లలో నాటేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అమరావతిని పచ్చని నగరంగా తీర్చిదిద్దడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం చాటి చెప్పనుందని పేర్కొన్నారు.

# సంపాదకీయం

## రష్యా మల్కా ఫిరంగిపై నృసింహ మంత్రం?

రష్యా సైనిక పాటవానికి ప్రతీకగా నిలిచే శక్తివంతమైన 2S7 మల్కా ఆర్టిలరీ వ్యవస్థల్లో ఒకదాని బ్యారెల్‌పై సంస్కృత శ్లోకం కనిపించడం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా.., ముఖ్యంగా సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఫిరంగి వ్యవస్థల్లో ఒకటిగా పేరుగాంచిన మల్కాపై 'ఉగ్రం వీరం మహావిష్ణుం జ్వలంతం సర్వతోముఖం' అనే నృసింహ స్తోత్రం యొక్క భాగం చెక్కబడి ఉన్న దృశ్యాలు వైరల్ అవుతున్న వీడియోలాలలో కనిపించాయి. దాదాపు 257 మల్కా ఆర్టిలరీ వ్యవస్థలు రష్యా వద్ద ఉన్నాయని అంచనా. వీటి 203ఎంఎం ఫిరంగి మోసుకెళ్లే సామర్థ్యం, సుదూర లక్ష్యాలను ఛేదించగల ఖచ్చితత్వం రష్యా సైనిక బలగాలకు వ్యూహాత్మక బలాన్ని చేకూరుస్తున్నాయి. అయితే ఇలాంటి శక్తివంతమైన ఆయుధంపై భారతీయ ఆధ్యాత్మిక శ్లోకం ఉండటం అనేకమందిని ఆశ్చర్యపరుస్తోంది. వైరల్ అవుతున్న వీడియోలలో మల్కా ఫిరంగి బ్యారెల్‌పై స్పష్టంగా కనిపించేలా సంస్కృతంలో ఈ శ్లోకం రాయబడి ఉంది. హిందూ మతంలో విష్ణువు యొక్క భీకర రూపమైన నరసింహ స్వామిని కీర్తించే ఈ శ్లోకం, చెడును నాశనం చేసే, రక్షణ కల్పించే నరసింహుడి శక్తిని వర్ణిస్తుంది. రష్యన్లు తమ యుద్ధ ట్యాంకులు, ఫిరంగులు వంటి ఆయుధాలపై ఇలాంటి ఆధ్యాత్మిక లేదా ఇతరత్రా సందేశాలను రాయడం కొత్తేమీ కానప్పటికీ, ఒక భారతీయ సంస్కృత శ్లోకాన్ని, అదీ ఇంత శక్తివంతమైన ఫిరంగిపై ఎందుకు రాశారనే దానిపై నెట్టింట భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు ఇది సైనికుల వ్యక్తిగత నమ్మకం కావచ్చని అంటుంటే, మరికొందరు ఇది ఒక రకమైన ఆధ్యాత్మిక రక్షణ కోసమై ఉంటుందని భావిస్తున్నారు. ఇంకొందరు మాత్రం ఇదొక ప్రచార ఆర్భాటం లేదా ప్రత్యర్థులను మానసికంగా దెబ్బతీయడానికి ఉద్దేశించిన చర్య కావచ్చని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి, ఈ శాసనం వెనుక గల అసలు కారణంపై రష్యా అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. అయినప్పటికీ, రష్యా ఆర్టిలరీ వ్యవస్థపై నృసింహ మంత్రం ఉనికి ప్రపంచవ్యాప్తంగా సాంస్కృతిక , ఆధ్యాత్మిక అంశాలు సైనిక రంగంలోకి ఎలా ప్రవేశిస్తాయనే దానిపై ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. ఈ సంఘటన రష్యా సైనికులలో కొందరిలో భారతీయ సంస్కృతి లేదా ఆధ్యాత్మికత పట్ల ఉన్న ఆకర్షణను కూడా సూచిస్తుండవచ్చని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. ఏదేమైనా మల్కా ఫిరంగిపై నృసింహ మంత్రం వ్యవహారం ప్రస్తుతానికి ఒక అంతుచిక్కని రహస్యంగానే మిగిలి ఉంది.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పలనాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్





కారంపూడి, పల్నాడు జిల్లా, వినుకొండ వార్త : ౧- మండల కేంద్రమైన కారంపూడిలో కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న అదనపు గదులకు నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి లతో కలిసి పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఈ అదనపు గదుల వల్ల బాలికలు ఇబ్బంది పడకుండా, ఇంకా కొంతమందికి అవకాశం కల్పించే భాగంలోను, ఇక్కడే జూనియర్ కాలేజీ ఏర్పాటు అయినా సందర్భంలో , ఇక్కడ 10వ తరగతి పూర్తి చేసుకున్న బాలికలకు జూనియర్ కాలేజీ చదువులకు కూడా ఉపయోగపడే విధంగా గదులను పెంచుతున్నట్లుగా చెప్పారు. తధానంతరం జరిగిన కార్యక్రమంలో మండలంలోని మిర్యాల గ్రామానికి చెందిన దారెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 20 ఎస్సీ కుటుంబాల వారు ఎంపీ లావు కృష్ణదేవరాయలు, శాసనసభ్యులు బ్రహ్మానందరెడ్డి ల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకొని, వారి ఇరువురి చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పించుకున్నారు. గత ప్రభుత్వ కాలంలో విసిగిపోయామని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత, మాచర్ల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, రాష్ట్రంలో ఈ 11 నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి మేము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లుగా ఆ కుటుంబాల వారు ఏకపక్షంగా చెప్పుకొచ్చా రు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ ఎస్కే ఆఫ్రిమా,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు పంగులూరి పుల్లయ్య, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, కారంపూడి మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు నాగులు నాయక్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వున్నం లక్ష్మీనారాయణ, మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు కర్ణ సైదారావు, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్, పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు, ఉపాధ్యక్షులు నాగరపు రాముడు, పల్నాడు జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి గోరంట్ల నాగేశ్వరరావు, సన్నగండ్ల మాజీ సర్పంచ్ నరసింగ నాగేశ్వరావు, కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, మస్తాన్ జానీ, నంబూరు సైదయ్య, చప్పిడి రాము,మనుగొటి సత్యం, చప్పిడి దయాకర్, జనసేన పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇన్చార్జి బూసా రామాంజనేయులు, కారంపూడి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కేసాన్పల్లి కృష్ణ, ఎస్వీఆర్ కృష్ణ, చింతపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గమిడి పూర్ణచంద్రరావు, గాడిపర్తి పూర్ణయ్య, ఇంకా తెలుగుదేశం నాయకులు కూటమి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయపార్టీ తెలుగుదేశం: తెదేపా నేతలు




















వినుకొండ (వీఎన్కే వార్త) వినుకొండలో ఘనంగా నియోజకవర్గస్థాయి మహానాడు.మహానాడులో పాల్గొన్న తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు, చీఫ్ విప్ జీవీ.మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి, డీసీసీబీ చైర్మన్ మక్కెన, కొమ్మాలపాటి శ్రీధర్ దేశంలోనే ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయపార్టీ తెలుగుదేశం మాత్రమే అంటూ ముక్తకంఠంతో నినదించారు పల్నాడుజిల్లాముఖ్య నాయకులంతా. పేదవాడికి పట్టెడన్నం, ఆత్మ గౌరవం, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ ఏ ఆశయాలతో పార్టీని ప్రారంభించారో, వాటినే ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. ఈ నెల 27నుంచి కడప వేదికగా జరగబోతున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకి సన్నాహకంగా సోమవారం వినుకొండలో నియోజకవర్గ స్థాయి మహానాడును నిర్వహించారు. గడిచిన ఏడాది సాగించిన పోరాటాలు, సాధించిన విజయాలుగుర్తుచేసుకుంటునే రానున్న ఏడాదికి సన్నద్ధం కావడానికి ఈ సందర్భాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వినుకొండలో ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి మహానాడు నిర్వహించారు. తిమ్మాయపాలెం రోడ్డులోని వై కన్వెన్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి మహానాడు సోమవారం ఘనంగా జరిగింది. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెదేపా వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 27 నుంచి 29వ తేదీ వరకు కడపలో జరగనున్న రాష్ట్ర మహానాడును విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఐదేళ్ల పాటు రాక్షస పాలనకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడిన మన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని.. కాస్త ఓపిక పట్టాలని పేర్కొన్నారు. తెదేపా పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందని, ప్రజల సంక్షేమం ఓ వైపు.. రాష్ట్ర అభివృద్ధి మరోవైపుతో తనదైన ముద్ర వేసుకుంటుందని అభిప్రాయపడ్డారు నేతలు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని అలాగే నియోజకవర్గంలోనూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, సైనికుల్లా పనిచేయాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. పలు తీర్మానాలపై చర్చించి నియోజకవర్గ, మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న, వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం, అగ్రికల్చర్, వెటర్నరీ కళాశాలల ఏర్పాటు, లెదర్ పార్కు, బొల్లాపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులందరికీ బోర్లు, ఎస్టీ గిరిజన ఆశ్రమ పాఠశాల మంజూరు, పి.ఎం.జి.ఎస్.వై. పథకం కింద మైనర్ ఇరిగేషన్ చెరువులను ఆర్‌ఆర్‌ఆర్ పథకం కింద అభివృద్ధి చేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మొదట మాట్లాడిన తెలుగుదేశం పార్టీ లోక్‌సభా పక్ష నాయకుడు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఎన్టీఆర్ హయాం నుంచి తెలుగుదేశం పార్టీ అంటే అభివృ ద్ధి, సంక్షేమానికి పర్యాయపదంగా నిలిచిందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా అదే స్ఫూర్తిని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచించారు. భవిష్యత్‌లోనూ ఆ పేరు నిలబెట్టాలన్నా రు. వ్యక్తిగతంగా మనకేం కావాలి అన్నదానికంటే మన ఊరికి, ప్రాంతానికి అవసరమైన వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. కేంద్రపథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఉన్న రాయితీలను ఉపయోగించు కోవాలన్నారు. అనంతరం చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ సమాజంలో వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశంలో ఉన్నందుకు ప్రతిఒక్కరు ఎంతో గర్వపడాలన్నారు. మహిళలకు ఆస్తిహక్కు, రూ. 2కే కిలోబియ్యం వంటి కార్యక్రమాల ద్వారా ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్నమాటకు నిజమైన అర్థం చెప్పారన్నారు. తెలుగునాట బీసీలకు రిజర్వే షన్లు కల్పించి వారి రాజకీయ చైతన్యం, నాయకత్వానికి బాటలు వేసింది ఎన్టీఆర్, చంద్రబాబే అన్నారు. ఎన్టీఆర్ ఏ ఆశయాలైతే సాధించాలని అనుకున్నాదే అదే దిశగా పార్టీని చంద్రబాబు నడిపిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం ఈ దఫా ప్రభుత్వంలో బీసీల రక్షణకు ప్రత్యేకచట్టం చేసిన చంద్రబాబు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. రాష్ట్రంలో పేదల పింఛన్ రూ. 4వేలు చేసిన ఘనత తెలుగుదేశం, చంద్రబాబుకే చెందుతుందన్నారు. ఇలాంటి తరుణంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగానే జరగబోతున్న కడప మహానాడుకు పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలనిపిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ తెలుగునాట రాజకీయ చైతన్యం, అన్నివర్గాలకు అధికారం తెలుగుదేశం పార్టీ ద్వారానే సాకారమైందన్నారు. అలాంటి చైతన్యవంతమైన పార్టీలో ఉన్నవారంతా అదే విలువలతోపనిచేస్తున్నారన్నారు. లక్ష్యాలు పెట్టుకోవాలి. వాటి చేరుకునే ప్రణాళికలు ఉండాలి. మహానాడు ద్వారా అందుకు అవకాశం చిక్కుతుంది. మహానాడు ద్వారా తీసుకునే నిర్ణయాలు పార్టీ, రాష్ట్ర అబివృద్ధికి ఉపయోగ పడతాయన్నారు. కష్టపడినవారికి ఎప్పు డూ పార్టీలో మంచి స్థానం లభిస్తుందన్నారు. ఏ స్థాయికి చేరినా ఎప్పుడూ పార్టీకి విధేయులై ఉండా లన్నారు. సామాజిక న్యాయానికి ఎప్పుడూ పార్టీ అధిష్ఠానం పెద్దపీట వేస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నో కష్టాలు దాటుకుని వచ్చిందని, ఎప్పుడూ ప్రజల్లో ఉండాలనేదే సీఎం చంద్రబాబుసంకల్పమన్నారు. జగన్ రెడ్డి తెదేపానే లేకుండా చేయాలని చూశారని, ఈరోజు వైకాపా ఉంటుందో లేదో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వైసీపీ నేతలు హామీల అమలుపై లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా వైసీపీ నేతలు చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మానుకొండ శివప్రసాద్, గంగాధర్,, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పాక్ టార్గెట్‌లో గోల్డెన్ టెంపుల్.. గీత కూడా పడనివ్వని ఆర్మీ

ఆపరేషన్ సిందూర్‌ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై రెచ్చగొట్టే చర్యలు ఉండొచ్చని ఊహించింది. "పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశాలు కనిపించాయి. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్స్.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారు" అని మేజర్ జనరల్ వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి.

వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్ట్రన్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.



# నందిగం సురేశ్‌కు జూన్ 2 వరకు రిమాండ్

మంగళగిరి: వైకాపా నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు మంగళగిరి కోర్టు జూన్ 2 వరకు రిమాండ్ విధించింది. ఆయన్ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలిస్తున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో తెదేపా కార్యకర్త రాజుపై దాడి చేసిన కేసులో ఆదివారం ఆయన్ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

కోర్టులో హాజరుపరచడానికి ముందు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నందిగం సురేశ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, మధుమేహం స్థాయులను పరీక్షించారు. సురేశ్‌ను కోర్టులో ప్రవేశపెట్టే సమయంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. కోర్టు ప్రాంగణంలో ఇతరులను ఖాళీ చేయించారు. ఆయన అనుచరులు భారీగా చేరుకోవడంతో వారిని అక్కడి నుంచి వెళ్లగొట్టారు.



# భారత్ ధర్మసత్రం కాదు

## ఆశ్రయం ఇచ్చేందుకు భారత్ ధర్మసత్రం కాదు: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

దిల్లీ: ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు భారత్ ఉచిత సత్రం కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. మన దేశంలో ఆశ్రయం కోరుతూ శ్రీలంక జాతీయుడు వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ధర్మాసనం ప్రశ్నించింది. అసలేం జరిగిందంటే.. నిషేధిత సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ)తో సంబంధాలున్నాయని ఆరోపణలతో 2015లో శ్రీలంకకు చెందిన ఓ వ్యక్తిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 2018లో అతడిని దోషి తేలుస్తూ 10 ఏళ్ల శిక్ష ఖరారు చేసింది. అనంతరం ఆ వ్యక్తి మద్రాసు హైకోర్టును ఆశ్రయించగా.. శిక్షను ఏడేళ్లకు తగ్గిస్తూ ఉన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించింది. అయితే, శిక్ష పూర్తి కాగానే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. దీనిపై నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. తాను చట్టబద్ధమైన వీసాపైనే భారత్‌కు వచ్చానని, స్వదేశంలో తన ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొన్నాడు. అంతేగాక, తన భార్యాపిల్లలు ఈ దేశంలోనే సెటిల్ అయ్యారని తెలిపాడు. తనకు ఇక్కడే ఆశ్రయం కల్పించాలని కోరాడు. దీనికి జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. "ప్రపంచం నలుమూలల నుండి వచ్చే శరణార్థులకు భారతదేశం ఆశ్రయం ఇవ్వాలా? ఇప్పటికే మా దేశంలో 140 కోట్ల మంది జనాభా ఉంది. అన్ని దేశాల నుంచి వచ్చే వారిని ఆదరించేందుకు భారత్ ధర్మశాల కాదు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇక్కడ సెటిల్ అయ్యేందుకు మీకేం హక్కు ఉందని ప్రశ్నించింది. దీనికి పిటిషనర్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శ్రీలంకలో అతడి ప్రాణాలకు ముప్పు ఉందని తెలిపారు. అలాగైతే మరో దేశానికి వెళ్లండని సుప్రీం కోర్టు సూచించింది.




# టిఫిన్ బాక్స్ లో బాంబు..! విజయనగరం ఉగ్ర కుట్రలో సంచలన నిజాలు..!

విజయనగరం, మే 19: విజయనగరం ఉగ్ర కుట్ర కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సౌది నుంచి వచ్చే ఆదేశాలను సిరాజ్, సమీర్ అమలు చేస్తున్నట్లు దర్యాప్తు సంస్థలు, పోలీసులు గుర్తించారు. రంపచోడవరం అటవీ ప్రాంతంలో బాంబు పనితీరుపై సిరాజ్ రిహార్సల్ చేసినట్లు తేల్చారు. గత ఆరు నెలల్లో సిరాజ్ మూడు సార్లు సౌదీ వెళ్ళినట్టు పోలీసులకు వివరాలు అందాయి. టిఫిన్ బాక్స్ బాంబ్‌లు తయారు చేయాలని సిరాజ్, సమీర్‌కు సౌదీ నుంచి ఆదేశాలు వచ్చినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఆరుగురు వ్యక్తులు ఇన్స్టాగ్రామ్ గ్రూపు క్రియేట్ చేసుకున్నారని .. సిరాజ్, సమీర్‌తో పాటు టీంలో కర్ణాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నట్లు తేలింది. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఆరుగురు గ్యాంగ్ కలిసి ఉన్నట్లు గుర్తించారు. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి వచ్చే ఆదేశాలు అమలు చేయడంపై మీటింగ్ పెట్టుకున్నట్లు తెలుస్తోంది. టిఫిన్ బాక్స్ బాంబులు తయారు చేయాలని ఇద్దరికీ ఆదేశాలు రాగా.. మిగతా నలుగురికి బాంబులు పెట్టే టార్గెట్లు గుర్తించాలని ఆదేశాలు వచ్చినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. హైదరాబాద్, విజయనగరంలో ఉగ్రకుట్రకు తెరలేపిన ఘటనలో ఓ వైపు ఎన్ఐఏ, మరోవైపు లా అండ్ ఆర్డర్ పోలీసులు విచారణ జరుపుతున్నారు. నిన్న ఇద్దరు వ్యక్తులను విజయనగరం పోలీసులు అరెస్ట్ చేశారు. విజయనగరానికి చెందిన సిరాజ్, సికింద్రాబాద్ బోయగూడకు చెందిన సమీర్‌లను అరెస్ట్ చేసిన తర్వాత.. వారి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలను ప్రస్తావించారు. కొంత కాలంగా ఇన్స్టాగ్రామ్‌లో ఒక గ్రూప్‌ను ఏర్పాటు చేసి ఆరు మంది ఆ గ్రూప్‌లో ఉన్నారని, వీరికి సౌదీ అరేబియాలో ఉన్న ఐసిస్ ఉగ్రవాదులతో సంబంధాలు పెట్టుకుని వారిచ్చే ఆదేశాలతో కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. సౌదీ నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేయడమే వీరి పాత్ర అని పోలీసుల విచారణలో తేలింది. విజయనగరం వెళ్లిన ఎన్ఐఏ అధికారులు.. అక్కడి పోలీసుల నుంచి కొంత సమాచారాన్ని తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిద్దనీ కస్టడీకి ఇవ్వాల్సిందిగా ఈరోజు (సోమవారం) కోర్టులో కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేయనున్నారు. కస్టడీకి వచ్చిన అనంతరం హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లో ఎంత మందిని రిక్రూట్ చేశారు, ఐసిస్ ఉగ్రవాదులతో వీళ్లకున్న సంబంధాలు ఏంటి అనే అంశాలు విచారణలో వెల్లడి కావాల్సి ఉంది. అలాగే బాంబు పెట్టేందుకు ఎక్కడెక్కడ టార్గెట్‌లు పెట్టారు అనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన సమయంలో అమ్మోనియం నైట్రేట్, సల్ఫర్, అల్యూమినియం పౌడర్‌ను సీజ్ చేశారు. అమెజాన్‌లో టిఫిన్ బాక్సులు, వైర్లు, సెల్స్ సిరాజ్ ఆర్డర్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. సిరాజ్ పలుమార్లు సౌదీకి వెళ్లి వచ్చిన నేపథ్యంలో ఇద్దరిని కస్టడీలోకి తీసుకుంటే మరికొన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. పోలీసుల విచారణ తర్వాత ఈ కేసును ఎన్ఐఏకు బదిలీ చేస్తే.. ఎన్ఐఏ పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి ఈ కుట్ర కోణాన్ని బయటపెట్టే అవకాశం ఉంది. మిగిలిన నలుగురు వ్యక్తులు ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది.

# తిరుమల శ్రీవారికి భారీ వెండి అఖండాలు విరాళమిచ్చిన మైసూరు రాజమాత



తిరుమల: తిరుమల శ్రీవారికి మైసూరు రాజమాత ప్రమోదాదేవి రెండు భారీ వెండి అఖండాలు (అఖండ దీపాలు)ను విరాళంగా అందజేశారు. రంగనాయకుల మండపంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఆలయ అధికారులకు వాటిని అందించారు.

ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువు ఉంటుంది. ఈ అఖండాలు శ్రీవారి గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహారాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు చరిత్రలో ఉంది. శతాబ్దాల తర్వాత ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించడం విశేషం.




# ఆ నలుగురిని కస్టడీకి ఇవ్వండి.. సిట్ పిటిషన్

అమరావతి, మే 19: ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులు నలుగురిని కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, ఈ కేసులో ఏ1గా ఉన్న కశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరారు. వీరు నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని సిట్ బృందం పేర్కొంది. మద్యం ముడుపులు, కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని.. అందువల్లే నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అప్పుడు మాత్రమే ఈ కేసు తదనంతర దర్యాప్తుకు అవకాశం ఉంటుందని తెలిపింది. సిట్ పిటిషన్‌పై రేపు (మంగళవారం) విచారణ జరిగే అవకాశం ఉంది. మరోవైపు రాజ్‌కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై ఈరోజు ఏసీబీ కోర్టు విచారణకు రాగా.. కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఈడీ తరపు న్యాయవాదులు కోరారు. విచారణను ఏసీబీ కోర్టు రేపటికి (మంగళవారం) వాయిదా వేసింది. ఇదే సమయంలో నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు రేపు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఆసక్తికరంగా మారింది. మరోవైపు లిక్కర్ స్కాం కేసులో ఏ33గా ఉన్న గోవిందప్పను వారం రోజుల పాటు కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. అలాగే లిక్కర్ కేసులో ఏ30 పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. దిలీప్‌కు బెయిల్ మంజూరు చేస్తే విచారణకు విఘాతం కలుగుతుందంటూ పేర్కొన్నారు. ఈ కేసులో దిలీప్ ద్వారా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మొత్తం వ్యవహారం నడిపించారని సిట్ అధికారులు తెలిపారు. పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై రేపు కోర్టులో విచారణ జరుగనుంది. ఇక ఈ కేసులో ఏ6గా ఉన్న సజ్జల శ్రీధర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు రేపు విచారించనుంది.

# డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా.. లోకేశ్ సీరియస్



విశాఖపట్నం, మే 19: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో తమకు కావాల్సినంత సంఖ్య బలం ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సోమవారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ.. నిన్నటి వరకు.. డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం కావడానికి ఒక కారణం ఉందన్నారు. గత రాత్రి 11.00 గంటలకు ఆ పదవి జనసేన పార్టీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ పదవి కోసం టీడీపీలో ఆశావాహులున్న మాట వాస్తవమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక ఈ ఎన్నిక వాయిదా పడడానికి కోఆర్డినేషన్ సమస్య కూడా ఒక కారణమన్నారు. అందుకే ఈ ఇబ్బంది వచ్చిందని ఆయన తెలిపారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా వస్తారని తాము ధీమాతో ఉన్నామన్నారు. దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మరోవైపు.. విశాఖపట్నంలో నేడు జరగాల్సిన డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడడం.. అందుకు పార్టీ కార్పొరేటర్లు గైర్హాజరు కారణం కావడంపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ ఎన్నికకు గైర్హాజరైన వారికి నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశించారు. కొందరిపై చర్యలకు వెనకాడ వద్దని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ఆయన కీలక సూచన చేశారు. మరోసారి ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విశాఖపట్నం డిప్యూటీ మేయర్ ఎన్నిక ఈ రోజు జరగాల్సి ఉంది. కానీ కౌన్సిల్‌లో సభ్యులు మొత్తం 74 మంది ఉంటే.. 54 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ డిప్యూటీ మేయర్ ఎన్నికకు 56 మంది సభ్యులు అవసరమవుతారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికను మంగళవారం నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంకోవైపు ఈ డిప్యూటీ మేయర్ ఎన్నికకు కౌన్సిల్ సభ్యులంతా హాజరు కావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

# విశాఖ స్టీల్‌లో ప్రమాదం.. 300 టన్నుల ద్రవ ఉక్కు నేలపాలు



విశాఖపట్నం: విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఫలితంగా బ్లాస్ట్‌ఫర్నేస్-2లో సుమారు 300 టన్నుల ద్రవ ఉక్కు నేలపాలైంది. ఫర్నేస్ నుంచి టర్బో ల్యాడిల్ కార్‌లోకి (టీఎల్‌సీ) ద్రవ ఉక్కును నింపి, ఎస్ఎంఎస్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇంతలో ఒక్కసారిగా టీఎల్‌సీకి రంధ్రం పడి ద్రవ ఉక్కు కిందపడిపోయింది. ఈ ఘటనలో కేబుల్స్ కాలిపోయి, ట్రాక్ దెబ్బతింది. ఎలాంటి ప్రాణనష్టం లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, అగ్నిమాపక సిబ్బంది మంటల్ని అదుపు చేసి ట్రాక్ మీద పడిన ఉక్కును, ల్యాడిల్ కార్‌ను తొలగించే పనులు చేపట్టారు. కాగా.. టీఎల్‌సీకి ఇటీవలే రిఫ్రాక్టరీ లైనింగ్ వేసి సిద్ధం చేశారు.

అది సుమారు 1,050 హీట్ల వరకు పని చేయాల్సి ఉండగా, 500 హీట్లకే రంధ్రం పడిపోవడంతో లైనింగ్ పనుల్లో నాణ్యత కొరవడిందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిపుణులైన సిబ్బందితో పనులు చేయించాలని స్టీల్ ఇంటక్ అధ్యక్షుడు పి.వి.రమణమూర్తి, సీటూ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి డిమాండ్ చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు.. ఐదుగురి దుర్మరణం

డోన్ , తాడ్వాయి: తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. నంద్యాల జిల్లాలో జరిగిన ఘటనలో ముగ్గురు.. తెలంగాణలోని ములుగు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు.

ఈ ప్రమాదాల్లో మొత్తం 18 మందికి గాయాలయ్యాయి. ఏపీలోని నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పోదొడ్డి వద్ద కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. మృతులను కర్ణాటకలోని తుమకూరుకు చెందిన సంతోష్(47), లోకేశ్ (37), నవీన్ (37)గా పోలీసులు గుర్తించారు. శ్రీశైలం, మహానంది ఆలయాలను దర్శించుకుని డోన్ మీదుగా తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. తెలంగాణలోని ములుగు జిల్లా తాడ్వాయిలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఇసుక లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు మృతిచెందగా.. 15 మందికి గాయాలయ్యాయి. మృతులను చెట్టుపెల్లి శ్వేత (40), నూగ దుర్గ (38)గా గుర్తించారు. ట్రాక్టర్ మేడారం వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ములుగు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.





నగర పాలక సంస్థ, గుంటూరు(వి.ఎన్. కె.వార్త) గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని పార్క్ ల్లో అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కమిషనర్ గారు శ్యామలా నగర్, చౌడవరం, పొత్తూరు తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ నగరంలోని పార్క్ ల్లో నూతనంగా చేట్టాల్సిన అభివృద్ధి పనులను అత్యవసర ప్రాతిపదికన చేపట్టాలన్నారు. శ్యామలా నగర్ పార్క్ లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ఎక్విప్మెంట్ ల మరమత్తులను టెండర్ ఓపెన్ కాగానే పనులు చేపట్టాలని డిఈఈని ఆదేశించారు. పార్క్ ల్లో పచ్చదనం పెంపుకు ఉద్యానవన విభాగ సిబ్బంది ప్రత్యేకదృష్టిసారించాలన్నారు. వర్షాలకు పార్క్ ల వాకింగ్ ట్రాక్ లలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేయడం ద్వారా ప్రధాన ప్రాంతాల్లో బ్లాక్ స్పాట్స్ లేకుండా చేయవచ్చని, అందుకు పిన్ పాయింట్ గా పారిశుధ్య పనులు జరిగేందుకు సచివాలయం పరిధిలో కార్మికుల హాజరు, పనితీరు, పారిశుధ్యం పూర్తిగా శానిటేషన్ కార్యదర్శే భాద్యత వహించాలన్నారు. డ్రైన్లు శుభ్రం చేయడం లేదని ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు మధ్యాహ్నం సమయంలో కార్మికులు డ్రైన్లు శుభ్రం చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నోడల్ అధికారులు కూడా ప్రతి రోజు పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేసి, లోపాలు ఉన్న ప్రాంతాల్లో నివేదిక ఇవ్వాలన్నారుపర్యటనలో డిఈఈ శ్రీనివాసరావు, టిపిఎస్ లు, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.






నగర పాలక సంస్థ, గుంటూరు(వి.ఎన్. కె.వార్త) అన్నక్యాంటీన్లలో ప్రతి రోజు నిర్దేశిత సమయంలోనే ఆహారం అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అక్షయ పాత్ర సిబ్బందికి స్పష్టం చేశారు. సోమవారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశిత సమయాన్ని అన్న క్యాంటీన్లలోపాటించాలన్నారు. ప్రతి రోజు వచ్చే ప్రజల సంఖ్యకు అనుగుణంగా ఇండెంట్ పెంచుకోవాలని, ఏ ఒక్కరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదన్నారు. క్యాంటీన్ కు వచ్చే ప్రజలు తమ అభిప్రాయాలను క్యాంటీన్లోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియచేయవచ్చని పేర్కొన్నారు. జిఎంసి నోడల్ అధికారులు కూడా ప్రతి రోజు క్యాంటీన్లను పరిశీలించి, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





నగర పాలక సంస్థ, గుంటూరు(వి.ఎన్. కె.వార్త)గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను భాధ్యతగా అధికారులు సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 24 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టుతయారుచేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా ఆర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారంతెలియచేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 40 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 23, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 9, ప్రజారోగ్య విభాగం 3 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిసిపి సూరజ్, ఉపా సెల్ పిఓ రామారావు, మేనేజర్ బాలాజీ బాష తదితరులు పాల్గొన్నారు.





నగర పాలక సంస్థ, గుంటూరు(వి.ఎన్. కె.వార్త)గుంటూరు నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్యం అందించడంలో రాజీ లేదని, విధుల్లోనిర్లక్ష్యంగాఉండేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర గారు స్పష్టం చేశారు. సోమవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ తో కలిసి నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, నోడల్ అధికారులు, విభాగాదిపతులతో పారిశుధ్యం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడంలో పారిశుధ్యం అత్యంత కీలకమని, పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్నిసహించబోమన్నారు. నగర ప్రజలు సంతృప్తి చెందేలా పారిశుధ్య పనులు చేపట్టాల్సిందేనని, నిర్లక్ష్యంగా ఉండే వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్ర స్తాయిలో ప్రజలకు బాధ్యతాయుతమైన సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల ప్రాధమిక విధి అని, ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుండి అందే అర్జీలు, సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు. వీధి కుక్కల నియంత్రణ పై నిబంధనలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని, ఇందులో శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో పారిశుధ్యం మేరుగుదలకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని, ఇప్పటికీ కొందరు విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని పలు పిర్యాదులుఅందుతున్నాయన్నారు. పారిశుధ్య పనులు పర్యవేక్షణకు ఒక్కో శానిటరీ డివిజన్ కు ఇద్దరు నోడల్ అధికారులను, 10 డివిజన్లకు ఒక విభాగాధిపతి, నియోజకవర్గానికి ఒక డిప్యూటీ కమిషనర్ ను కేటాయించామన్నారు. ప్రతి రోజు ఉదయం మస్టర్ నుండి సాయంత్రం పని పూర్తయ్యేవరకు నోడల్ అధికారులు పర్యవేక్షణ చేసి ఏ రోజుకు ఆ రోజు నివేదిక ఇస్తారని, నివేదిక మేరకు చర్యలుకూడాఉంటాయన్నారు. కార్మికుల హాజరు సచివాలయం పరిధిలోనే కార్యదర్శే తీసుకోవాలని, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు తీసుకోవడానికి వీలు లేదన్నారు. పారిశుధ్యం మెరుగుదలకు జియంసి నుండి సంపూర్ణ సహకారం అందిస్తున్నప్పటికీ కొందరి నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు సంతృప్తి కరమైన పారిశుధ్యం అందటం లేదన్నారు. ఇక నుండి పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం సంహించబోమని, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుసదరు సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, యస్.ఈ నాగామల్లెస్వరావు, సిటీ ప్లానర్ రాంబాబు, సి.యం.ఓ. హెచ్ డాక్టర్ అమృతం, సెక్రటరీ బి. శ్రీనివాసరావు, వి.ఎ.యస్ డాక్టర్ వెంకటేశ్వరరావు, నోడల్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా వార్తలు

## వివిధ సమస్యలపై తరలివచ్చిన అర్జీదారులు

### అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు













మంగళగిరి (వీ ఎన్ కే వార్త)వివిధ సమస్యలపై నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి వెల్లువెత్తిన అర్జీ దారుల నుండి శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అర్జీలు స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు ప్రకాశం జిల్లా మర్రిపూడి మండలానికి చెందిన టి. లక్ష్మిరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తాను 2019 లో సిమెంట్ రోడ్డు వర్క్ లు చేశానని దానికిసంబంధించిన బిల్లులు రాలేదని దయ చేసి బిల్లు ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం గార్లదిన్నె గ్రామంలో గ్రామ కంఠ భూములను కొందరు కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కుమ్మరి రామపుల్లయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. విజయనగరానికి చెందిన యాగాటి వరలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వస్తున్న స్థలాన్ని పక్కవారు ఆక్రమించుకొని శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని చర్యలు తీసుకొని తమ భూమి కబ్జా కాకుండా చూడాలని విజ్ఞప్త చేశారు.

పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండల కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసి.. స్థానిక పేద బీసీ విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలవాలని డి. శ్రీనివాసరావు అనే వ్యక్తి అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు కర్నూలు జిల్లా ఆధోని మండలం నారాయణపురం గ్రామానికి చెందిన మసాపురం అంజనయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. రీ సర్వేలో తన భూమిని మల్లేసప్ప కబ్జా చేశాడని.. తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశాడు. తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిక మండలం కల్లివెట్టు గ్రామ పరిధిలో 21 ఎకరాల అటవీభూమిని కల్కి ట్రస్టువారిఆక్రమించుకున్నారని వారి ఆక్రమణ నుండి భూమిని విడిపించి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూములు దొంగల పాలు కాకుండా కాపాడాలని ఒంగోలుకు చెందిన నార్నె వెంకట సుబ్బయ్య గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశాడు.













**మంగళగిరి(విఎన్కె వార్త)రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా శ్రీమతి డా. రాయపాటి శైలజ గారు ఈ రోజు ఉదయం మంగళగిరిలోని రాష్ట్ర మహిళ కమిషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఈరోజు (19-05-2025) రాత్రి 7 గంటలకు ఇన్నర్ రింగ్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ , ఫేస్ - 2 నందు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. డిడి ఐ అండ్ పీఆర్ , గుంటూరు.**

# అట్టహాసంగా బాపట్ల నియోజకవర్గ "మహానాడు...

### భారీగా హాజరు అయిన నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు....








బాపపట్ల:వినుకొండ వార్త:సోమవారం బాపట్ల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయయం బాపట్ల నియోజకవర్గ శాసనస భ్యులువేగేశన నరేంద్ర వర్మ గారి ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ మహానాడు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న శ్రీ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అదే విధంగా ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకస్మిక మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలం,బలగం కార్యకర్తలు అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అను నిత్యం పాటు పడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. రాబోయే రోజుల్లో కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులలో సముచిత స్థానం కలిపిస్తామని అన్నారు అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కూటమి పార్టీల తో కలిసి ముందు వెళ్లి ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త కష్టపడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు భావుడా చెర్మన్ సలగల రాజశేఖర్ బాబు గారు, రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ గారు,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి గారు, నాలుగు మండలల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు,మహిళా కమిటీ నాయకులు,అనుభంద విభాగ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెనుమూడిలో బుద్ధుని పార్కును నిర్మించాలి




రేపల్లె(వి.ఎన్ కెవార్త) మండలంలోని పెనుమూడి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన పాత ఆర్ అండ్ బి రోడ్డుకు మధ్యలో ఉన్న 40 సెంట్లు లోతట్టు ప్రాంతాన్ని మెరక చేసి అక్కడ 50 అడుగుల గౌతమ బుద్ధుని విగ్రహముతో కూడిన పార్కును ఏర్పాటు చేయాలని సామాజి కవేత్త దోవా రమేష్ రాంజీ కలెక్టర్ జె వెంకట మురళికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుమూడి - పులిగడ్డ వారధికి అభిముఖంగా ఆ ప్రాంతంలో బుద్ధిని విగ్రహాన్ని నెలకొల్పి పార్కు నిర్మాణం జరిపితే రేపల్లె నియోజక వర్గంలో పెనుమూడి పర్యాటక ప్రదేశంగా మారుతుందని వివరించా రు. స్పందించిన కలెక్టర్ వెంకట్ మురళి పర్యాటక శాఖ అధికారులకు రేపల్లె ఆర్డీవోకు స్థలాన్ని పరిశీలించి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.



అమరావతి (వి.ఎన్కె వార్త) 'సీబీఎన్ పాత్ వేస్ టు సక్సెస్' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు 75 ఏళ్ల జీవిత ప్రస్థానాన్ని గురించి వివరిస్తూ ఐబీటీ మద్రాస్ పూర్వ విద్యార్థి డి. రాజేష్ కుమార్, రీచ్ ఎయిట్స్ ఈటీ %డ% సీ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ డీ.ఏ.రాజు సంయుక్తంగా ఈ పుస్తకాన్ని రచించారు. దీనిని సచివాలయంలో సోమవారం సీఎం ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో సీఎం చంద్రబాబు జీవితాంశాలు, విజన్, విజయ సూత్రాలు, అభివృద్ధి విధానాలు వంటి వివిధ అంశా లను గురించి పొందుపరిచారు. సీఎంను కలిసిన వారిలో వీఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బన్ బాబు పాల్గొన్నారు.

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక నిరుపేద యాచకుడికి 10 కేజీల బియ్యం అందజేసినారు.



కర్లపాలెం(వి.ఎన్.కే వార్త) శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం లో భాగంగా ఒక నిరుపేద యాచకుడికి 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యము నిత్యవసర సరుకులు దుప్పట్లు అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన రామరాజు వరంగల్, పెనుమెత్స రసింహమూర్తి రాజు తడ, హనుమంతరావు నాయుడు పెనుమత్స చిన్న చిన్న, పెనుమత్స మల్లికార్జున రాజు, తిరువీ దుల రవికుమార్ ,మంతెన నాగవర్మ ,వానపాల శ్రీనివాస రాజు ,భాగ్యరాజ్ పాల్గొన్నారు

## పి జి ఆర్ ఎస్ కు 256 అర్జీలు

చిత్తూరు, మే 19 :సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ జి. విద్యాధరి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ కె. మోహన్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ, విజయలక్ష్మి, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

మొత్తం: 256 అర్జీలు



**ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ మరియు సర్వే శాఖ కు 198, పోలీసు శాఖ 13, డి ఆర్ డి ఏ 11, విద్యుత్ శాఖ 7, రహదారులు మరియు భవనములు శాఖ 1, పౌర సరఫరాల శాఖ 7, పశుసంవర్ధక శాఖ 2, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, వాటర్ రిసోర్స్ 4, దేవదాయ శాఖ 1, విద్యాశాఖ 2, కలెక్టరేట్ ఏవో 2, డిసిసి బ్యాంక్ 1, ఎంపీడీఓ పాలసముద్రం 1, హౌసింగ్ 2 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను జెసి, డిఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, చిత్తూరు ఆర్డీఓ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్తలు

# టీడీపీ మహానాడుకు తరలి రండి..

### మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపు



రేపల్లె (విఎన్ కెవార్త)తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న మహానాడు విజయోత్సవానికై కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు నియోజకవర్గస్థాయిలో మహానాడు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో ఈనెల 21వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాల్ లో మహానాడు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు, నాయకులకు, కార్యకర్తలకు మధ్య సత్సంబంధాలు నెలకొల్పేందుకు మహానాడు దోహద పడుతుందన్నా రు. టీడీపీ అధికారంలో ఉన్న 2014-19 మధ్యకాలంలో, మహానాడు లు నిర్వహించి, పార్టీ వ్యూహాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేమన్నారు. 2019 తర్వాత ఎన్నికల్లో పార్టీ ఓటమి, కరోనా వంటి కారణాలతో మహానాడు కార్యక్రమాలు నిలిచిపోయాయని గుర్తు చేశారు. అప్పటి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేపథ్యంలో పార్టీ శ్రేణులలో ధైర్య సాహసాలు నింపేందుకు 2022 మే 27, 28 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులోను, 2023 లో రాజమహేంద్రవరం లోను మహానాడు కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించామని గుర్తు చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో మహానాడు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో మహానాడు నిర్వహణ ద్వారా, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. పార్టీ బలోపేతానికి అనుసరించాల్సిన వ్యూహాలను సమీక్షించేందుకు మంచి వేదికగా మహానాడు నిలుస్తుందనీ చెప్పారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు వివిధ హోదాలలో పనిచేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మహానాడు సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# పర్చూరు నియోజకవర్గంలో బీటీ రోడ్లకు కళ...

**రూ.13.25 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం**
**ఎన్నికల హామీ అమలుకుఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం**
**విజంనంపాడు టు తిమ్మరాజుపాలెంకు రూ.7.50 కోట్లు**
**చింతగుంపలు రోడ్డుకు రూ 1.60 కోట్లు**
**కోనంకి జంగేశ్వరపురం వయా వలపర్ల రోడ్డుకు రూ 3.50 కోట్లు**
**ఎన్ హెచ్ 16 బొల్లాపల్లి రూ.65 లక్షలు**
**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**
**గత వైసిపి ఐదేళ్ల పాలనలో అరణ్య రోధన**
**గుంతలమయంగా గుండెల్లో భయం**
**ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో మరమ్మత్తులు**
**శ్రమదానం చేసి గుంతలు పూడ్చిన తెలుగు యువత**




పర్చూరు:వినుకొండ వార్త:వైసిపి ఐదేళ్ల పాలనలో మంతల మయంగా మారిన పర్చూరు నియోజకవర్గంలో పలు రహదారులకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలితంగా పర్చూరు నియోజకవర్గంలోని పలు రహదారులకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ప్రభుత్వం రూ. 13.25 మంజూరు చేస్తూ నిధులు విడుదల చేసింది. దీంతో పర్చూరులోని పలు రహదారులు బీటీ రోడ్లతో కళకళలాడనున్నాయి. గత ఐదేళ్ల అస్తవ్యస్త అధ్వానపు రహదారులతో ఇబ్బందులు పడిన ప్రజలకు ఊరట లభించనుంది. ఎమ్మెల్యే ఏలూరి కృషి ప్రభుత్వం నిర్ణయంతో నిత్యం వందలాది వాహనాలు, ప్రజల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్లకు పెట్టకే లకు మోక్షం లభించింది. ప్రధానంగా కోనంకి వలపర్ల, కడవకుదురు ఇంకోల్లు ప్రధాన రహదారి నుంచి చింత గుంపుల, విజంనంపాడు నుంచి తిమ్మరాజుపాలెం వరకు రహదారులు బీటీ రోడ్లతో ఇక కళకళలాడనున్నాయి.

**రూ.1325కోట్లు మంజూరు....**పర్చూరు నియోజకవర్గంలో పలు పల్లెలకు రహదారులకు ఆర్ అండ్ బి కనెక్టివిటీ రోడ్లకు కూటమి ప్రభుత్వం రూ. 13.25 కోట్లు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేసింది. ప్రధానంగా విజంనంపాడు నుంచి తిమ్మరాజుపాలెం వరకు వయా పోలూరు, శ్యామల వారి పాలెం వరకు నాలుగు రిచ్ ల వారీగా మొత్తం 10.50 కిలోమీటర్లు రూ.7.50 కోట్లు తో నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే కడవకుదురు ఇంకొల్లు ఆర్ అండ్ బి రోడ్డు నుంచి చింతగుంపల రహదారి రూ 1.60 కోట్లు మంజూరు చేశారు. ఎన్ హెచ్ 16 కోనంకి నుంచి వలపర్ల వయ జంగమేశ్వరం వరకు మూడున్నర కోట్లతో రహదారి నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే ఎన్ హెచ్ 16 బొల్లాపల్లి వరకు 65 లక్షలు మంజూరు చేశారు.హామీ ఇచ్చి ఏడాదిలోనే నిధులు తెప్పించి...

ఎమ్మెల్యే ఏలూరి గత ఎన్నికల సమయంలో కోనంకి, వలపర్ల , ద్వారకాపాడు,చింతగుంపల, విజంనంపాడు ,పోలూరు శ్యామలవారి పాలెం ,బొల్లాపల్లి, గ్రామాలలో ప్రజలకు అధికారంలోకి వచ్చిన వెంటనే రహదారుల నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి ఆయా గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాటకు అనుగుణంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పలుమార్లు పైస్థాయి ఆయా శాఖల అధికారులతో చర్చించి వెంటనే నిధులు మంజూరు చేసేలా ఒత్తిడి తెచ్చారు. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా రూ. 13.25 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.

**రోడ్లకో చరిత్ర....**గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పలు రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా వచ్చిన వైసీపీ ప్రభుత్వం రహదారుల టెండర్లు అన్ని రద్దుచేసి రోడ్ల నిర్మాణానికి అనుమతులు నిలిపేసింది. దీంతో రహదారుల నిర్మాణం పూర్తిగా నిలిచిపోయింది. చిన్నగంజాం మండలం చింతగుంపల రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిసి రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి మంజూరు చేయించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే టెండర్లు రద్దు చేయడంతో రోడ్డు పనులు నిలిచాయి. గత ఐదేళ్ల గ్రామస్తులు నరకయాతన అనుభవించారు. గుంతలు తేలన రోడ్లతో ప్రజలు ప్రయాణానికి భయభ్రాంతులకు గురయ్యారు. అలాగే వైసిపి హయాంలో ఐదేళ్ల కోనంకి నుంచి వలపర్ల రహదారి మరమతులకు నోచుకోకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. అలాగే వలపర్ల తెలుగు యువత ఆధ్వర్యంలో శ్రమదానం చేసి రోడ్డు గుంతలు పూడ్చారు. పోలూరు వయా విజంనంపాడు ,తిమ్మరాజుపాలెం రహదారి 2014లో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో పది లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. తర్వాత వైసిపి పాలనలో రోడ్డు మరమ్మత్తులు, నిర్మాణానికి నోచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాళ్లు తేలిన దారులు...వైసిపి అసమర్ధ ఐదేళ్ల పాలనలో పర్చూరు నియోజకవర్గంలోని రహదారులన్నీ దెబ్బతిన్నాయి. ఐదేళ్లు రోడ్లు అభివృద్ధికి నోచుకో పోగా మరమ్మత్తులకు కూడా చిల్లి గవ్వ ఇవ్వని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగించాల్సిన దుస్థితి నెలకొంది. గత 2018 ప్రభుత్వ హయాంలో టెండర్లు పిలిచిన రహదారులన్నీ రద్దు చేసి చోద్యం చూశారు. ఎటుచూసిన రాళ్లతో దారులు ...తెరిచిన గుంతలు దర్శనమిచ్చాయి. అస్తవ్యస్త రహదారులతో వాహనదారులు గాయాల పాలయ్యారు. పల్లె ప్రగతికి ఆనవాళ్లుగా నిలిచే రహదారులు రాళ్లు తేలి గుంతలతో అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారుల ఓకు హనం అవుతున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా పలు రహదారులు బీటీ రోడ్లతో నూతన సొబగులు సంతరించుకోనున్నాయి.

# అభివృద్ధి సంక్షేమం దిశగా పాలన

**పెదకూరపాడు పరిధిలో అమరావతికి 35 వేల ఎకరాలు**

**మినీ మహానాడులోపాల్గొన ఎం. పీ. శ్రీకృష్ణదేవరాయలు,ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్**







క్రోసూరు (వి. ఎ న్. కే. వార్త ) ఏడాది కూటమి పాలనలో రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి, సంక్షేమం అమలయ్యాయని ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాల పాటి శ్రీధర్లు తెలిపారు. క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో పెదకూరపాడు నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు జరిగింది. ఈ సందర్భంగా "ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజధాని నిర్మాణంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేట్ పరం కాకుండా కాపాడామన్నారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గం నుంచి రాజధాని అభివృద్ధికి 35 వేల ఎకరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాల రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. 22 వేల ఎకరాలకు ఒప్పందాలు కుదిరాయని, మరో మూడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భూములు సేకరించనున్నామని తెలిపారు. ఆరు నెలల్లో అమరావతిలో కలపడానికి త్వరలో గెజిట్ నోటిఫికేషన్ రానున్నదన్నారు. కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ లక్ష కోట్లతో అమరావతి నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు రానున్నాయన్నారు. నియోజక వర్గ పరిధిలోని టెంపుల్ అమరావతిని రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఈ నెల 21న జరిగే పల్నాడు జిల్లా మహానాడుకు టీడీపీ శ్రేణులు పెద్దసంఖ్యలో తరలిరావాలని -కోరారు. అంతక ముందు ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నలజాల కోటేశ్వరరావు హాసన్ కరిముల్లా సలాం కామేపల్లి బుడే అతిమళ్ళ రమేష్ నందిగామ ఆశీర్వాదం మన్యం శ్రీనివాసరావు దూళ్ల సాంబశివరావు తోక వెంకట్రావు ముంతాజ్ చంటి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని మీ మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.అనంతరం సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు నల్లజర్ల కోటేశ్వరరావును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పలువు టిడిపి నాయకులు ఘన సన్మానం చేశారు.

# గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన అంకిత పాల్ ను ఆదర్శంగా తీసుకోవాలి...!!



సత్తెనపల్లి (వి.ఎన్.కె వార్త )....విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలపై పట్టు సాధిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్ విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న పత్తిపాటి అంకిత్ పాల్ విజయవాడలోని హలెల్ మ్యూజిక్ ద్వారా సంగీతం నేర్చుకుని 2024 డిసెంబరు 1న 18 దేశాల్లో ని 1046 మందితో స్వరాలు ఆలపించి గిన్నిస్ బుక్ రికార్డు సాధించి ఇటీవల ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక వనరులు లేకున్నా అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాంలను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలు పిల్లలపై రుద్దకుండా వారికి ఇష్టమైన రంగాల్లో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించన అంకిత్ పాల్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం అంకిత్ పాల్ అభినందించి, ఘనంగా సన్మానించి, మిఠాయి తినిపించారు. కార్యక్రమంలో నాయకులు మహంకాళి వెంకట్రావ్, కొండా బాబు, పత్తిపాటి కిరణ్ బాబు పాల్గొన్నారు.

# దళిత విద్యార్థి జేమ్స్ పై దాడి అమానుషం...!!



సత్తెనపల్లి (వి.ఎన్.కె వార్త ).... చచ్చేలా కొట్టి... మూత్రం తాగించి బీటెక్ చదువుతున్న దళిత విద్యార్థి పై దాడి చేయడం అమానుషం...కులం పేరుతో దూషించొద్దని అన్నందుకు హాకీలు స్టిక్కు రాట్లతో అమానుషంగా దాడి చేశారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ పాల్ రాజు అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... దళితుడిగా పుట్టడమే ఒక బీటెక్ విద్యార్థికి శాపంగా పరిణమించిందని, సీనియర్ అన్న గౌరవం కూడా లేకుండా తరుచు కులం పేరుతో దూషిస్తూ జూనియర్ కు అది తగదని చెప్పటమే పాపమైపోయిందన్నారు. ఆ జూనియర్ రౌడీ షీటర్లతో కలిసి దళిత విద్యార్థి పై విచక్షణారహితంగా దాడి చేశారు... కారులో కిడ్నాప్ చేసి దారుణంగా కొట్టారు... కత్తెలతో తలపై కోశారు... అరవకొండ నోట్లో డ్రాయర్ అండర్వేర్ కు క్కారన్నారన్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరి సమీపంలోని ఓ కళాశాలలో జేమ్స్ అనే విద్యార్థి బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్నాడు.. కళాశాలలో తన జూనియర్ యశ్వంత్ నాయుడు తరచు కులం పేరు దూషిస్తూ జేమ్స్ ని తీవ్రంగా అవమానిస్తున్నాడు.. ఒక ఇంజనీరింగ్ కళాశాల చదువుతున్న తన బావను కలిసేందుకు జేమ్స్ వెళ్లాడని తెలుసుకున్న యశ్వంత్ నాయుడు ఈ దారుణానికి ఒడిగట్టాడని ఆరోపించారు. మరుసటి రోజు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా, తూ.తూ మంత్రంగా ఫిర్యాదులను తీసుకున్నారు. అధికార పార్టీ అండతో ఈ దుర్మార్గపు చర్యని పోలీసు వారు జేమ్స్ ని కొట్టి హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్ రావు, దళిత నాయకులు కొరబండి ఆంథోని. జిల్లెళ్ళ పాలరాజు, కోటపాటి సాంబశివరావు పాల్గొన్నారు.

**నిందితులను వెంటనే అరెస్టుచేయాలి...!!**

పి. జేమ్స్ ను యశ్వంత్ నాయుడు అనే విద్యార్థి రౌడీ షీట్లను కారులో వెంటబెట్టుకుని వచ్చి కులం పేరుతో తిట్టి కొట్టి మూత్రం తాగించటం హేయమైన చర్య..అని దళిత సేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ తాళ్ళూరు అమరనాథ్ ఖండించారు. ఈ సంఘటన తిరుపతి జిల్లా చంద్రగిరి లో జరగటం చాలా దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పున్నయ్య కమిషన్ సూచించిన పద్ధతులను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి నెల 30వ తేదీన గ్రామాలలో... కళాశాలలో... సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో ఈ పద్ధతిని అవలంబించారని, దానిని మళ్లీ కొనసాగించాలని ఆయన కోరారు.



**పల్నాడు జిల్లా(వి.ఎన్కె వార్త)అంతర్జాతీయ వేదికల మీద పాక్ కుట్రలను ఎండగట్టడానికి కేంద్రం ఏర్పాటు చేసిన 33 దేశాల అఖిలపక్ష బృందం లో మన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గారు ఉండడం విశేషంలిఈజిప్ట్, ఖతార్, ఇథియోపియా, దక్షిణాఫ్రికా సహా పలు దేశాల్లో పర్యటించనున్న ఈ బృందంలో మన ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు లావు ఉండడం మనందరికీ గర్వకారణం**

# పల్నాడు జిల్లా వార్తలు

## క్రోసూరు పశువులసంత నందు రైతులకు, పశువులకు మేరుగైన సౌకర్యాలు

**పెరిగిన సంత ఆదాయము**



క్రోసూరు (వి. ఎ న్. కే. వార్త )ఎదకూరపాడు నియోజకవర్గ పరిధిలో క్రోసూరు మార్కెట్ యార్డు ఆవరణములోని పశువుల సంత నందు రైతులకు మరియు పశువులకు మేరుగైన వసతులు కల్పించామని, ఇంకా ఏమైనా సమస్యలు గుర్తించి, తమ దృష్టికి తీసుకొస్తే తగు ఏర్పాట్లు చేస్తామని యార్డు కార్యదర్శి కె. ఈశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరము ఎక్కువగా ఎండలు ఉన్నప్పటికి రైతులకు, పశువులకు టెంట్లు కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని, లక్షల్లో ఆదాయము వస్తున్నప్పటికి సంత అభివృద్ధి లేదని, ఆటో, లారీలలో ఎక్కువ మోతాదులో పశువులను ఎక్కిస్తున్నారని, సంతకి ఎన్ని పశువులు వస్తున్నాయి ఎన్ని పశువులు అమ్ముకుంటున్నారు అనేది రికార్డు పై వివరణ లేదు, తెల్ల పశువుల్ని క్రోసూరు నుండి కేరళకు తరలిస్తున్నారని, ఆరోపణలు వినిపిస్తున్నాయి అని విలేకరి అడుగగా, మార్కెట్ యార్డు ఆవరణములోని పశువుల సంత నందు పశువులకు 11 షెడ్లు మరియు ఒక పెద్ద గాల్వామ్ రూఫింగ్ షెడ్ అందుబాటులో ఉన్నవి. టెంట్లు లేవని రైతుల వద్దనుండి ఎటువంటి అభ్యర్ధన రాలేదు, రైతుల అవసరాల నిమిత్తము ప్రతి వారము వారికి కూలింగ్ వాటరు అందజేయుచున్నాము అయినను వారు కోరినచో అవసరమైన టెంట్లు ఏర్పాటు చేయగలము. పశువుల సంత నందు రైతులకు మరియు పశువులకు ఇప్పటి వరకు చాలా అభివృద్ధి పనులు మరియు వసతి సదుపాయలు ఉన్నాయి ఉదా: 1). 5 స్లాబు షెడ్లు 2). 6 రేకుల షెడ్లు 3). 4 పశువుల కొరకు నీటి తొట్టులు 4). లోడింగ్ మరియు అన్లోడింగ్ ప్లాట్ఫాంలు 5). పశువుల కొరకు గుంటలు లేకుండ గ్రావెల్ చదును 6). వెహికిల్ కొరకు చుట్టు సిమెంట్ రోడ్లు 7. రైతులకు వాటర్ ప్లాంటు ద్వారా త్రాగునీరు 8). పశువులు కట్టుకొనుటకు రింగులు 9). రైతు విశ్రాంతి భవనము 10). మరి ముఖ్యంగా పశువుల కొరకు పెద్ద గ్యాల్వామ్ రూఫింగ్ షెడ్ ఉన్నాయి. ఆటో మరియు లారీలలో 1 నుండి 6 వరకు వెహికిల్ పరిమితిని బట్టి ఎక్కించడం జరుగుతుంది. పశువులసంత నందు ఎన్ని లోపలికి వచ్చినవి, ఎన్ని కొనుగోలు జరిగినవి మరియు అమ్మకుండ ఎన్ని బయటకి వెళ్ళినవి అనేది సంత ప్రారంభము నుండి రికార్డులు రాస్తున్నాము, అధికారులు కూడా రిజిష్టర్లను పరిశీలించి ధృవీకరించుచున్నారు. క్రోసూరు పశువుల సంత నుండి ఎక్కువుగా గేదెలను రైతు వారి పాడి కొరకు మరియు వ్యవసాయ నిమిము ఎద్దులను మరియు ఆవులను కొనుగోలు చేయుదురు. అమ్ముడుపోని పశువులను ఇక్కడి నుండి చిలకలూరిపేట, సింగరాయకొండ మరియు నాయుడు పేట సంతల నందు అమ్ముకొనుటకు వెళ్ళుదురు, క్రోసూరు పశువుల సంత ద్వారా 2023-24 సం? కంటే 2024-25 సంవత్సరము రూ.5.56 లక్షల ఆదాయము ఎక్కువగా వచ్చియున్నది. 2025-26 సంవత్సరము ఏప్రియల్ 2025 మాసము నందు రూ. 1.39 లక్షలు మార్కెట్ ఫీజు వసూలు చేయడం జరిగినదని తెలియజేశారు.

## కారంపూడి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్ష పీఠం టిడిపి కైవసం

**మినీ మహానాడులో శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డికి**

**కారంపూడి మండల నాయకులు, కార్యకర్తలు అందించబోయే బహుమతి**



కారంపూడి, పల్నాడు జిల్లా, వినుకొండ వార్త :- రెండు పర్యాయాలు వాయిదా పడిన కారంపూడి మండల ఉపాధ్యక్ష పదవి టిడిపి కైవసం అయింది. మూడోసారి ఎన్నికల తేదీని ప్రకటించిన రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఎన్నిక తప్పనిసరిగా జరిగేలా చూడవలసినదిగా జిల్లా అధికారులను ఆదేశించడంతో, వారు పట్టుదలతో ఈ ఉపఎన్నిక విజయవంతంగా జరిగేలా చేశారు. గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ వారిని గాని, ఇతరులను గాని నామినేషన్లు వెయ్యనీయకుండా అడ్డుకొని ఏకగ్రీవంగా మండల పరిషత్ ను కైవశం చేసుకొనిన, వైసీపీకి సోమవారం నాడు జరిగిన ఉపాధ్యక్ష ఎన్నికలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పట్టు విడవకుండా మంతనాలు జరిపి అక్రమంగా, దౌర్జన్యాలతో, సంపాదించిన అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను టిడిపి కైవసం చేసుకోవడంలో కృషి చేశారు. మండలంలో ప్రస్తుతం ఉన్న ఎంపీటీసీ ల సంఖ్య 14. ఈ 14 మందిలో పేట సన్నగండ్ల ఎంపీటీసీ సాధారణంగా ఎన్నికలకు ముందుగా తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించారు. మిగిలిన 13 మంది వైసీపీ ఎంపీటీసీలలో ఐదు మంది, వేటసన్నిగండ్ల ఎంపీటీసీతో కలిపి మొత్తం 6 మంది ఎంపీటీసీలు ఈ ఉప ఎన్నికలు పాల్గొనగా, ఉపాధ్యక్ష పదవికి గాడిపర్తి రమాదేవి పేరును గాదెవారి పల్లె ఎంపీటీసీ కూనిరెడ్డి సైదా రెడ్డి తీర్మానించగా, ఒప్పిచర్ల ఎంపిటిసిలు ఇద్దరు రమాదేవిని బలపరిచారు. మరొకరు ఎవరు పోటీకి ఉపక్రమించకపోవడంతో రమాదేవి ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ సూరజ్ గనేరి, ఈ ఎన్నిక అధికారి లింగమూర్తి, ఈ ఎన్నిక సహాయ అధికారి, కారంపూడి మండల అభివృద్ధి అధికారి గంటా శ్రీనివాసరెడ్డి గాడిపర్తి రమాదేవి ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించి, విజయ పత్రాన్ని రమాదేవికి అందించారు. ముఖ్యంగా మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి సహకారంతో. పంగులూరి పుల్లయ్య, పంగులూరి అంజయ్యలు ఎంపీటీసీలతో పలుదపాలుగా చర్చలు జరిపి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చేలా మలుచుకోగలిగారు. మండలంలోని ఆయా గ్రామాలలోని నాయకులు కార్యకర్తలు తమ ఎంపీటీసీ లతో ముఖ్య నాయకులు మాట్లాడగలిగే అవకాశాలను ఏర్పాటు కల్పించారు. తమదౌత్యం ఫలించి రమాదేవి ఉపాధ్యక్ష పీఠంపై కూర్చోబోతుందన్న ఆనందంతో మండల నాయకులు, కార్యకర్తలు సంబరపడిపోతున్నారు. రేపు జరగబోతున్న మినీ మహానాడులో శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి వీరు అందిస్తున్న బహుమతిగా ఆనంద ఉత్సాహాలతో మినీ మహానాడుకు సిద్ధమవుతున్నారు. ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైన రమాదేవిని శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి, పంగులూరి పుల్లయ్య. పంగులూరు అంజయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ సురేష్ యాదవ్, కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిన శేషగిరిరావు, బీసీ సెల్ విభాగం జిల్లా అధికార ప్రతినిధి గోరంట్ల నాగేశ్వరరావు, నర్సింగ నాగేశ్వరరావు, మునుగోటి సత్యం, మాచర్ల నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బుసా రామాంజనేయులు. పలిశెట్టి రాఘవ, ఇంకా కూటమి నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

## "స్మశాన వాటిక స్థలంను ఆక్రమణల నుండి కాపాడండి"

క్రోసూరు (వి. ఎ న్. కే, వార్త క్రోసూరు మండలం, పెరికపాడు గ్రామంలో యస్.సి. మాదిగ సామజిక వర్గం ప్రజలకు సంబంధించిన స్మశాన వాటిక స్థలంను పక్కనే ఉన్న పొలం వారు ఆక్రమించుకోవడం జరుగుతుంది అని టీడీపీ యువ నాయకులు జడ సుబ్బు తహసీల్దార్ గారికి సమస్యల గురించి తెలియజేవడం జరిగింది. టీడీపీ నాయకులు మంద నాగరాజు మాట్లాడుతూయస్.సి కాలనీలో 100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఎవరైనా చనిపోతేమట్టి కార్యక్రమం పూర్వికులు నుండి దొడ్లేరు - పెరికపాడు మధ్య అలుగు దగ్గర ప్రభుత్వం పోరంబోకు భూమి (సుమారు 0.75 సెంట్లు పైనే) లోనే నిర్వహించడం జరుగుతుంది. అయితే పక్కనే ఉన్న పొలం వారు స్మశాన స్థలాన్ని కొంచెం కొంచెం ఆక్రమించుకుని, రాళ్లు స్మశాన స్థలంలో నెట్టడం జరిగింది.ప్రస్తుతం స్మశాన స్థలం 0.20 సెంట్లు మాత్రమే ఉన్నది. అది కూడా కొంత రాతి భూమి. ఇటీవల ఒకరు ఇద్దరు చనిపోయినప్పుడు మట్టి కార్యక్రమం నిమ్మిత్తం తవ్వినప్పుడు ఇంతకుముందు చనిపోయిన వారి ఎముకలు బయట పడుతున్నాయి అని వివరించి, ఈ ఆక్రమణలు నుండి స్మశాన భూమిని కాపాడాలని తహసీల్దార్కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తహసీల్దార్ ఈ సమస్య గురించి సానుకూలంగా స్పందించి,యస్.సి. లకు న్యాయం జరిగేలా చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.సి.కాలనీ టీడీపీ నాయకులు మురికిపూడి ఇశ్రాయేలు, నందిపాటి ఏసోబు, జడ. రామారావు, సిద్దెల దిలీప్, మంద సదేశ్వరరావు,జడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడిని ప్రతి ఒక్కరికీ పదవులు వస్తాయి

### కొల్లు రవీంద్ర, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ ల మంత్రి




విజయవాడ(వి.ఎన్. కె.వార్త)ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి మన్నూరు సుగుణమ్మ ప్రమాణ స్వీకార వేడుకలు విజయవాడ లోని ఐలాపురం హొటల్ లో ఏర్పాటు చేశారు.. ఈ వేడుకల్లో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాము పడిన కష్టానికి ప్రతిఫలం దక్కుతుందనడానికి గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేటీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సుగుణమ్మ ఉదాహరణ అని అన్నారు... సుగుణమ్మ కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని సభా వేదికగా పంచుకుంటున్నానన్నారు. కూటమి పొత్తులో భాగంగా సీటు కోల్పోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించడంలో సుగుణమ్మ అత్యంత కీలకంగావ్యవహరించారన్నారు.గతంలోశాసనసభ్యులుగా తిరుపతి ప్రజలకు సేవలు అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందించే అవకాశం వచ్చిందన్నారు.. రాష్ట్రాన్ని పచ్చదనంగా మార్చేందుకు సుగుణమ్మ చర్యలు తీసుకోవాలన్నారు.. ఆమె పర్యవేక్షణలో పరిశుభ్రత, పచ్చదనంతో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం సన్మాన వేడుకలో మన్నూరు సుగుణమ్మ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక పదవి ఇచ్చి నాకు గురుతర బాధ్యతనుఅప్పగించారన్నారు. నాకిచ్చిన పదవి కి సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితోపనిచేస్తానన్నారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతి నిమరింతసుందరంగాతీర్చిదిద్దుతానన్నారు. రాజధాని అమరావతి ని పచ్చదనం తో నింపేందుకు తన వంతు కష్టపడి పనిచేస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగాపనిచేస్తానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని కాపాడుకుని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పచ్చదనాన్ని కాపాడుకుంటేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. నన్ను ప్రత్యేకంగా గుర్తించి ఈ పదవి ఇచ్చి మన అందరికీ సీఎం చంద్రబాబు నాయుడు గౌరవాన్ని కల్గించారన్నారు. సుందర, వికసిత్ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. నాకిచ్చిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నెరవేర్చుతానన్నారు. నాకు ఇచ్చిన పదవికి తప్పని సరిగా న్యాయం చేస్తానని తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మన్నూరు సుగుణమ్మ ను ఘనంగా సన్మానించిన వారిలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు లతోపాటు శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, పులివర్తి నాని , శ్రావణి, ఎమ్మెల్సీ గ్రీష్మ, ఐలాపురం వెంకయ్య తదితరులు ఉన్నారు.

# మెజార్టీ రైతులు కు ఇష్టం ఉంటేనే ల్యాండ్ పూలింగ్ కు తీసుకుంటాం

### లింగాపురం గ్రామసభలో శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్





అమరావతి వి ఎన్ కె వార్త : లింగాపురం గ్రామంలోని మెజార్టీ రైతులకు ఇష్టం ఉంటేనే ల్యాండ్ పూలింగ్ లో తీసుకుంటామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగాపురం గ్రామంలోని రైతులతో నిర్వహించిన గ్రామసభలో అధికారులతో కలిసి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ అమరావతి రాజధాని నిర్మాణం కోసం లింగాపురం గ్రామంలోని పొలాలను ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే గతంలో రాజధాని రైతులకు ఇచ్చిన పరిహారాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఇష్టం ఉంటేనే తీసుకుంటామని ఆయన అన్నారు. లింగాపురం పరిధిలో రింగ్ రోడ్డు, నకరికల్లు కాలువ కింద వెళ్లే పొలాలకు ఎకరాకు ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీ 50 లక్షలు మాత్రమేనని అన్నారు. రైతులకు నష్టం లేకుండా ఉండాలంటే ల్యాండ్ పూలింగ్ కు ఇస్తే 1250 గజాలు ఇవ్వటం జరుగుతుందని దాని విలువ సుమారు మూడు కోట్లు ఉంటుందని అన్నారు. గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకోవటం కోసం మాత్రమే ఈ గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని మెజార్టీ రైతులు ఇష్టపూర్వకంగా ఇస్తేనే తీసుకుంటామని అన్నారు. గ్రామస్తులు తమకు ప్లాట్లు ఎక్కడ ఇస్తారని ఎమ్మెల్యేని అడిగారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు గ్రామాలకు కలిపి ఒక చోట ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే 1350 గజాలు ఇవ్వాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా రాజధాని లో ఇచ్చిన విధంగానే ఇవ్వడం జరుగుతుందని ఒక గజం కూడా అదనంగా ఇవ్వలేమని తెలిపారు. గ్రామస్తులు ఎకరాకు కౌలు ను 50 వేలు ఇవ్వాలని కోరగా రాజధానిలో 30 వేలు ఇచ్చారని ఆ విధంగానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. లింగాపురం పరిధిలో కాలేజీలు, హాస్పటల్, ఐటీ సెక్టర్ ను తీసుకురావాలని ఎమ్మెల్యేను అడిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు, మూడు ప్రాజెక్టులు రావటం జరుగుతుందని తెలిపారు. రాజధాని అమరావతికి సహకరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దానియేలు, ఎంపీడీవో పార్వతి, గ్రామ సర్పంచ్ సుధారాణి, ఉప సర్పంచ్ నూతలపాటి నాగమల్లేశ్వరరావు, టిడిపి నాయకులు కన్యధార వసంతరావు, చిరుమామిళ్ల శౌరి, నంబూరు బలరాం,నాగోతు నాగార్జున , జనసేన నాయకులు బిల్లూరి సురేష్, తిరుమలశెట్టి వెంకట కోటేశ్వరరావు, తిరుమల చిన్న ఎరుకలయ్య తో పాటు అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాచర్లలో పసుపు జెండా రెపరెపలు..!

### దిగ్విజయంగా నియోజకవర్గ "మహానాడు"
### సంక్షేమ దార్శనీకులు ఎన్టీఆర్ కు ఘన నివాళులు..!
### దేశ రాజకీయాల్లో ప్రభంజనం టిడిపి..!
### మంత్రి గొట్టిపాటి రవికుమార్



మాచర్ల : విఎన్ వార్త:తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి దేశ రాజకీయాల్లో సంచలనాలను సృష్టించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే చెల్లుతుందని పల్నాడు జిల్లా ఇన్చార్జ్ఇంచార్జ్ మంత్రి వర్యులు గొట్టిపాటి రవికుమార్ పునరుద్ఘాటించారు.మాచర్ల పట్టణం మానుకొండ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ మహానాడు కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ పుర వీధులన్నీ పసుపు జెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ బాబు, శాప్ చైర్మన్ రవి నాయుడు, శిల్పారామం చైర్మన్ మంజులారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన అతిరథ మహారథులకు పార్టీ శ్రేణులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు., స్థానిక పార్క్ సెంటర్ నుంచి మానుకొండ కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ తీశారు. మహానాడు వేదిక పైన తెలుగుజాతి ఆత్మగౌరవం, టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ముఖ్య అతిథులు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గం ప్రగతి కోసం పది తీర్మాణాలను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రవేశపెట్టి, లక్ష్యాలను క్యాడర్ కు నిర్దేశించారు.

**సంక్షేమం, అభివృద్ధికి బాటలు..!**

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి బాటలు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి రవికుమార్ వెల్లడించారు.అన్న ఎన్టీఆర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని తెలుగుదేశం పార్టీ కీర్తిని చంద్రబాబు ప్రపంచ నలు దిశల వ్యాప్తి చేస్తున్నారని కొనియాడారు. యువ నాయకులు నారా లోకేష్ తండ్రి బాటలో నడుస్తూ కార్యకర్తల సంక్షేమ కోసం పాటుపడుతున్నారని చెప్పారు. సాగు, తాగు నీరు ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి, ప్రజలకు చంద్రబాబు కచ్చితంగా సుపరిపాలన అందిస్తారని వివరించారు.

**ప్రగతి, పథకాలు ఏవి ఆగవు..!- ఎంపీ లావు**

ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో ప్రగతి, పథకాలు ఆగవని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. లక్ష్యాల నిర్దేశానికే మహానాడు కార్యక్రమం అని, సాగునీరు, మౌలిక రంగ ప్రాజెక్టులపై ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు దృష్టి సారిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎన్నికల ముందు మాచర్ల నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగర వేసి, బ్రహ్మారెడ్డిని గెలిపించుకునేందుకు కేడర్ పోలింగ్ బూత్ లో యుద్ధం చేసిందని గుర్తు చేశారు. సామాజిక న్యాయం తెలుగుదేశం పార్టీతోనే జరుగుతుందని వివరించారు. కష్టపడిన కార్యకర్తకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.

**నియోజకవర్గ ప్రగతికి పది తీర్మానాలు..! - ఎమ్మెల్యే జూలకంటి**

మాచర్ల నియోజకవర్గ ప్రగతికి మహానాడు వేదిక పది తీర్మానాలు చేశామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో పార్టీని అధికారం తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమానికి పెద్దపీట వేసారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించే వరకు విశ్రమించినని హామీ ఇచ్చారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కడపలో ఈ నెల 27, 28, 29 న మహానాడు నిర్వహిస్తున్నారని, ఇదే ఉత్సాహంతో పెద్ద ఎత్తు నియోజకవర్గం నుంచి తరలివెళ్ళి పసుపు పండుగా మహానాడును జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మలపాటి శ్రీధర్ బాబు, శాప్ చైర్మన్ రవి నాయుడు, శిల్పారామం చైర్మన్ మంజులారెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ ఎం ధారు నాయక్, మాచర్ల మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీ నిబంధనలు సవరించాలని కోరుతూ ఈనెల 21న డిఇఓ ఆఫీస్ ముట్టడి

### ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు
### ఉపాధ్యాయ బదిలీ నిబంధనల సవరణకై డిఈఓ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి
### ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు




చిత్తూరు మే 19 : పాఠశాల విద్యాశాఖ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి చేసిన చట్టంలోని అసంబద్ధతల ను, పాఠశాల పునర్వ్యవస్థకు సంబంధించిన నిబంధనలను సవరించా లని కోరుతూ ఈనెల 21న చిత్తూరు డి ఈ ఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది.. చిత్తూరులోని ఎన్జీవో హొంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్ బాలాజీ, ఏ.యం.గిరి ప్రసాద్ రెడ్డి, జీవీ రమణ ల ఉమ్మడి అధ్యక్షతన సమావేశమైన ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ ఆ మేరకు తీర్మానం చేసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ 117 జీవోను రద్దు చేయమని రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలన్నీ ముక్తకంఠంతో డిమాండ్ చేసినప్పటికీ, ప్రభుత్వం 117 జీవో రద్దు పేరుతో గతంలో ఆరుగా ఉన్న పాఠశాలలను తొమ్మిది రకాలుగా విభజించిందని, ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు.పాఠశాల స్థాయిలో ఉన్న భౌతిక, సామాజిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా పాఠశాలలను పునర్వ్యవస్థకించడం జరిగిందని, దీనిద్వారా పెద్ద ఎత్తున ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా వచ్చాయని వారు పేర్కొన్నారు. దాంతో పాటు మూడు, నాలుగు, ఐదు తరగతులను మోడల్ స్కూల్ పేరుతో తరలించడం వల్ల అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగిలిపోవడంతో పాటు, చిన్న పిల్లలు కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇతర ప్రాంతాలకు చేరుకోవడం కష్టమవుతుందని, దీనిని సవరించాలని కోరారు. అలాగే బదిలీ నిబంధనలకు సంబంధించి ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల యొక్క ప్రతిపాదనలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉందని దుయ్యబట్టారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల కేటాయింపుకు సంబంధించి విభిన్న పద్ధతులు అవలంబించారని, వాటిని సరిదిద్దాలని, మోడల్ పాఠశాలకు ఇస్తామంటున్న ప్రధానోపాధ్యాయుల పోస్టులను ఎస్జీటీ నుండి పదోన్నతులు కల్పించి ఇవ్వాలని, హైస్కూల్లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిని సవరించి 46 మంది విద్యార్థులకు రెండో సెక్షన్ వచ్చే విధంగా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


ప్రిఫరెన్షియల్ క్యాటగిరీ కింద బదిలీ కోరుకునే ఉపాధ్యాయులకు ఇచ్చిన నిబంధనను సవరించాలని కోరుతూ ఈనెల 21న జరిగే చిత్తూరు డిఈఓ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు ఎస్ బాలాజీ, ఏం గిరి ప్రసాద్ రెడ్డి, జీవి రమణ, చంగల్రాయమందడి, మదనమోహన్ రెడ్డి, రహ్మద్, మునాఫ్, ముత్యాల రెడ్డి, మణిగండన్, మునీర్ అహమ్మద్, కె ఎస్ కన్నన్, దొడ్డ ఉమామహేశ్వర్, కిరణ్ కుమార్, చిట్టిబాబు, గోవిందస్వామి, విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మంజునాథ్ గుప్తా, నాగరాజరెడ్డి, రెడ్డప్ప నాయుడు, దండు రామచంద్రయ్య,ఎస్పీ బాషా, మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దేవరాజు రెడ్డి, పార్థసారథి, జగదీష్, హైదర్ బాషా, శిబ్బాల కిరణ్ కుమార్, అన్ని సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# జేమ్స్ పై దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి! స్టార్ కృష్ణ, ప్రసాద్ రావు



రేణిగుంట మే 19 :-జేమ్స్ పై దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్.పి.కి పిర్యాదు చేస్తున్న దళిత నాయకులు ఈ నెల 15వ తేదీన దళిత విద్యార్థి జేమ్స్ పై హత్యాయత్నం చేసి, కులం పేరుతో దూషించి, తీవ్రంగా గాయపరిచిన దుండగులు యశ్వంత్,రౌడీ షీటర్లు రూపేష్,చోటా బ్లేడ్ గ్యాంగ్ , ఎలైట్ హొటల్ యజమాని పవన్ మరియు ఈ దాడిలో పాల్గొన్న ప్రతిఒక్కరినీ వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ స్టార్ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ రావు, అంబేద్కర్ భవన్ చైర్మన్ పరమశివన్, ప్రముఖ దళిత నాయకుడు తాళ్ళపాక దాము తదితరులు ఈ రోజు తిరుపతి జిల్లా ఎస్.పి.ని కలసి మెమొరాండం ఇచ్చారు. ఈ దారుణ సంఘటన గురించి డాక్టర్ ప్రసాద్ రావు ఎస్.పి. కి కూలంకుషంగా వివరించారు. సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్.పి. ఈ కేసులో ప్రమేయమున్న ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేస్తామని, ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తి లేదని , ఇప్పటికే రెండు టీములను గాలింపు చర్యలకు పంపివున్నామని తెలిపారు. ఇలాంటి రౌడీ షీటర్లు వలన ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి కి చెడ్డపేరు వస్తుందని, కావున ఇలాంటి రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేయాలని దళిత నాయకులందరూ ఎస్.పి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కే.మురళి, గిరి,డాక్టర్ సుధాకర్, ధన శేఖర్, జయరాం, శ్రీను,ఇంద్రముని,రమేష్,చిరంజీవి మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై పరిశీలించిన ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



చిత్తూరు / కుప్పం మే 19 ఈనెల 21న కుప్పంలో ప్రసిద్ధిగాంచిన అత్యంత వైభవంగా నిర్వహించే తిరుపతి ప్రసన్న గంగమాంబ గంగ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై సోమవారం మధ్యాహ్నం ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి పరిశీలించారు.

అడ్వాన్స్డ్ సెక్యూరిటీ లైసెనింగ్ (ఏఎస్ఎల్)లో భాగంగా గుడిపల్లి మండలం ద్రావిడ యూనివర్సిటీ గ్రౌండ్ నందు హెలిపాడ్ లో బ్యారికేటింగ్ ఏర్పాటు, గ్రౌండ్ నందు శానిటేషన్ నిర్వహణ, సంబంధిత అంశాలపై చర్చించారు. అనంతరం పాతపేటలో వెలసిన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయం వద్ద అమ్మ వారికి గౌ.ముఖ్యమంత్రి పట్టు వస్రాలు సమర్పించడంలో భాగంగా ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్ ఏర్పాట్ల పై ప్రభుత్వ విప్ మరియు ఏం ఎల్ సి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు ఆలయ చైర్మన్ రవిచంద్రబాబు తో చర్చించారు.

ఈ ఏఎస్ఎల్ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారామ్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ నందకిషోర్, పిఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కుప్పం ఆర్డిఓ శ్రీనివాసరాజు,ఏఆర్ డిఎస్ పి.మహబూబ్ బాషా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మునక పొలం.. వెనుక బేరం

నందికొట్కూరు : శ్రీశైల జలాశయం వెనుక జలాల్లో 'భూ'పంచాయితీలు తారస్థాయికి చేరాయి. నదిలో నీటి నిల్వ తగ్గడంతో మైదాన ప్రాంతంగా మారింది.. ఒండ్రు మట్టితో కూడుకుని ఉన్న ఆయా భూముల్లో పంటలు సాగు చేసుకొంటున్నారు. పెట్టుబడి తక్కువ.. దిగుబడి ఎక్కువగా ఉండటంతో సొంతం చేసుకోవడానికి రైతుల మధ్య పోటీ పెరిగింది. ఈ కారణంగా వారి మధ్య వివాదాలు తలెత్తి ఘర్షణలు జరుగుతున్నాయి. డిమాండ్ పెరగడంతో మరికొందరు అనధికారికంగా పొలాలను విక్రయిస్తున్నారు.

**ఏటూ తేల్చని అధికారులు**

శ్రీశైలం జలాశయం నిర్మాణానికి పూర్వం కొత్తపల్లి మండలంలోని జానాలగూడెం, బలపాలతిప్ప, సిద్ధేశ్వరం గ్రామాల్లో సుమారు 250 కుటుంబాల వారు నివసించే వారు. వీరు 1,300 ఎకరాల భూమిని సాగు చేసుకునే వారు. ముంపు తర్వాత పునరావాస ప్రాంతాల్లో స్థిరపడ్డారు. నీరు తగ్గి తర్వాత పంటలు సాగు చేసుకొంటున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన మరికొందరు ఆయా గ్రామాలకు చేరుకొని అవన్నీ మా భూములే అంటూ పంచాయితీలు చేస్తున్నారు. గతేడాది ఈ అంశం అధికారుల దృష్టికి వెళ్లడంతో 145 సెక్షన్ విధించి సాగు ఆపేశారు. వాటిని నమ్ముకొన్న కుటుంబాలకు జీవనాధారం కరవైంది. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవిస్తున్నారు.

**అక్రమంగా విక్రయాలు**



నీటి ముంపు నుంచి తేలిన పొలాల్లో భూసారం ఎక్కువగా ఉండటంతో విత్తనం వేస్తే చాలు మంచి పంట దిగుబడి వస్తోంది. ఆయా భూముల్లో మొక్కజొన్న, మినుము, శనగ, కంది, పొగాకు పంటలు సాగు చేస్తున్నారు.

**రెండు పంటలు పండించుకుంటారు.**

ముంపు నుంచి బయటపడే సమయాన్ని బట్టి పొలానికి ధర నిర్దేశిస్తున్నారు. ఎకరం రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు కౌలుకు ఇస్తున్నారు. నది గర్భంలో ఉన్న పొలాలకు కౌలు ఎకరం రూ.5 వేలు పలుకుతోంది. నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా మండలాల పరిధిలో సమస్యలు లేని భూములను స్థానికులు ఎకరం రూ.లక్ష నుంచి రూ.3 లక్షలకు విక్రయించారు. రూ.10 వేల వరకు కౌలు వసూలు చేస్తున్నారు. ఈ మూడు మండలాల్లో సుమారు 200 ఎకరాల వరకు విక్రయించినట్లు సమాచారం. వీటికి రిజిస్ట్రేషన్లు లేకున్నా కాగితంపై రాసుకుని విక్రయాలు సాగిస్తున్నారు.

**63 గ్రామాలు.. 35 వేల ఎకరాలు**

నందికొట్కూరు నియోజకవర్గంలో 63 గ్రామాలు శ్రీశైలం జలాశయం నిర్మాణ సమయంలో ముంపునకు గురయ్యాయి. వాటి పరిధిలో సుమారు 35 వేల ఎకరాల వరకు పొలం ఉంటుంది. ఆయా భూములు జులై నుంచి నవంబరు వరకు నీటిలో మునిగి ఉంటాయి.

డిసెంబరు మొదటి వారం నుంచి కృష్ణానదిలో క్రమంగా నీరు తగ్గిపోయి భూములు తేలుతాయి. నిర్వాసితుల్లో చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఇక్కడే ఉన్న కొందరు ఆయా భూముల్లో ఏటా పంటలు సాగు చేసుకొంటారు.

మునక భూములు సారవంతంగా ఉండటంతో పంటల దిగుబడి అధికంగా వస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అక్రమార్కులు వాటిని సొంతం చేసుకొనే పనిలో పడ్డారు. గ్రామాలు వదిలివెళ్లిన వారు తిరిగొచ్చి తమ భూములు తామే సాగు చేసుకుంటామనడంతో ముంపు గ్రామాల్లో గొడవలకు దారి తీస్తోంది.

# ఏమీ లేదు గర్వకారణం

గిద్దలూరు : వైద్య విధాన పరిషత్ వైద్యశాల పరిధిలోని ప్రాంతీయ, సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు వైద్యశాలల్లో అందిస్తున్న సేవలు, రోగుల సంఖ్య, వసతుల ఆధారంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు ప్రతి నెలా ఆసుపత్రులకు గ్రేడ్‌లను కేటాయిస్తారు. జిల్లాలో వైద్యవిధాన పరిషత్ వైద్యశాల పరిధిలో 2 ప్రాంతీయ వైద్యశాలలు, ఒంగోలు మాతాశిశు వైద్యశాల, మరో ఎనిమిది సామాజిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఏప్రిల్ నెలకు సంబంధించి వీటిలో ఏ ఒక్కటీ ఎ గ్రేడ్ సాధించలేదు. యర్రగొండపాలెం ప్రాంతీయ వైద్యశాలకు, కొండపిలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి మాత్రమే బి గ్రేడ్ దక్కింది. మిగిలిన గిద్దలూరు ప్రాంతీయ వైద్యశాల, ఒంగోలు మాతాశిశు వైద్యశాల, కనిగిరి, కంభం, చీమకుర్తి, దోర్నాల, దర్శి, పామూరు, పొదిలి సామాజిక ఆరోగ్య కేంద్రాలు సి గ్రేడ్‌తో సరిపుచ్చుకున్నాయి.

**ఇవీ వేధిస్తున్న వెతలు:**

కూటమి ప్రభుత్వం స్పెషలిస్టు వైద్యులను నియమించింది. అదే సమయంలో పూర్తిస్థాయిలో అధునాతన పరికరాలు అందుబాటులో లేకపోయాయి. దీంతో రోగులకు శస్త్రచికిత్సలు చేయలేని పరిస్థితి.

గత ప్రభుత్వం ప్రైవేట్ వైద్యశాలల్లో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కాన్పులు, సిజేరియన్లకు అవకాశం కల్పించింది. దీంతో ప్రసవాల కోసం గర్భిణులను వారి కుటుంబ సభ్యులు ప్రైవేట్ వైద్యశాలలకు తీసుకెళ్లేందుకే ఆసక్తి చూపుతున్నారు. ఫలితంగా ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య తగ్గిపోయింది. జిల్లాలోని పలు వైద్యశాలల్లో వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. పామూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే యంత్రం మూలకు చేరింది. దోర్నాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే యంత్రం అందుబాటులో లేదు. పొదిలి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్‌రే యంత్రం మంజూరైనప్పటికీ వినియోగంలోకి తేలేదు.

గత వైకాపా పాలనలో గిద్దలూరు వైద్యవిధాన పరిషత్ వైద్యశాల భవనాన్ని గుత్తేదారుడు అసంపూర్తిగా నిర్మించి అప్పగించారు. కంటి శస్త్రచికిత్స, ఎముకల చికిత్స విభాగం, చెవి, ముక్కు, గొంతు విభాగాలకు చెందిన శస్త్ర చికిత్స పరికరాలు అందుబాటులోకి రావాల్సి ఉంది.

నిధులకు చొరవ చూపితే మేలు: వైద్యశాలల్లో మౌలిక వసతులతో పాటు, అధునాతన పరికరాలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాల్సి ఉంది.

కంభం, దర్శి, దోర్నాల, పామూరు, పొదిలి సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో జనరేటర్ల ఏర్పాటుకు రూ.60 లక్షలు అవసరం. దర్శి, దోర్నాల, కొండపి, పొదిలి సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో డిజిటల్ ఎక్స్‌రే క్యాస్ట్ రీడర్ ఏర్పాటుకు రూ.32 లక్షలు కావాలి.గిద్దలూరు, యర్రగొండపాలెం ప్రాంతీయ వైద్యశాలల్లో చెవి, ముక్కు, గొంతు సేవల విభాగానికి శస్త్ర చికిత్సల పరికరాల కోసం రూ.88.72 లక్షలు ఇవ్వాలి.కంటి చికిత్సల పరికరాల కోసం రూ.36.20 లక్షలు, ఎముకల విభాగం పరికరాల కోసం రూ.47 లక్షల నిధుల అవసరం. ఈ మేరకు జిల్లా అధికారులు రాష్ట్ర వైద్యశాఖ ఉన్నతాధికారులకు నివేదించారు. ఖాళీగానే పోస్టులు: జిల్లా వ్యాప్తంగా వైద్యవిధాన పరిషత్ వైద్యశాల పరిధిలో 21 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, పదోన్నతి ద్వారా వచ్చే డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులు 19, జనరల్ మెడిసిన్ పోస్టులు 2, సీఎస్ఆర్ఎంవో 2 ఖాళీగా ఉన్నాయి.

# ఆక్సిజన్ పార్కు సంరక్షణ 'గాలి'కొదిలేశారు



హిందూపురం : హిందూపురం సమీపంలోని తూమకుంట పారిశ్రామికవాడలో పలు పరిశ్రమలు ఉన్నాయి. వాటి నుంచి వెలువడే కాలుష్యం పట్టణ వాసులకు కష్టాలు తెస్తోంది. పరిశ్రమల నిర్వాహకులు పచ్చదనం పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో కాలుష్య కట్టడికి వారిపై పర్యావరణ వాదుల నుంచి తీవ్ర ఒత్తిడి వచ్చింది. ఆయా పరిశ్రమల నిర్వహణతో వారికి వచ్చిన లాభాల్లో నుంచి సమాజం కోసం ఖర్చు పెట్టాల్సిన కార్పొరేటు సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) నిధులతో పట్టణంలో మొక్కలు పెంచాలని యజమానులు నిర్ణయించారు. ఇందులో భాగంగా పారిశ్రామిక వాడలోని పరిశ్రమల నిర్వాహకులు ఓ సంఘంగా ఏర్పడి స్థలాన్ని చూపితే పట్టణ ప్రజలకు ఉపయోగపడేలా ఆక్సిజన్ పార్కును ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. అప్పటి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావును సంప్రదించారు. మొక్కలు నాటడానికి సహకరించాలని కోరారు. దీంతో ఆయన చొరవ చూపి స్థలం విషయమై వివిధ శాఖల అధికారులతో చర్చలు జరిపారు.

**30 ఎకరాల్లో నాటితే..**

హిందూపురం పట్టణ సమీపంలో ఖాళీగా ఉన్న సడ్లపల్లి చెరువు స్థలంలో మొక్కలు నాటాలని నిర్ణయించారు. అందరూ కలిసి మూడేళ్ల క్రితం రూ.27 లక్షల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి 30 ఎకరాల స్థలంలో దాదాపు 7 వేల మొక్కలు నాటారు. చుట్టూ ఇనుప తంతితో కంచె వేశారు. మొదట్లో అందరూ హడావుడి చేసినా తరువాత సంరక్షణను గాలికి వదిలేశారు. మొక్కలు నాటడానికి అయ్యే ఖర్చును భరించడం వరకే తమ బాధ్యత అన్నట్లు పరిశ్రమల నిర్వాహకులు భావించారు. తమకు ఎలాంటి సంబంధం లేదని ఏ ప్రభుత్వ శాఖా పట్టించుకోలేదు. మొక్కలకు నీటిని పోయడం, చుట్టూ పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించడం తదితర పనులు జరగలేదు. దీంతో భారీగా మొక్కలు చనిపోయాయి. ఎండా కాలంలో అగ్ని ప్రమాదాలతో మరి కొన్ని మొక్కలు అగ్నికి ఆహూతయ్యాయి. చుట్టూ వేసిన ఇనుప కంచె చోరీకి గురైంది. ఇక్కడ 7 వేల మొక్కలు నాటితే ప్రస్తుతం 700 మాత్రమే మిగిలాయి. ప్రజలకు ప్రాణ వాయువు అందించాల్సిన ఆక్సిజన్ పార్కు అర్ధాంతరంగా తనువు చాలిస్తోంది.

**పరిశ్రమల నిర్వాహకులతో చర్చిస్తున్నాం**

**-శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్**

ఆక్సిజన్ పార్కులో మొక్కలు నాటడానికి మా అధికారులు, సిబ్బంది సహకరించారు. అయితే నిర్వహణను మున్సిపాలిటీకి అప్పగించలేదు. నిర్వహణ విషయమై నీటి పారుదల శాఖ, అటవీ శాఖతో పాటు పరిశ్రమల నిర్వాహకులతోనూ చర్చలు జరుపుతాం. మొక్కలు బతికించేందుకు చర్యలు తీసుకొంటాం.

# వసతులు కల్పిస్తేనే గృహయోగం



సూళ్లూరుపేట : మన్నారుపోలూరులో టిడ్కో ఇళ్ల సముదాయాలు ఏర్పాటు చేశారు. ఇళ్ల నిర్మాణం 90 శాతం, రహదారులు, తాగునీటి పథకాలు, డ్రెయిన్లు తదితర 89 శాతం పనులు జరిగాయి. ఎలక్ట్రికల్ పనులు 95 శాతం మేర చేసేశారు. ఇక్కడ మొత్తం 1,632 ఇళ్ల నిర్మాణం చేపట్టారు. దొరవారిసత్రం మండలంలోని వేటగిరిపాళెం సమీపాన కాళంగి నదిలో బోర్లు ఏర్పాటు చేసి, ఇలుపూరు మీదుగా గొట్టాలను పూడ్చారు. నీటి పథకానికి విద్యుత్తు సరఫరా కావాల్సి ఉంది. ఇందుకు రూ.40 లక్షలు అవసరం.గాంధీనగర్ వద్ద 5120 టిడ్కో గృహాలను నిర్మించారు. గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కొన్ని ఇళ్లు దుస్థితికి చేరాయి. కొన్ని వసతులు లేకపోవడంతో అక్కడ నివసించే వారు ఇబ్బంది పడుతున్నారు. వీధి దీపాలు సరిగా లేవు. తాగునీరు అరకొరగా వస్తుండటంతో తంటాలు పడుతున్నారు. లబ్ధిదారులంతా ఇళ్లలో చేరకపోవడంతో గృహాల లోపల దుమ్మూధూళి పేరుకుని, దుర్గంధం వెదజల్లుతోంది.

రదవాడ వద్ద 2064 ఇళ్లు నిర్మిస్తున్నారు. 90 శాతం మేర పనులు పూర్తికావచ్చాయి. రహదారులు, డ్రెయిన్లు, తాగునీటి పథకాల పనులు 78 శాతం జరిగాయి. మురుగునీటి శుద్ధి ప్లాంట్ పనులు పూర్తయ్యాయి. నీటి పథకానికి విద్యుత్తు అవసరం, రూ.19 లక్షల నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. టిడ్కో డీఈ పార్థసారథిని వివరణ కోరగా.. మరో నెల రోజుల్లో పనులు పూర్తి అవుతాయని, తొందర్లోనే ప్రవేశాలు జరుగుతాయన్నారు.

**అసంపూర్తి పనులు పూర్తి చేయాలంటున్న టిడ్కో లబ్ధిదారులు**

ఏపీ టిడ్కో ఇళ్లను త్వరలోనే లబ్ధిదారులకు ఇచ్చేందుకు చురుగ్గా పనులు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల పరిశీలన జరుగుతోంది. మృతి చెందిన వారి ఇళ్లను వైకాపా హయాంలో మార్పులు చేపట్టడంపై విచారణ కొనసాగుతోంది. జిల్లాలోని సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి, గూడూరు, శ్రీకాళహస్తి పురపాలక సంఘాల్లోని సముదాయాల్లో వసతులు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు. చిన్న చిన్న పనులు పూర్తి చేసి ప్రవేశాలు కల్పిస్తామని అధికారులు చెబుతున్నారు.

రాజీవ్‌నగర్ వద్ద టిడ్కో సముదాయ ఆవరణలో నిర్మాణం పూర్తయిన గృహాల సముదాయాల్లో అంతర్గత రోడ్లు దాదాపు పూర్తి చేశారు. తాగునీటి వసతి కల్పించాల్సి ఉంది. విద్యుత్తు అవసరాల పనులు పూర్తయ్యాయి. కొన్ని గృహాలకు తలుపులు, ద్వారబంధాలు ఏర్పాటు చేయాలి. మొత్తం 4064 ఇళ్లు కేటాయించగా.. 468 నిర్మాణం పూర్తయ్యాయి.

పురపాలిక పరిధిలో మొత్తం 1824 గృహాలకు గాను 1008 పూర్తి చేసి పంపిణీ చేపట్టారు. మిగతా గృహాలకు సంబంధించి పునాది దశలోనే కొన్ని, మధ్యలోనే మరికొన్ని ఆగాయి. వీటిలో కొన్ని బ్లాక్‌లకు కేటాయించిన స్థలాలను గత వైకాపా ప్రభుత్వం వ్యక్తిగత గృహాలకు స్థలాలు కేటాయించడంతో ఇక్కడ గృహ నిర్మాణాలు చేపట్టారు. దాంతో గృహ సముదాయాలకు కేటాయించిన స్థలాలు నిరుపయోగంగా మారాయి. గృహాల మధ్య పిచ్చిమొక్కలు ఎక్కువగా పెరిగాయి.

# అంగన్‌వాడీల్లో.. అసంపూర్తి పనులతో సరి!



చిత్తూరు : ఇది బైరెడ్డిపల్లె మండలం శెట్టిపల్లెలోని అంగన్‌వాడీ అసంపూర్తి భవనం. తెదేపా హయాంలో రూ.5 లక్షలతో భవనం మంజూరు చేశారు. వైకాపా ప్రభుత్వంలో గుత్తేదారుకు సకాలంలో బిల్లులు అందకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం అద్దె భవనంలోనే కార్యకలాపాలు జరుగుతున్నాయి. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీలను భవనాల కొరత వెంటాడుతోంది. గతంలో నిధులు మంజూరై సగం వరకు పనులు జరిగిన వాటికీ బిల్లులు రాకపోవడంతో అర్ధాంతరంగా నిర్మాణాలు ఆపేశారు. దీంతో అద్దె భవనాల్లో, అరకొర వసతుల మధ్యే పిల్లలను ఉంచాల్సి వస్తోంది. వర్షం వస్తే ఆరోజు చిన్నారులు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సిందే. ఇప్పటికైనా వీటిని పూర్తి చేసే దిశగా అడుగులు వేయాలి.

జిల్లాలో 2,420 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో మెయిన్ 1,795, మినీ 625. వీటిలో 0- 6 ఏళ్లలోపు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఒత్తిడి లేని విద్య బోధించాలి. గర్భిణుల్లో రక్తహీనత, ఇతర సమస్యల నివారణకు ప్రతినెలా సరకులు ఇవ్వాలి. బాలింతలకు కూడా ఇదే తరహాలో కిట్ అందించాలి. చిన్నారులకు మధ్యాహ్నం బలవర్ధక ఆహారం సైతం అంగన్‌వాడీలో ఇస్తారు. భోజనం చేసేందుకు, బాలలు ఉండేందుకు వేర్వేరు గదులు ఉండాలి. కాలకృత్యాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్ల సదుపాయం ఉండాలి.

**పలు పథకాల కింద మంజూరు చేసినా**

జిల్లావ్యాప్తంగా 1,080 అంగన్‌వాడీలకు సొంత భవనాలున్నాయి. అద్దె భవనాల్లో 577 ఉన్నాయి. మరో 763 కేంద్రాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నా.. అవి ప్రభుత్వానికి చెందినవి కావడంతో నెలనెలా బాడుగ చెల్లించే దుస్థితి తప్పింది. ప్రైవేటు భవనాలు ఉన్నచోట అద్దెల భారం తగ్గించాలనే ఉద్దేశంతో కొన్నేళ్ల క్రితమే నూతన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. నాబార్డు, గృహ నిర్మాణ శాఖ, ఉపాధిహామీ తదితర పథకాల కింద నిధులు మంజూరు చేశారు. సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడం, కొంతకాలానికి పథకం వ్యవధి పూర్తి అవ్వడంతో భవనాలు దిష్టిబొమ్మలను తలపిస్తున్నాయి. జిల్లాలో ఇలా 134 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం మొదలైనా అసంపూర్తిగా ఉన్నాయి. వైకాపా హయాంలో ఇలాంటివాటిలో కొన్నింటిని 'నాడు- నేడు' కింద చేర్చి పూర్తి చేస్తామని హామీ ఇచ్చినా నిధులు మాత్రం విడుదల చేయలేదు.

**ఎప్పుడు కూలుతాయోనని భయం:** కుప్పం, పలమనేరు, పుంగనూరు, గంగాధరనెల్లూరు నియోజకవర్గాల్లోని కొన్ని అంగన్‌వాడీ భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఇవి ఎప్పుడు కూలుతాయోనని చిన్నారుల తల్లిదండ్రులు భయం గుప్పిట్లో కాలం వెళ్లదీస్తున్నారు. వర్షాకాలంలో కేంద్రాలకు పంపించా లంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. వీటిని వేసవిలోనైనా పూర్తి చేస్తే ఇబ్బందులు తప్పుతాయి.

**నిధులు రాగానే ప్రారంభిస్తాం- వెంకటేశ్వరి, పీడీ, ఐసీడీఎస్**

జిల్లాలోని అంగన్‌వాడీ భవనాలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిధులు మంజూరు కాగానే పనులు పునః ప్రారంభిస్తాం. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

# వసతులు మెరుగు.. పర్యాటకం పరుగు

నంద్యాల : జిల్లాలో పర్యాటకాభివృద్ధికి అపారమైన అవకాశాలున్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, సుందరమైన నల్లమల అటవీ ప్రాంతం, కృష్ణానది అందాలు భక్తులు, పర్యాటకులను అమితంగా ఆకర్షిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో సరైన వసతుల్లేకపోవడం శాపంగా మారింది. గత వైకాపా ప్రభుత్వం పర్యాటకాభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పర్యాటక ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి నడుం బిగించింది. ఇప్పటికే సీప్లేన్ నడిపేందుకు చర్యలు చేపట్టింది. జిల్లాలోని భక్తులు, పర్యాటకులు అధికంగా సందర్శించే ప్రాంతాల వద్ద వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

**అద్దాల మేడను వదిలేశారు**

కృష్ణానది ఒడ్డున సంగమేశ్వరం చెంత గతంలో తెదేపా హయాంలో రూ.1.30 కోట్లు వెచ్చించి రెస్టారెంట్ భవనాన్ని నిర్మించారు. వైకాపా హయాంలో నిర్వహణ చేపట్టకపోవడంతో నిరుపయోగంగా మారింది.

**ప్రభుత్వ- ప్రైవేటు భాగస్వామ్యంతో..**

మూడు నక్షత్రాల హోటళ్లతో పాటు సున్నిపెంట, పాణ్యం, పరమటూరు తదితర ప్రాంతాల్లో తలపెట్టిన పర్యాటకాభివృద్ధి పనులను పబ్లిక్- ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో చేపట్టనున్నారు. జిల్లాలో ఇంత వరకు మూడు నక్షత్రాల హోటళ్లు లేవు. తొలుత జిల్లా కేంద్రంలో ఈ హోటల్‌ను నిర్మించాలని నిర్ణయించారు. ఈ హోటల్ నిర్మాణంతో మహానంది, యాగంటి, భోగేశ్వరం, ఓంకారం వంటి పుణ్యక్షేత్రాలతో పాటు బెలుం, వాల్మీకి గుహలకు వచ్చే పర్యాటకులను ఆకర్షించనున్నారు. యువతకు ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు.



**నక్షత్ర హోటళ్లు.. రిసార్టులు**

జిల్లా కేంద్రం నంద్యాలలో త్రీస్టార్ హోటల్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 2.5 ఎకరాల భూమి సేకరించాలని ప్రయత్నిస్తున్నారు.అహోబిలంలో నిర్మించనున్న త్రీస్టార్ హోటల్ కోసం జల వనరుల శాఖకు చెందిన 2.50 ఎకరాల భూమిని కేటాయించాలని నిర్ణయించారు.సున్నిపెంటలో ఖాళీగా ఉన్న 178 ఎకరాల రెవెన్యూ భూమిలో 50 ఎకరాలను పర్యాటక శాఖకు బదలాయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక్కడ పెద్ద రెస్టారెంట్‌తో పాటు చిన్న పిల్లల పార్కులు, వసతి గదులు, వెల్త్ రిసార్టు ఏర్పాటు చేయనున్నారు. త్వరలో ఇక్కడ పనులు ప్రారంభం కానున్నాయి.

పాణ్యం సమీపంలో నాలుగు వరుసల రహదారికి పక్కనే ఐదెకరాల భూమిని సేకరించనున్నారు. ఇక్కడ లారీ డ్రైవర్లతో పాటు యాత్రికులు సేద తీరేందుకు రిసార్టులు ఏర్పాటు చేయనున్నారు. గతంలో ఇక్కడ పర్యాటకశాఖకు బదలాయించిన భూమిని తిరిగి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

వీటితో పాటు సంజామల, బోయవాండ్లపల్లె, సంగమేశ్వరం గ్రామాల్లో పర్యాటకాభివృద్ధికి కేటాయించిన భూములను మ్యుటేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.బండిఆత్మకూరు మండలం పరమటూరు గ్రామ సమీపంలో బోటింగ్ ఏర్పాటుకు, చిన్న పిల్లల పార్కు అభివృద్ధికి కేసీ కాల్వకు చెందిన 2.5 ఎకరాల భూమిని తీసుకునేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# పాతాళంలో ధర.. పట్టని మొర

టంగుటూరు: జిల్లాలో సాధారణంగా శనగ పంటను నవంబర్, డిసెంబర్ మధ్యకాలంలో రైతులు సాగు చేస్తుంటారు. పశ్చిమ ప్రకాశంలోని వారు అక్టోబర్‌లోనే మొదలు పెడతారు. జిల్లా రైతులు కాక్-2, జేజే-11, బోల్ట్ రకాలను అధికంగా సాగు చేస్తున్నారు. కాక్-2 (తెల్ల శనగలు), జేజే-11 (ఎర్ర శనగలు) రకాల విత్తనాలు స్థానికంగా తీసుకుని సాగు చేయగా, బోల్ట్ రకం మాత్రం ఇండోర్ నుంచి రప్పించి పంట వేశారు. జిల్లాలో శనగ సాగు విస్తీర్ణం 49,177 హెక్టార్లు ఉండగా, ఈ ఏడాది 25 వేల హెక్టార్లలో మాత్రమే పంట వేశారు. ఎకరాకు కాక్-2 రకం 7 నుంచి 9 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఈ ఏడాది 3 నుంచి 6 క్వింటాళ్లే వచ్చింది. దీంతో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందని రైతులు లబోదిబోమంటున్నారు.

**రైతుల ఎదురుచూపులు.. :** ప్రస్తుతం శనగ పంటకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర రూ.5,650 (అన్ని రకాలకు కలిపి) ప్రకటించింది. అయితే ఈ ధర ఏ శనగ రకానికీ గిట్టుబాటు కావడం లేదు. ప్రస్తుత మార్కెట్‌లో కాక్-2 రకం రూ.6,800, బోల్ట్ రూ.9 వేలు, జేజే-11 రూ.6 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. గతేడాది బోల్ట్ రకం విత్తనాలను



ఏకంగా క్వింటా రూ.17 వేలు వెచ్చించి కొనుగోలు చేశారు. గతేడాది ఈ రకానికి క్వింటా రూ.14, 15 వేల మధ్య ధర వచ్చింది. ఈ ఏడాది మాత్రం రూ.10 వేలు రావడం కూడా గగనమైంది. దీంతో గత్యంతరం లేక కోల్డ్ స్టోరేజీల్లోనే ఉంచేశారు. వారు మద్దతు ధరను పెంచాలని వారు కోరుతున్నారు.

**42 కేంద్రాలు ఏర్పాటుచేశాం**

భవిష్యత్తులో ధరలు పెరుగుతాయని రైతులు ఎదురు చూస్తున్నారు. జిల్లావ్యాప్తంగా శనగ కొనుగోలు చేసేందుకు 42 కేంద్రాలను ఏర్పాటు చేశాం. 12,595 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతులు వచ్చాయి. కాకర్ల హరికృష్ణ, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్

# రండి.. కొనేద్దాం

చిత్తూరు : వేసవిలో చక్కటి సువాసనతో అందరి నోరూరించే మామిడి పంట.. ఈ ఏడాది ప్రియం కానుంది.. వాతావరణ మార్పుల కారణంగా ఆలస్యంగా సీజన్.. ఆపై దిగుబడులు అంతంత మాత్రంగానే ఉన్నాయి.. టేబుల్ రకాల ధరలు ఈ ఏడాది ఆకాశాన్ని తాకనున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.. గురువారం చిత్తూరు కట్టమంచిలోని మార్కెట్ యార్డులో మామిడి సీజన్ మొదలైంది.. ఈ నెల 20 నుంచి పూర్తిస్థాయిలో వ్యాపారం మొదలు కానున్నదని మండీల యజమానులు చెబుతున్నారు.

**ధరపైనే ఆశ..**

చేతికొచ్చిన పంటకు మంచి ధర పలుకుతుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు. గత నాలుగేళ్లుగా గిట్టుబాటు ధర లభించక మామిడి రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఈ ఏడాది మామిడి పంట లభించిన రైతుల ఇంట సిరుల పంటే. సీజన్ ప్రారంభం నుంచే మామిడి ధరలు



ఆశాజనకంగా ఉంటాయని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు.

**టన్ను బేనీషా రూ.30 వేలు**

చిత్తూరు మార్కెట్ యార్డుకు తొలుత బేనీషా, పులేరా, కాదర్ కాయలు చేరాయి. యార్డులో కాదర్ టన్ను రూ.35-40 వేలు, బేనీషా రూ.30-35 వేలు, పుల్లేరా రూ.15-20 వేలు పలుకుతోంది. తోతాపురి టన్ను ధర ప్రారంభంలోనే రూ.15-20 వేలు పలకనుందని వ్యాపారులు పేర్కొంటున్నారు జూన్ ప్రారంభం నుంచి వ్యాపారం జోరందుకుంటుందని మండీ యజమానులు, వ్యాపారులు పేర్కొంటున్నారు.

**త్వరలో చిత్తూరుకు ఎగుమతిదారులు..**

కట్టమంచిలోని మార్కెట్ యార్డులో 25 మండీలు ఉండగా.. 15-17 మండీల్లోనే వ్యాపారం సాగుతోంది. ఏటా చిత్తూరు నుంచి బేనీషా, తోతాపురి వంటి టేబుల్ రకాల మామిడి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ఇప్పటికే మహారాష్ట్ర, న్యూఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పంజాబ్ తదితర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులు ఇక్కడి మండీల యజమానులతో సంప్రదింపులు జరిపారు. వీరందరూ సోమవారం చిత్తూరుకు చేరుకోనున్నారు.

# మార్కులిచ్చారు.. మార్పులు చూపాలి!

అనకాపల్లి: జిల్లా వైద్యారోగ్యశాఖ పరిధిలో అందించే సేవలు, పనితీరు ఆధారంగా జిల్లాలకు మార్కులు కేటాయించారు. సీజనల్ వ్యాధుల కట్టడి నుంచి మాతా, శిశు ఆరోగ్యం వరకు 11 అంశాల్లో సంతృప్తి స్థాయిలు, లోటుపాట్లను లెక్కించి జిల్లాల వారీగా ప్రకటించిన ర్యాంకింగ్‌ల్లో 79.41 మార్కులతో అనకాపల్లి 15వ స్థానంలో నిలిచింది. కొన్ని రకాల సేవల్లో మిగతా జిల్లాల కంటే మెరుగ్గా ఉంటే, మరికొన్ని అంశాల్లో పనితీరు మార్పులను సూచించారు. ఇటీవల రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ నిర్వహించిన సమీక్షా సమావేశంలో వీటిని వెల్లడించారు.

**'ప్రాథమిక'ంగానే లోపాలు..**

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య, ఆరోగ్య సేవలు అందించడంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే (పీహెచ్‌సీ) కీలకంగా పనిచేస్తాయి. అనకాపల్లి జిల్లాలో 54 పీహెచ్‌సీలు ఉన్నాయి. వీటి పనితీరు ఆధారంగా పది మార్కులకుగాను జిల్లాకు 7.26 మార్కులే వచ్చాయి. వైద్యులు తనిఖీల కోసం వచ్చేవారితో స్నేహపూర్వకంగా మెలుగుతున్నారా? ఉచితంగా మందులు ఇస్తున్నారా? తనిఖీలు చేసి వైద్యం అందిస్తున్నారా అనే అంశాలు ఆధారంగా ఈ మార్కులు కేటాయించారు. జిల్లాల్లో కొన్నిచోట్ల వైద్యులు, సిబ్బంది సకాలంలో ఆరోగ్య కేంద్రాలకు వెళ్లడం లేదు.

**వీటిలో మెరుగవ్వాలి**

అసంక్రమిత వ్యాధుల వ్యాప్తి తీవ్రత గుర్తించేందుకు చేస్తున్న ఎన్‌సీడీ సర్వే అనకాపల్లి జిల్లాలో నత్తనడకన సాగుతోంది. 18 ఏళ్లు దాటినవారు 13,75,607 మంది ఉంటే వారిలో ఇప్పటివరకు 7,87,649 మందిని (57.26 శాతం) మాత్రమే సర్వే చేశారు. ఈ అంశంలో పది



మార్కులకు 6.17 మాత్రమే వచ్చాయి.

గర్భిణిల తనిఖీలు నాలుగు దశల్లో జరగాలి. జిల్లాలో మొదటి రెండు తనిఖీలు బాగా జరుగుతున్నాయి. తర్వాత దశ తనిఖీలు సక్రమంగా జరగడం లేదు. ఈ విభాగంలో దృష్టిసారించాల్సిన జిల్లాలు విభాగంలో అనకాపల్లిని చేర్చారు. ఈ జిల్లాలో 72 శాతం మందికి మాత్రమే పూర్తిస్థాయి తనిఖీలు జరుగుతున్నాయి.

మాతృమరణాల రేటు (ఎంఎంఆర్) ఎక్కువగా ఉన్న జిల్లాల్లో అనకాపల్లి రెండో స్థానంలో నిలవడం ఆందోళన కలిగిస్తోంది. గిరిజన ప్రాంతమైన అల్లూరి జిల్లా (124) తర్వాత అనకాపల్లిలో ఎంఎంఆర్ రేటు 76గా నమోదైంది. గతేడాది ఇదే సమయానికి జిల్లాలో 41 మలేరియా కేసులు నమోదైతే ఈ ఏడాది ఏకంగా 124 కేసులు నమోదయ్యాయి.

**ఈ అంశాల్లో కాస్త బాగు..**

ఆసుపత్రి ప్రసవాల విషయంలో మిగతా జిల్లాలతో పోల్చితే అనకాపల్లి పనితీరు మెరుగ్గా ఉంది. శస్త్రచికిత్సలు కంటే సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగే జిల్లాల్లో నాలుగోస్థానంలో నిలవడం ఊరటనిచ్చే అంశం. ఆసుపత్రుల్లో అందించే సేవల నాణ్యత విషయంలో వివిధ సంస్థలు ఇచ్చే రేటింగ్‌లో అనకాపల్లి జిల్లా రెండో స్థానంలో నిలిచింది.

# రాప్తాడులో కుండపోత



అనంతపురం : జిల్లాలో తెల్లవారుజామున మేఘాలు గర్జించాయి. ఉరుములు, మెరుపులతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ముఖ్యంగా రాప్తాడు మండలంలో ఎడతెరిపి లేకుండా రెండు గంటలపాటు కుండపోత వర్షం కురిసింది. వరద ఉద్ధృతికి కాలనీలు వణికిపోయాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో నిత్యావసర సరకులు, దుస్తులు తడిసిపోయాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లాయి.

**వణికిన శివారు కాలనీలు**

కుండపోత వర్షం శివారు ప్రాంతాలను వణికించింది. అనంతపురం నగరం, రాప్తాడు శివారు గ్రామాలు అకాల వర్షానికి అతలాకుతలమయ్యాయి. చేనేత మగ్గాల గుంతల్లోకి నీరుచేరింది. పిడుగుపాటుకు రాప్తాడులోని ఓ నివాసం నెర్రెలు చీలింది. కందుకూరు వద్ద సీపీఐ కాలనీలోకి ఉన్నఫళంగా వరదనీరు చేరింది. భారీగా నీరు రావడంతో ధాన్యం కొట్టుకొనిపోగా పేదలు కట్టుబట్టలతో మిగలడంతో కన్నీటి పర్యంతమయ్యారు. నీటిలో చిక్కుకున్న వృద్ధులు, చిన్నారులు, మహిళలను అగ్నిమాపక సిబ్బంది బయటకు తీసుకొచ్చి రక్షించారు. సీపీఐకాలనీ వద్ద కాలువకు అడ్డంగా నిర్మాణాలు చేపట్టడంతో నీరు వెళ్లే దారి లేక ఇళ్లలోకి చేరింది. శిల్ప లేపాక్షినగర్ పూర్తిగా జలమయమైంది. కార్లు, ద్విచక్ర వాహనాలు నీటిలో సగం వరకు మునిగాయి. ఇక్కడ ఎర్రవంకకు అడ్డంగా గోడను నిర్మించడంతో నీరు బయటకు వెళ్లేందుకు వీలులేక ఇళ్ల ముందే నిలబడింది. అధికారులు వెళ్లి గోడను తొలగించిన అనంతరం నీరు సాఫీగా వెళ్లింది. ఆకుతోటపల్లి ఇందిరమ్మ కాలనీ, రాప్తాడు మైనార్టీ కాలనీ, రాప్తాడు వద్ద ఉన్న జగనన్న కాలనీలోకి భారీగా వరద నీరు చేరి ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించారు.

**వంకకు అడ్డంగా మట్టి**

నగరం శివారులోని రజకనగర్‌లో ఓ వ్యక్తి నడిమి వంకకు అడ్డంగా మట్టి వేసి రోడ్డు ఏర్పాటు చేసుకోవడంతో రజకనగర్, బాలాజీనగర్, గౌరవ్ గార్డెన్‌లోకి వరద నీరు చేరాయి. గురువారం అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, నగరపాలక ఇంజినీరింగ్ సిబ్బంది వెళ్లి మట్టిని తొలగించారు. వంక తనదేనని, తనవద్ద పట్టా ఉందంటూ సదరు వ్యక్తి వాదనకు దిగాడు.

**సహాయక చర్యలు వేగిరం..**

వరదలు ముంచెత్తడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయక చర్యలు చేపట్టారు. శిల్పా లేపాక్షినగర్‌లో వరద నీరు ఎక్కువగా ఉండటంతో అనంతపురం ఆర్డీవో కేశవనాయుడు, అనంతపురం గ్రామీణ తహసీల్దారు మోహన్ పొక్లెయిన్‌లో వెళ్లి ప్రహరీని తొలగించి వరద నీరు వెళ్లే ఏర్పాట్లు చేశారు. కందుకూరు సీపీఐకాలనీలోకి వరద రాకుండా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి కాలువకు అడ్డుగా మట్టితో కట్టను ఏర్పాటు చేయించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కాలనీవాసులకు ఉదయం, మధ్యాహ్నం భోజనాలు సమకూర్చారు.

**సగటున 16.9 మి.మీ.వర్షపాతం**

అనంత జిల్లాలో 16.9 మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది. రాప్తాడు మండలంలో 141.2 మి.మీ. భారీ వర్షం కురిసింది. కళ్యాణదుర్గం 53.2, ఆత్మకూరు 38.0, బ్రహ్మసముద్రం 35.0, బుక్కరాయసముద్రం 34.2, శెట్టూరులో 27.6, పామిడి 26.4, నార్పల 25.6, అనంతపురం 24.6, రాయదుర్గం 12.4, కంబదూరు 12.2, గుమ్మఘట్ట 10.2, యాడికి 10 మి.మీ. చొప్పున వర్షం కురిసిందని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి అశోక్‌కుమార్ తెలిపారు.

**రహదారి కోత.. నిలిచిన రాకపోకలు**

శెట్టూరు: మండలంలోని ఐదుకల్లు నుంచి బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లికి వెళ్లే రోడ్డు కోతకు గురై కొట్టుకుపోయింది. దీంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు ఈ రోడ్డులోనే వెళ్లాల్సి ఉంది.

# పెన్నాలో.. ఇసుక వేట



తాడిపత్రి : తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో పెన్నానదిలోని ఇసుకను అక్రమార్కులు దోచేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. ప్రధానంగా పెద్దపప్పూరు, తాడిపత్రి మండలం, పట్టణం, పెద్దవడుగూరు మండలాల పరిధిలో పలు గ్రామాల్లో ఇసుకను అక్రమంగా తరలించి పెన్నానదిని కొల్లగొడుతున్నారు. పోలీసు, రెవెన్యూ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

పెద్దపప్పూరు పరిధిలోని అశ్వర్థ ఆలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని పెన్నానదిలో పట్టపగలే ఇసుకను తరలిస్తున్నారు. నదిలో పెద్ద ఎత్తున గుంతలు బయటపడుతున్నాయి. అశ్వర్థ ఆలయానికి వచ్చే భక్తులతో పాటు, ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సైతం నీరు ప్రవహించే సమయాల్లో ఆ గుంతల్లో పడి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

**గత పాలకుల పాపం**

గత వైకాపా ప్రభుత్వంలో ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ఇప్పటికే పలువురు నీటి గుంతల్లో పడి ప్రాణాలు కోల్పోయారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించే అధికారులు సైతం కాసులకు కక్కుర్తిపడటంతో అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నదిలో సరిహద్దులేసుకొని మరీ దోపిడీ**

నియోజకవర్గంలో ప్రభుత్వ ఇసుక రేవులు లేకపోవడంతో అక్రమార్కులకు వరంగా మారింది. నదిలో హద్దులు వేసుకొని మరీ ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. సామాన్యులు నదిలోకి వెళ్లే పరిస్థితి లేదు. చిన్నపాటి అవసరాలకు ఇసుక తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తే అక్రమార్కులు భయపెట్టి వారికి అనుకూలంగా ఉన్న అధికారులతో వాహనాలను జప్తు చేయిస్తున్నారు.

**అనుమతి లేకుండా తీసుకెళ్తే చర్యలు - బాలాజీరాజు, తహసీల్దారు, పెద్దపప్పూరు**

ఇసుకను అనుమతి లేకుండా తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించం. రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు అమలు చేస్తాం. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఇసుక రేవు ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడతాం.

**కేరాఫ్ అడ్రస్ గార్లదిన్నె**

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పెద్దపప్పూరు మండలంలోని గార్లదిన్నె గ్రామానికి చెందిన వారు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నదీ పరివాహక ప్రాంతంలోని పొలాల్లో ఇసుకను డంప్ చేసి ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు.

ట్రాక్టర్ ఇసుక రూ.8 వేలు నుంచి రూ.10 వేలు, టిప్పర్‌కైతే రూ.20 వేల నుంచి రూ. 25 వేల వరకు విక్రయిస్తున్నారు. జూటూరు, చింతలపల్లి గ్రామాల్లో సైతం ఇసుక అక్రమంగా తరలిపోతోంది.

పెద్దపప్పూరులో తహసీల్దారు, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలోనే పెన్నానది నుంచి ఇసుకను తరలిస్తున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఓ శాఖ అధికారులు ముడుపులు తీసుకొని అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

# రూపాయికే క్యూబిక్ మీటరు మట్టి

అనంతపురం : అన్నదాతల ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రసాయన ఎరువుల వాడుకంతో చప్పగా ఉన్న నేలలను సారవంతంగా మార్చుకోడానికి బహుళ ప్రయోజనాన్ని సర్కారు కల్పిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సొంత గ్రామాల పరిసరాల్లో ఉన్న చెరువు, జలాశయాల్లో ఒండ్రు మట్టిని పొలాల్లోకి తీసుకెళ్లడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మట్టిని పొలాల్లో కలపడం వల్ల పంట దిగుబడి రెట్టింపు స్థాయిలో వస్తుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు.. మోతాదుకు మించి వాడుతున్న రసాయన మందులు, ఎరువులకు చెక్ పెట్టడానికి ఇదొక మార్గంగా భావిస్తోంది.

**మీటరు లోతు దాకా.!**

చెరువు, జలాశయాల్లోని ఒండ్రు మట్టిని రైతులు తమ పొలాల్లో తీసుకెళ్లడానికి రాష్ట్ర సర్కారు అనుమతి ఇచ్చింది. ఎక్కడికక్కడ జలవనరుల శాఖ(ఎంఐ) డివిజన్ల ఈఈలకు దరఖాస్తు చేసుకోవాలి. నిర్దేశిత ప్రాంతాల్లోని చెరువు, జలాశయాల పరిస్థితిని బట్టి అనుమతి ఇస్తారు. క్యూబిక్ మీటరు ఒండ్రు మట్టిని తవ్వుకుని తీసుకెళ్లడానికి రూపాయి చెల్లించాలి. ఎప్పటికపుడు మట్టిని తీసుకెళ్లాలి. గుట్టగా ఉంచకూడదు. ఒక మీటరు లోతు దాకా మాత్రమే తవ్వుకోవాలి. జలాశయం/





చెరువు కట్ట పక్కనే తవ్వకూడదని ఎంఐ ఎస్ఈ గారపాటి విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. మండలాల ఏఈల ద్వారా ఈఈలకు దరఖాస్తు చేసుకుంటే సత్వరమే అనుమతి ఇస్తామన్నారు.

వాణిజ్య పరమైన అవసరాలకు ఎటువంటి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వరు.

# పారదర్శకతకు ప్రాధాన్యం

శ్రీకాళహస్తి : దేవాలయాల సందర్శనకొచ్చే భక్తులకు అవసరమైన అన్ని వసతులు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు దేవాదాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆరు ప్రధాన ఆలయాల్లో భక్తుల వసతులకు సంబంధించి ప్రశ్నావళితో క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి, కాణిపాకం ఆలయాల్లోనూ ఈ తరహా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చింది.

**ప్రక్షాళన లక్ష్యంగా**

వైకాపా హయాంలో దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో అవినీతి, అక్రమాలు యథేచ్ఛగా జరగడం, భక్తుల బాగోగులు పట్టించుకోకపోవడం తదితర అంశాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు తలెత్తిన విషయం తెలిసిందే. దీన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం భక్తుల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకోవడం, వాటిని ఆయా ఆలయాల ఉన్నతాధికారులకు పంపి పరిష్కరించడం





లక్ష్యంగా చేసుకుంది. ఈ మేరకు ఆలయాల్లో భక్తులు ఎక్కువ మంది గుమికూడే ప్రదేశాల్లో సమస్యలు విన్నవించుకునేందుకు వీలుగా 'క్యూఆర్' కల్గిన సూచికలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

**ప్రశ్నావళితో.. ఆరా**

క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే ఆలయ దర్శనంపై సర్వే పేరుతో ప్రశ్నావళి వస్తుంది. ప్రధానంగా దర్శనం సంతృప్తిగా జరిగిందా..?, మౌలిక వసతులు, టాయ్‌లెట్స్, తాగునీరు, రవాణా సౌకర్యాలు, వెయిటింగ్ ఏరియా?, ప్రసాదం తాజాగా రుచిగా ఉందా..?, పారిశుద్ధ్యం సంతృప్తికరంగా ఉందా అన్న ప్రశ్నలకు అవును, కాదు అన్న రీతిలో సమాధానాలు ఇవ్వాల్సి ఉంది. అనంతరం సీఎంవో, దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగాలకు సమాచారం వెళ్తుంది. అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం వాళ్లు ఫిర్యాదుదారుడితో మాట్లాడటమే కాకుండా సమస్యలను ఆయా ఆలయాల ఈవోల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇలా పారదర్శకతకు ప్రాధాన్యమిచ్చేలా ప్రభుత్వం ఈ వెసులుబాటును తీసుకొచ్చింది.

**గ్రేడ్లతో మార్కులు**

ఫిర్యాదుదారులతో నేరుగా సీఎంవో కార్యాలయ సిబ్బంది మాట్లాడి సమాచారం సేకరించి వాటి పరిష్కారం విషయంలోనూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. వచ్చిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చూపుతున్న చొరవకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రేడ్లు ఇవ్వడం విశేషం. ఉమ్మడి జిల్లాలో శ్రీకాళహస్తీశ్వరాలయం గత మూడు నెలల్లో పారిశుద్ధ్యం, ప్రసాదాల రుచి తదితర వాటిల్లో ప్రథమ స్థానంలో, మిగిలిన రెండు అంశాలకు సంబంధించి నాలగైదు స్థానాల్లో నిలుస్తోంది. ఇక కాణిపాకం ఆలయానికి వస్తే మొదటి నాలుగు స్థానాల్లో ముందు, వెనుకగా నిలుస్తుండటం విశేషం.

# కుట్టకముందే కట్టడి చేద్దాం..

అనకాపల్లి : కొద్దిరోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో కొన్నిచోట్ల నీరు నిల్వ ఉండిపోతోంది. దోమలు పెరగడానికి, వ్యాధులు ప్రబలడానికి ఇది అత్యంత అనువైన పరిస్థితి. దీనికి అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోకుంటే దోమలు పెరిగి డెంగీ జ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదముంది. అనకాపల్లి జిల్లాలో గతంతో పోలిస్తే ప్రస్తుతం డెంగీ కేసులు తగ్గాయి. దీనిని పూర్తిగా అరికట్టేలా చర్యలు చేపట్టింది. ఇందుకోసం మూడు పద్ధతులను పాటించాలంటూ పిలుపునిస్తోంది. 'పరిశీలించండి.. శుభ్రం చేయండి.. మూతలు పెట్టండి..' అంటూ జిల్లాలో వైద్య సిబ్బంది ప్రచారం చేస్తున్నారు. యాంటీ లార్వా ఆపరేషన్‌తోపాటు పట్టణాలు, గ్రామాల్లో పరిశుభ్రత పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు.

డెంగీ వైరల్ జ్వరం. ఈడిస్ ఈజిప్టై అనే దోమ పగటి సమయంలో కుడుతుంది. దీని ద్వారా డెంగీ జ్వరం సోకుతుంది. ఒక్కసారిగా అధిక జ్వరం, తలనొప్పి, కంటి వెనుక కండరాల భాగంలో నొప్పి, చర్మంపై ఎర్రటి మచ్చలు వంటివి డెంగీ లక్షణాలు. ప్రస్తుతం దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంది. మున్సిపాలిటీలు, గ్రామాల్లో ఫాగింగ్ కార్యక్రమాలు మొక్కుబడిగా సాగుతున్నాయి. ఈ ఏడాది నర్సీపట్నంలోని థెరెసా కాలనీ, కోటవురట్ల మండలం అల్లుమియాపాలెం, మాకవరపాలెం మండలం వెంకన్నపాలెం, నాతవరం మండలం చమ్మచింత, మల్లుభూపాలపట్నం, పిచ్చిగంటికొత్త



గూడెం, గొలుగొండ మండలం ఎ.ఎల్.పురం ప్రాంతాల్లో డెంగీ కేసులు నమోదయ్యాయి. జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం పురపాలికలోని ఎనిమిది వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్యం కార్యక్రమం చేపడుతున్నారు. మురుగునీటి కాలువలను శుభ్రం చేసి దోమల లార్వా నియంత్రించేందుకు రసాయన మందు పిచికారీ చేయించనున్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన పెంచేందుకు ర్యాలీలు నిర్వహించనున్నారు. డెంగీ కారక దోమల నియంత్రణకు మూడు అంశాలకు ఈ ఏడాది ప్రాధాన్యం ఇస్తున్నారు. దోమలు పుట్టి పెరిగేందుకు వీలున్న ఆవాసాలను గుర్తించేలా, వాటిని శుభ్రం చేయించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురానున్నారు.

**పరిసరాల పరిశుభ్రత పాటించాలి- వరహాల దొర, జిల్లా మలేరియా అధికారి**

పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీని నివారించవచ్చు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మూడు పద్ధతులను పాటించి డెంగీ నివారణపై ప్రభుత్వం ఈ ఏడాది పొడవునా ప్రచారం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం పట్టణాలు. గ్రామాల్లో ముమ్మర ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు చేపడతాం. డెంగీ నివారణ అందరి బాధ్యత.



# భూకంపం వస్తే గాల్లో తేలే ఇల్లు.. ఇదో గేమ్ చేంజర్ కాబోతోందా?

ప్రకృతి వైపరీత్యాలు, ముఖ్యంగా భూకంపాలు, వరదలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంలో ఎంత ముందున్నా, జపాన్ వంటి దేశాలు సైతం తరచుగా సంభవించే బలమైన భూకంపాల ధాటికి తీవ్రంగా నష్టపోతున్నాయి. వేలాది ప్రాణాలు కోల్పోవడం, ఆస్తులు ధ్వంసం కావడం అనేది అక్కడ సాధారణమైపోయింది. ఈ వినాశకరమైన ప్రభావాల నుండి ప్రజలను, వారి ఆస్తులను రక్షించడానికి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు నిరంతరం సరికొత్త పరిష్కారాలను అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలోనే, భూకంపాల నుండి అద్భుతమైన రక్షణ కల్పించే ఒక వినూత్న సాంకేతికతతో 'తేలియాడే ఇళ్లు' రూపుదిద్దుకుంటున్నాయి.


**–భూకంపాలతో విధ్వంసం...** జపాన్ పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో ఉంది. ఇది తరచుగా తీవ్రమైన భూకంప కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందింది. సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు, భూకంప నిరోధక సాంకేతికతలు కొంతవరకు రక్షణ కల్పించినప్పటికీ, అత్యంత శక్తివంతమైన ప్రకంపనలు వచ్చినప్పుడు భవనాలు కూలిపోవడం, భారీ నష్టం జరగడం సర్వసాధారణం. భవనాల పునాదులు భూమికి గట్టిగా అనుసంధానమై ఉండటం వల్ల, భూకంపం సమయంలో కలిగే తీవ్రమైన కదలికలు నేరుగా నిర్మాణాలకు బదిలీ చేయబడతాయి, ఇది నిర్మాణ వైఫల్యానికి దారితీస్తుంది. ఈ సవాలును అధిగమించడానికి, భూమి కదిలినా, ఇల్లు కదలకుండా లేదా కదలికల ప్రభావాన్ని తగ్గించే మార్గాలను కనుగొనడం అవసరం.

**– తేలియాడే ఇళ్ల టెక్నాలజీ....** ఈ సమస్యకు వినూత్న పరిష్కారంగా శాస్త్రవేత్తలు 'తేలియాడే ఇళ్లు' భావనను అభివృద్ధి చేస్తున్నారు. భూకంపం వచ్చినప్పుడు, ఇల్లు భూమి నుండి పైకి లేచి, ప్రకంపనల నుండి వేరు చేయబడుతుంది. ఈ అద్భుతమైన టెక్నాలజీని 'ఎయిర్ డాన్షిన్ సిస్టమ్స్' వంటి సంస్థలు అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యవస్థ సెన్సార్లు, ఎయిర్ కంప్రెషర్లతో కూడి ఉంటుంది.

**– ఎలా పని చేస్తుంది?...** ఈ సాంకేతికత వెనుక ఉన్న సూత్రం చాలా ఆసక్తికరమైనది ప్రభావవంతమైనది. ఇంటి పునాది కింద లేదా చుట్టూ అమర్చిన అత్యంత సున్నితమైన సెన్సార్లు భూమిలో స్వల్పంగా జరిగే ప్రకంపనలను కూడా తక్షణమే గుర్తిస్తాయి. భూకంప ప్రకంపనలు మొదలైనట్లు సెన్సార్లు గుర్తించిన వెంటనే, అవి నియంత్రణ వ్యవస్థకు సిగ్నల్ పంపుతాయి. సెన్సార్ల నుండి సిగ్నల్ అందిన వెంటనే, ఇంటి కింద ఉన్న శక్తివంతమైన ఎయిర్ కంప్రెషర్లు వేగంగా ఆన్ అవుతాయి. ఈ కంప్రెషర్లు భారీ మొత్తంలో గాలిని ఇంటి పునాదికింద ఉన్న ఒక ప్రత్యేకమైన చాంబర్ (గది) లేదా బెలూన్‌లోకి పంపుతాయి. అత్యంత వేగంగా నింపబడిన ఈ గాలి కారణంగా, ఇల్లు దాని పునాది నుండి వేరు చేయబడి, గాలి కుషన్ పై కొన్ని సెంటీమీటర్ల వరకు పైకి లేస్తుంది. ఇది చూడటానికి ఇల్లు గాల్లో తేలియాడుతున్నట్లు అనిపిస్తుంది. ఇల్లు భూమి నుండి పైకి లేవడం వల్ల, భూకంపం సమయంలో భూమిలో సంభవించే హింసాత్మక కదలికలు ఇంటికి బదిలీ కావు. ఇల్లు గాలి కుషన్ పై నిశ్చలంగా లేదా చాలా స్వల్పంగా కదులుతూ ఉంటుంది, భూమి కంపించినా దాని ప్రభావం ఇంటిపై ఉండదు. భూకంప ప్రకంపనలు పూర్తిగా ఆగిపోయిన తర్వాత, సెన్సార్లు భూమి స్థిరపడిందని గుర్తిస్తాయి. అప్పుడు ఎయిర్ కంప్రెషర్లు ఆగిపోతాయి. ఇంటి కింద ఉన్న గాలి నెమ్మదిగా బయటకు విడుదలవుతుంది. గాలి తగ్గుతూ ఉండటంతో, ఇల్లు నెమ్మదిగా, సురక్షితంగా తిరిగి దాని పునాదిపై లేదా నిర్దేశిత స్థానంలోకి వచ్చి నిలుస్తుంది. ఈ మొత్తం ప్రక్రియ సెకన్ల వ్యవధిలోనే జరిగిపోతుంది, భూకంపం ప్రారంభమైన వెంటనే ఇల్లు పైకి లేచి, ప్రకంపనలు ఆగిన తర్వాత తిరిగి కిందికి వస్తుంది.

**– ప్రయోజనాలు:** భూకంపాల సమయంలో భవనాలు కూలిపోవడం వల్లనే ఎక్కువ ప్రాణనష్టం జరుగుతుంది. ఈ సాంకేతికతతో ఇల్లు కూలిపోయే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది, తద్వారా లోపల ఉన్నవారు సురక్షితంగా ఉంటారు. ఇల్లు భూమి కదలికల నుండి వేరు చేయబడటం వల్ల, నిర్మాణం దెబ్బతినదు లేదా కనీస నష్టానికి గురవుతుంది. ఇది భారీ ఆర్థిక నష్టాన్ని నివారిస్తుంది. భూకంపాలతో పాటు వరదలు వచ్చే ప్రాంతాలలో, ఈ తేలియాడే ఇళ్ల భావన వరదల నుండి కూడా కొంత రక్షణ కల్పించగలదు. వరద నీరు వచ్చినప్పుడు ఇల్లు పైకి తేలి, నీటి మట్టం తగ్గిన తర్వాత తిరిగి కిందికి రావచ్చు. తరచుగా భూకంపాలు వచ్చే ప్రాంతాల ప్రజలకు ఇది గొప్ప మానసిక స్థైర్యాన్ని ఇస్తుంది. భూకంపం వచ్చినా తమ ఇల్లు, ప్రాణాలు సురక్షితంగా ఉంటాయనే నమ్మకాన్ని కలిగిస్తుంది. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఈ సాంకేతికత, విజయవంతంగా పరీక్షించి, విస్తృతంగా అందు బాటులోకి వస్తే, భూకంపాలు తరచుగా వచ్చే ప్రపంచంలోని అనేక ప్రాంతాలకు ఇదొక గేమ్ ఛేంజర్ కాగలదు. ఇది నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కాకుండా, ప్రకృతి వైపరీత్యాల నుండి మానవాళికి మెరుగైన భద్రతను అందిస్తుంది. ఈ 'తేలియాడే ఇళ్లు' భవిష్యత్తులో సురక్షితమైన నివాసాలకు ప్రతీకగా నిలిచే అవకాశం ఉంది. ప్రకృతి శక్తులను పూర్తిగా నియంత్రించలేకపోయినా, వాటి విధ్వంసకర ప్రభావాలను తగ్గించడానికి మానవుడి అన్వేషణకు, ఆవిష్కరణలకు ఇదొక గొప్ప నిదర్శనం.

# జగన్ ఇలాకాలో మహానాడు... పెను సంచలనాలే!




తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగకు కౌంట్ డౌన్ మొదలైంది. ఈ నెల 27 నుంచి మూడు రోజుల పాటు మహానాడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈసారి మహానాడు విశేషం ఏమిటి అంటే మొత్తం టీడీపీ రాజకీయ చరిత్రలో ఎన్నడూ నిర్వహించని చోట మహానాడు జరపబోతున్నారు. ఈ మహానాడుకు కడప జిల్లాను ఎంచుకున్న సంగతి తెలిసిందే. కడప అంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ సొంత ఇలాకా. మరి ఇంతకాలం కడపలో ఎందుకు టీడీపీ తన మహానాడుని నిర్వహించలేదో తెలియదు కానీ ఈసారి మాత్రం గురిపెట్టి మరీ అదే తమ వేదిక అంటోంది. అయితే ఆ మధ్యన జరిగిన ప్రచారం బట్టి చూస్తే కనుక మహానాడుని ఏకంగా జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో నిర్వహిస్తారని కూడా అనుకున్నారు. తద్వారా వైసీపీకి పొలిటికల్ గా భారీ షాక్ ఇవ్వాలని కూడా తలచినట్లుగా వార్తలు వచ్చాయి. ఇపుడు చూస్తే మాత్రం మహానాడుని పులివెందులలో నిర్వహించడం లేదు. ఈ మేరకు కచ్చితమైన క్లారిటీ అయితే వచ్చేసింది. పులివెందుల కాకుండా కడపలోనే నిర్వహించబోతున్నారు. ఇక కడపలో కూడా సీకే దిన్నె మండలం చెర్లోపల్లి, పబ్బవరం గ్రామాల పరిధిలో భారీ ఎత్తున మహానాడు వేడుకను చేయబోతున్నారు. ఈ మేరకు అక్కడ విశాలమైన భూములను పరిశీలించి మహానాడు ప్రాంగణం కోసం పార్టీ నేతలు ఎంపిక చేశారు. ఈ ప్రాంతంలోనే మహానాడు ఎందుకు నిర్వహిస్తున్నారు అంటే కడపను తిరుపతి, చిత్తూరు, అనంతపురం, హైదరాబాద్ మార్గాలతో కలిపేదిగా ఈ మహానాడుకు ఎంపిక చేసిన భూములు కలిగిన ప్రాంతం ఉందని టీడీపీ నేతలు చెబుతున్నారు. మరో వైపు చూస్తే ఈ నెల 7న మహానాడు పనులకు భూమి పూజ నిర్వహించి శరవేగంగా పూర్తి చేయాలని టీడీపీ నాయకులు నిర్ణయించారు. ఈసారి మహానాడు టీడీపీకి అత్యంత ప్రత్యేకంగా ఉంటుందని చెబుతున్నారు. పార్టీ ఏపీలో నాలుగో సారి అధికారంలోకి వచ్చింది. అది కూడా బ్రహ్మాండమైన మెజారిటీతో వచ్చింది. అదే విధంగా టీడీపీ గెలిచిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు ఇదే కావడం విశేషం. ఒక వైపు అమరావతి పునర్ నిర్మాణ పనులు ఊపందుకున్న నేపథ్యం ఉంది. మరో వైపు చూస్తే ఏపీలో అభివృద్ధి పనులకు వరసగా శ్రీకారం చుడుతున్న వైనం కనిపిస్తోంది. ఎటు చూసినా పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా కూడా టీడీపీకి అంతా కలసి వచ్చే పరిస్థితులు ఉన్నాయి. దాంతో ఈసారి గతానికి భిన్నంగా గొప్పగా మహనాడు నిర్వహించదలచారు అని తెలుస్తోంది. ఈ మహానాడుకు పది లక్షల దాకా జనాలు వస్తారని అంచనా వేస్తున్నారు. నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా మహానాడు వేడుక సాగుతుంది అని అంటున్నారు. ఇవన్నీ ఓకే కానీ పులివెందులలో మహానాడు ఎందుకు నిర్వహించడంలేదు అంటే అన్ని ప్రాంతాల నుంచి జనాలు వచ్చేందుకు సువిశాలమైన ప్రాంగణం అక్కడ దొరకలేదు అని అంటున్నారు. పైగా కడప జిల్లా నుంచి టీడీపీ సౌండ్ చేస్తే అది జిల్లా మొత్తమే కాదు ఏపీ అంతటా రీసౌండ్ చేయాలనే కడపను ఎంచుకున్నారు అని అంటున్నారు. మరి కడపలో టీడీపీ మహానాడు ఏ రకమైన సంచలనాలు సృష్టిస్తుందో చూడాల్సి ఉంది.

# మిస్ వరల్డ్ 2025 బరిలో 108 మంది.. ఫైనల్ ఫైట్ ఎలా ఉంటుందో తెలుసా?



ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అందాల పోటీల్లో మిస్ వరల్డ్ ఒకటి. 2025వ సంవత్సరానికి గాను ఈ ప్రతిష్టాత్మకమైన వేడుక మన హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా జరగనుంది. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వచ్చిన అందాల రాణులు తమ అందం, తెలివితేటలు, సేవా దృక్పథంతో ఈ వేదికపై తమ సత్తా చాటడానికి సిద్ధమయ్యారు. ఈ పోటీలో విజేతగా నిలిచి ప్రపంచ సుందరి కిరీటాన్ని ఎవరు దక్కించుకుంటారో చూడటానికి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ఎదురుచూస్తున్నారు. మిస్ వరల్డ్ 2025 పోటీల్లో ఈసారి రికార్డు స్థాయిలో 108 మంది వివిధ దేశాలకు చెందిన అందమైన మహిళలు పాల్గొంటున్నారు. వీరందరినీ వారి పుట్టిన ఖండాల ప్రాతిపదికన వివిధ గ్రూపులుగా విభజించారు. ఈ విభజనలో ముఖ్యంగా ఆఫ్రికా, అమెరికా– కరేబియన్, యూరప్, ఆసియా–ఓషియానా అనే నాలుగు ప్రధాన ఖండాల గ్రూపులు ఉన్నాయి. ఈ విధంగా ఖండాల వారీగా విభజించడం వల్ల ప్రతి ప్రాంతానికి ప్రాతినిధ్యం లభిస్తుంది. పోటీ విధానం విషయానికి వస్తే.. ఇది అనేక దశల్లో జరుగుతుంది. మొదటి దశలో, ప్రతి ఖండం నుండి అత్యుత్తమంగా నిలిచిన 10 మంది అందగత్తెలను క్వార్టర్ ఫైనల్‌కు ఎంపిక చేస్తారు. ఈ ఎంపిక వారి వ్యక్తిత్వం, అందం, వివిధ రకాల టాలెంట్ రౌండ్‌లలో వారు చూపిన ప్రతిభ ఆధారంగా జరుగుతుంది. క్వార్టర్ ఫైనల్‌లో ఎంపికైన ఈ 40 మంది పోటీదారులు మరింత కఠినమైన పోటీని ఎదుర్కొంటారు. తర్వాత దశలో వివిధ రకాల ప్రత్యేక పోటీలు నిర్వహిస్తారు. ఇందులో ముఖ్యంగా 'బ్యూటీ విత్ ఏ పర్పస్' (%దీమ్ఖబ్ఎ ఏఝ్ట్ర ఖ్రాబతీజూశింవ%) అనే రౌండ్ చాలా ముఖ్యమైనది. ఈ రౌండ్‌లో పోటీదారులు తాము చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను వివరిస్తారు. వారి ప్రాజెక్ట్‌ల ప్రభావం, వారి నిబద్ధతను బట్టి వారికి మార్కులు కేటాయిస్తారు. దీంతో పాటు టాలెంట్ రౌండ్, స్విమ్‌సూట్ రౌండ్ (కొన్నిసార్లు ఇది ఉండకపోవచ్చు), ఇంటర్వ్యూ రౌండ్ వంటి ఇతర పోటీలు కూడా ఉంటాయి. ఈ వివిధ పోటీలన్నింటిలోనూ తమదైన ముద్ర వేసిన తర్వాత, ప్రతి ఖండం నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం నలుగురు విజేతలను ఫైనల్‌కు ఎంపిక చేస్తారు. అంటే, ఆఫ్రికా నుంచి ఒకరు, అమెరికా– కరేబియన్ నుంచి ఒకరు, యూరప్ నుంచి ఒకరు, ఆసియా–ఓషియానా నుంచి ఒకరు ఫైనల్ నలుగురిలో ఉంటారు. ఈ నలుగురు ఫైనలిస్టులు ప్రపంచం ముందు తమను తాము నిరూపించుకోవడానికి చివరిసారిగా పోటీపడతారు. చివరిగా జరిగే గ్రాండ్ ఫినాలేలో ఈ నలుగురు ఫైనలిస్టులు తమ అందం, తెలివితేటలు, వారు ఇంతకు ముందు సాధించిన మార్కుల ఆధారంగా జడ్జిల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారు. వారి సమాధానాలు వారి ప్రెజెంటేషన్, వారు చూపిన మొత్తం ప్రదర్శన ఆధారంగా, అత్యుత్తమంగా నిలిచిన పోటీదారును మిస్ వరల్డ్ 2025 విజేతగా ప్రకటిస్తారు. ఆ క్షణం ఆ పోటీదారుల జీవితంలో ఒక మరపురాని క్షణంగా నిలిచిపోతుంది. ఈసారి హైదరాబాద్‌లో జరుగుతున్న ఈ మిస్ వరల్డ్ 2025 పోటీలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందం, టాలెంట్ కలిగిన మహిళలకు ఒక గొప్ప వేదికను అందిస్తోంది. ఈ పోటీ కేవలం అందాన్ని మాత్రమే కాకుండా, మహిళల వ్యక్తిత్వం, వారి సామాజిక బాధ్యత, వారిలోని అంతర్గత శక్తిని కూడా ప్రపంచానికి చాటి చెబుతుంది. మరి ఈసారి మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎవరు గెలుచుకుంటారో చూడాలి.

# గూగుల్ మ్యాప్స్‌లో అదిరిపోయే ఫీచర్.. ఫోటో చూసి లోకేషన్ చెప్పేస్తుంది

ఐఫోన్ యూజర్ల కోసం గూగుల్ మ్యాప్స్ ఇప్పుడు మరింత స్మార్ట్‌గా మారింది. గూగుల్ ఒక కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఇది మీ స్క్రీన్‌షాట్‌లను స్కాన్ చేసి అందులో ఉన్న లొకేషన్ సమాచారాన్ని వెలికి తీస్తుంది. ఇందులో లొకేషన్, అడ్రస్ ఉంటాయి. అంటే మీరు ఇకపై ఆ ప్లేస్ సమాచారాన్ని గుర్తుంచుకోవాల్సిన లేదా మళ్లీ వెతకాల్సిన అవసరం లేదు.

**కొత్త ఫీచర్ ఎలా పనిచేస్తుంది?....** ఉదాహరణకు.. మీరు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తున్నప్పుడు ఆసక్తికరమైన కేఫ్ లేదా సందర్శించదగిన స్థలం కనిపిస్తుంది. ఇప్పుడు మీరు దాని స్క్రీన్‌షాట్ తీసుకున్న తర్వాత దాని పేరు లేదా లొకేషన్ గుర్తుంచుకోవాల్సిన టెన్షన్ ఉండదు. గూగుల్ మ్యాప్స్ ఈ కొత్త ఫీచర్, జెమిని AI సాయంతో మీ స్క్రీన్‌షాట్‌లో ఉన్న ఏదైనా లొకేషన్‌ను గుర్తిస్తుంది. దానిని వెంటనే సేవ్ చేయడానికి మీకు ఆప్షన్‌ను ఇస్తుంది. కొత్త కేఫ్‌లు, రెస్టారెంట్‌లు లేదా సందర్శించదగిన స్థలాలను తరచుగా అన్వేషించే యూజర్లకు ఈ ఫీచర్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇకపై ఎలాంటి లొకేషన్ అయినా మిస్ కాదు. ఎందుకంటే గూగుల్ మ్యాప్స్ వాటిని మీ కోసం సేవ్ చేస్తుంది.



**ఈ కొత్త ఫీచర్‌ను ఎలా ఉపయోగించాలి?....** మీరు ఈ కొత్త ఫీచర్‌ను ఉపయోగించాలనుకుంటే ముందుగా మీరు గూగుల్ మ్యాప్స్‌ను లేటెస్ట్ వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాలి. తర్వాత యాప్‌ను తెరిచి యూ ట్యాబ్‌కు వెళ్లాలి. ఇక్కడ Screenshots అనే కొత్త లిస్ట్ కనిపిస్తుంది. ఇందులో ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుందో తెలిపే ఒక చిన్న డిమో కనిపిస్తుంది. గ్యాలరీలో ఉన్న స్క్రీన్‌షాట్‌ల నుంచి గూగుల్ మ్యాప్స్ స్థలం పేరు, లొకేషన్‌ను వెలికితీస్తుంది. తర్వాత ఒక రివ్యూ స్క్రీన్ వస్తుంది. అందులో గూగుల్ ఏమి ఫలితం ఇచ్చిందో మీకు చూపిస్తుంది. మీరు దానిని సేవ్ చేయవచ్చు లేదా మీకు అవసరం లేకపోతే వదిలేస్తుంది. ఇది పూర్తిగా మీ ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. మీరు ఒక లొకేషన్‌ను సేవ్ చేసినప్పుడు అది మీ Screenshots లిస్ట్‌కు వెళ్తుంది. మీరు కావాలంటే దానిని తర్వాత ఇతర లిస్ట్‌లకు కూడా మార్చుతుంది.

**ఫీచర్ ప్రత్యేకత...** మీరు మీ అన్ని ఫోటోలకు యాక్సెస్ ఇవ్వడానికి గూగుల్ మ్యాప్స్‌కు ఆప్షన్ ఇస్తే అది మీ కొత్త స్క్రీన్‌షాట్‌లను ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి లొకేషన్ చూపిస్తుంది. ఇది సరైన లొకేషన్‌ను కనుగొనడంలో సాయపడుతుంది. మీరు మీ గ్యాలరీకి వెళ్లి స్క్రీన్‌షాట్‌లను సెలక్ట్ చేసుకుని వాటిని స్కాన్ చేయవచ్చు. ఈ ఫీచర్‌లో ఒక క్లియర్ బటన్ కూడా ఉంది. ఇది ఈ ఫీచర్‌ను ఎప్పుడైనా ప్రారంభించడానికి లేదా క్లోజ్ చేయడానికి ఆప్షన్ ఉంటుంది.

# స్పృహ తప్పిన పైలెట్.. గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానం.. భయానక పరిస్థితి!

గాల్లో ప్రయాణిస్తున్న విమానంలో ఒక్కసారిగా పైలట్ స్పృహ తప్పిపోతే ఎలా ఉంటుంది. ఊహించుకుంటేనే భయానకంగా ఉంది కదూ. సరిగ్గా అలాంటి ఘటనే గతేడాది లుఫ్తాన్సా విమానంలో జరిగింది. స్పెయిన్‌కు వెళ్తున్న ఈ విమానంలో కో–పైలట్ హఠాత్తుగా స్పృహ కోల్పోవడంతో ఏకంగా 10 నిమిషాల పాటు విమానం పైలట్ లేకుండానే గాల్లో చక్కర్లు కొట్టింది. ఆ తర్వాత ఏం జరిగిందో తెలుసుకుంటే షాక్ అవుతారు. గతేడాది ఫిబ్రవరి 17న ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి స్పెయిన్‌లోని సెవిల్లేకు లుఫ్తాన్సా ఎయిర్‌బస్ A321 విమానం బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా కెప్టెన్ బాత్రూమ్‌కు వెళ్లారు. కాక్‌పిట్‌లో ఒంటరిగా ఉన్న కో–పైలట్ హఠాత్తుగా స్పృహ కోల్పోయాడు. ఈ విషయాన్ని స్పానిష్ ప్రమాద పరిశోధన సంస్థ CIAIAC నివేదిక ద్వారా వెల్లడించింది. 199 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో ఉన్న ఆ విమానం ఏకంగా 10 నిమిషాల పాటు పైలట్ లేకుండానే విమానం గాల్లో ప్రయాణించింది. ఈ విషయాన్ని లుఫ్తాన్సా సంస్థ కూడా ధృవీకరించింది. తమ విమాన భద్రతా విభాగం కూడా




దీనిపై దర్యాప్తు చేసిందని తెలిపింది. అయితే దర్యాప్తు ఫలితాలను మాత్రం వెల్లడించలేదు. స్పృహ కోల్పోయిన కో–పైలట్ అనుకోకుండా ఫ్లైట్ కంట్రోల్స్ ఆపరేట్ చేసినప్పటికీ అదృష్టవశాత్తూ ఆటోపైలట్ వ్యవస్థ సక్రమంగా పనిచేయడంతో విమానం స్థిరంగా ప్రయాణించగలిగింది. ఈ సమయంలో కాక్‌పిట్‌లోని వాయిస్ రికార్డర్‌లో తీవ్రమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితికి సంబంధించిన వింత శబ్దాలు రికార్డయ్యాయి. కెప్టెన్ కాక్‌పిట్‌లోకి వెళ్లడానికి సాధారణ డోర్ ఓపెనింగ్ కోడ్‌ను ఐదుసార్లు ప్రయత్నించాడు. కానీ తలుపు తెరుచుకోలేదు. ఒక ఎయిర్ హోస్టెస్ కూడా లోపలున్న కో–పైలట్‌ను ఆన్‌బోర్డ్ టెలిఫోన్ ద్వారా సంప్రదించడానికి ప్రయత్నించింది. చివరికి, కెప్టెన్ ఎమర్జెన్సీ కోడ్‌ను ఉపయోగించి తలుపును తెరవడానికి ప్రయత్నించాడు. అయితే, తలుపు ఆటోమేటిక్‌గా తెరుచుకునే కొద్ది క్షణాల ముందు, అనారోగ్యంతో ఉన్నప్పటికీ కో–పైలట్ లోపలి నుంచి తలుపు తెరిచాడు. ఆ తర్వాత పైలట్ వెంటనే అప్రమత్తమై మాడ్రిడ్‌లో అత్యవసరంగా విమానాన్ని ల్యాండ్ చేశాడు. స్పృహ కోల్పోయిన కో–పైలట్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆటోపైలట్ వ్యవస్థ సకాలంలో స్పందించడం వల్లే పెను ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోంది.




అమ్రాబాద్: నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు.

నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. "ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చుకుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు.

ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాళ్లు ఏర్పాటు చేశాం. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చాను. నేడు ప్రతి పేదవాడి ఇంటికీ సన్న బియ్యం అందుతోంది. ఇప్పటి వరకు రైతుల కోసం రూ.60వేల కోట్లు ఖర్చు చేశాం.

**ప్రధాని అంటే ఇందిరలా ఉండాలనే చర్చ వచ్చింది..** పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుంది" అని రేవంత్ అన్నారు.


**ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...** అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.




## ఇందిర సౌర గిరి జల వికాసం.. రైతులకు ఉచితంగా సోలార్ పంపుసెట్లు: సీఎం రేవంత్

అమ్రాబాద్: 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకంలో భాగంగా రైతులకు సోలార్ పంపుసెట్లు ఉచితంగా ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరు ఐటీడీఏ పరిధిలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ఈ పథకాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రైతులకు 5, 7.5 హెచ్‌పీ పంపుసెట్లు ఇస్తామన్నారు. అచ్చంపేటను మోడల్ నియోజకవర్గంగా మారుస్తామన్నారు. ఈ నియోజకవర్గంలో వంద రోజుల్లో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ పంపుసెట్ల స్థానంలో వీటిని బిగిస్తారని.. ఇందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సౌర విద్యుదుత్పత్తితో గిరిజనులు ఆదాయం పొందాలని సూచించారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టం కింద 6.69 లక్షల ఎకరాల విస్తీర్ణానికి (2.30 లక్షల మంది ఎస్టీ రైతులకు) పోడుపట్టాలు మంజూరయ్యాయి. ఇందులో విద్యుత్తు సౌకర్యం లేని 6 లక్షల ఎకరాలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. గిరిజన రైతుకు రెండున్నర ఎకరాల కన్నా ఎక్కువ భూమి ఉంటే సింగిల్ యూనిట్, అంతకు తక్కువగా ఉంటే.. సమీప రైతులను కలిపి బోర్‌వెల్ యూజర్ గ్రూపుగా ఏర్పాటు చేస్తారు. ఈ నెల 25 వరకు మండలాల వారీగా అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించి, జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన, భూగర్భ జలాల సర్వే తదితర పనుల్ని గిరిజన సంక్షేమశాఖ చేపడుతుంది. జూన్ 25 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు భూముల అభివృద్ధి, బోరుబావుల తవ్వకం, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు తదితర పనుల్ని పూర్తి చేస్తారు. తొలి ఏడాదికి 10 వేల మంది రైతులకు చెందిన 27,184 ఎకరాలను సాగులోకి తీసుకువచ్చేందుకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చుచేయనున్నారు.

## కాళేశ్వరం ఆనకట్టల విచారణ కమిషన్ గడువు పొడిగింపు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీవల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## అందాల పోటీలే కాదు.. అగ్ని ప్రమాదాల మీదా దృష్టిపెట్టాలి: కేటీఆర్



హైదరాబాద్: అందాల పోటీల మీదే కాదు.. అగ్ని ప్రమాదాల మీద కూడా దృష్టి పెట్టాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అగ్ని ప్రమాదాల్లో మరో ప్రాణం పోకుండా ప్రభుత్వం చూడాలన్నారు. చార్మినార్ పరిధి గుల్జార్‌హౌజ్ సమీపంలో అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని ఆయన పరిశీలించారు. తాను రాజకీయంగా మాట్లాడటానికి ఇక్కడికి రాలేదని చెప్పారు. ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలు కాపాడాలని పేర్కొన్నారు. "రూ.5 లక్షల పరిహారం ఇవ్వడం కాదు.. ప్రాణాలపై దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబసభ్యులకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ముఖ్యమంత్రే హోంమంత్రి కాబట్టి ఘటనా స్థలానికి వస్తే అధికారులు ఇంకా బాగా పనిచేస్తారు.

వేసవి కాలం వచ్చే ముందు అగ్నిమాపక సిబ్బందితో ప్రభుత్వం సమీక్ష సమావేశాలు నిర్వహించాలి. అగ్నిమాపక యంత్రాలు వచ్చాయి.. కానీ నీళ్లు లేవు. సిబ్బందికి సరైన మాస్కులు లేవని తెలిసింది. అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడం దురదృష్టకరం. హైదరాబాద్‌లో ఇదే అత్యంత భారీ అగ్ని ప్రమాదం. నిన్నటిరోజు దుర్భరమైన రోజు.. బాధితులు, మృతుల కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణనాతీతం" అని కేటీఆర్ తెలిపారు.




## సుప్రీంలో టెల్కోలకు షాక్.. వొడాఫోన్ ఐడియా షేర్లు డౌన్

టెలికాం సంస్థలకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సర్దుబాటు చేసిన స్థూల రాబడి బకాయిల నుంచి ఊరట కల్పించాలంటూ టెలికాం కంపెనీలు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. దీంతో వొడాఫోన్ ఐడియా షేర్లు కుప్పకూలాయి. సోమవారం ఇంట్రాడేలో వీఐ షేర్లు 10 శాతం క్షీణించాయి. మధ్యాహ్నం 1:50గంటల సమయంలో ఎన్ఎస్ఈలో షేర్లు 8.28 శాతం నష్టంతో కదలాడుతున్నాయి. ఏజీఆర్ బకాయిలపై వడ్డీ, పెనాల్టీలు, పెనాల్టీలపై వడ్డీ నుంచి తమకు మినహాయింపు కల్పించాలని టెలికాం సంస్థలు వొడాఫోన్ ఐడియా, భారతీ ఎయిర్‌టెల్, టాటా టెలీ సర్వీసెస్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటీషన్‌ను కొట్టివేసింది. ఈ నిర్ణయంతో టెలికాం సంస్థలపై భారం పడనుందన్న భయంతో షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి. వీఐ షేర్లు నష్టాల్లో ట్రేడవుతుండగా.. భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ఫ్లాట్‌గా కదలాడుతున్నాయి.




## ఉగ్ర దాడికి ముందు పహల్గాంకు.. జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు

పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ అరెస్టయిన హరియాణా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతానికి వెళ్లినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇక, పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు తెలిసింది. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకులపై భీకర ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు మూడు నెలల ముందు జ్యోతి పహల్గాం వెళ్లి అక్కడ వీడియోలు తీసినట్లు సమాచారం. ఆ సమాచారాన్ని పాక్ ఏజెంట్లకు చేరవేసి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు. దీనిపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. గూఢచర్యం ఆరోపణల కింద గతవారం జ్యోతిని హరియాణా పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఆమె గురించి అనేక విషయాలు బయటికొచ్చాయి. పహల్గాం దాడికి ముందు ఆమె పలుమార్లు పాకిస్థాన్‌లో పర్యటించిందని, ఒకసారి చైనాకూ వెళ్లొచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె దిల్లీలోని పాక్ రాయబార కార్యాలయంలోని అధికారి డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు గుర్తించారు. ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్ అయిన జ్యోతి మల్హోత్రా ట్రావెల్ విత్ జో (%తీఖజవళ్రీ ఔఓ్ప్ర జీశీ%) పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తోంది. 2023లో పాక్‌కు వెళ్లిన సమయంలో డానిష్ ఆమెకు పరిచయమయ్యాడు. భారత్‌కు వచ్చిన తర్వాత కూడా అతడితో సంప్రదింపులు కొనసాగించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అతడి సూచన మేరకు.. అలీ అహ్సాన్ అనే వ్యక్తిని ఆమె కలిసింది. అతడు పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను జ్యోతికి పరిచయం చేసినట్లు సమాచారం.

దేశ రక్షణకు చెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని ఆమె పాక్ వ్యక్తులకు చేరవేసినట్లు అధికారులు ఆరోపించారు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను కూడా భారత్‌లో నిలిపివేశారు.




ఆ దేశంలో అత్యంత శక్తిమంతమైన మిలిటరీ తీరుపై వచ్చే విశ్లేషణలివి. స్వార్థపరులైన సైనికాధికారులు ఆ దేశాన్ని కబ్జా చేసి, నిలువునా లూటీ చేస్తున్న తీరుకు ఇది దర్పణం పడుతోంది. ఈ సేనానులు చేసే పోరాటం తక్కువ.. డబ్బు కోసం ఆరాటం ఎక్కువ! ఆయుధాలను పక్కనపెట్టేసి.. నయానో భయానో భూములను హస్తగతం చేసుకొని, వ్యాపార సామ్రాజ్యాలు నడుపుతూ వీరు సాగిస్తున్న దందాతో దేశం దివాళా అంచుకు చేరింది. ఈ జనరళ్లు కోట్లకు పడగలెత్తారు. పోరాటం చేసే బాధ్యతను ఉగ్రవాదులకు అప్పగించేసి రాజప్రాసాదాలను తలపించే భవనాల్లో విలాసాల్లో జోగుతున్నారు. మరోవైపు సాధారణ పాక్ ప్రజలు కనీస అవసరాలు తీరే దిక్కులేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. భారత్‌ను బూచిగా చూపుతూ పాకిస్థాన్‌ను అక్కడి సైన్యం కబంధ హస్తాల్లో బిగించింది. సైనిక ఉన్నతాధికారులు ఏళ్ల తరబడి ఆ దేశాన్ని ప్రత్యక్షంగా పాలించారు. మిగతా సమయంలోనూ వారిదే పెత్తనం. ప్రజాస్వామ్య ప్రభుత్వం అక్కడ నామమాత్రం.

**విలాపం...** దీర్ఘకాల రాజకీయ అనిశ్చితి, అస్తవ్యస్త ఆర్థిక నిర్వహణ కారణంగా పాకిస్థాన్ నలిగిపోతోంది. అధిక ధరలు, ఆర్థిక సంక్షోభం వల్ల సగటు పాక్ జాతీయుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. విదేశీ అప్పు 126 బిలియన్ డాలర్లు దాటిపోయింది. అప్పులు తీర్చడానికి దేశ బడ్జెట్‌లో 40 శాతం సొమ్ము సరిపోతోంది. ఆకలి సూచీలో పాక్ ఎక్కడో అట్టడుగున ఉంది. దేశ జనాభాలో దాదాపు 40 శాతం మంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. బలోచిస్థాన్‌లో పరిస్థితి మరీ దారుణం. సహజవాయువు, ఖనిజాల ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ రాష్ట్రం తోడ్పాటును అందిస్తున్నప్పటికీ అక్కడ 70 శాతం మంది పేదరికంలో ఉన్నారు. ఇది వేర్పాటువాద ఉద్యమాలకు ఊతమిస్తోంది. పాక్‌లో గత కొన్నేళ్లుగా ఆర్థిక వృద్ధిరేటు 2.4 శాతానికే పరిమితమైంది. విదేశీ మారకనిల్వలు దారుణంగా పడిపోయాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఇచ్చే ఉద్దీపన ప్యాకేజీలు, కొన్ని దేశాలు ఇస్తున్న రుణాలతో పాక్ నెట్టుకొస్తోంది.

**విలాసం..** దేశ ప్రజలు ఇన్ని ఇబ్బందుల్లో ఉంటే.. ఒక వ్యవస్థ ప్రస్థానం మాత్రం నిత్య కల్యాణం.. పచ్చతోరణంలా సాగిపోతోంది. అదే ఆ దేశ సైన్యం! ఇది ఒట్టి మిలిటరీ శక్తి మాత్రమే కాదు.. తిరుగులేని కార్పొరేట్ సంస్థ. రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్, అగ్రిబిజినెస్, తయారీ, మీడియా, సరకుల రవాణా వంటి కీలక రంగాల్లో భారీగా ఆర్జిస్తోంది. ప్రత్యేక మినహాయింపులు, భూ ఆర్డినెన్స్‌ల ద్వారా ఈ దందాను చట్టబద్ధం చేసుకుంది. ఒక సమాంతర ఆర్థిక వ్యవస్థను నడుపుతోంది.




హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది. బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## చార్మీ.. చాలా రోజుల తరువాత ఇలా..


టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కనిపించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.అనుకోకుండా ఒక రోజు', 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటున్నారు. చార్మీ చివరిసారిగా 2015లో 'మంత్ర 2' సినిమాతో నటిగా కనిపించింది. ఆ తర్వాత నటనకు పూర్తిగా



దూరమై, నిర్మాణంపై దృష్టి సారించింది. అయితే, ఆమెకు ఇప్పటికీ నటనకు సంబంధించిన అవకాశాలు వస్తున్నాయని, కానీ ఆమె వాటిని సున్నితంగా తిరస్కరిస్తోందని సమాచారం. నిర్మాతగా ఆమె బిజీ షెడ్యూల్, కొత్త కథలపై ఫోకస్ ఆమెను నటనకు దూరంగా ఉంచుతున్నాయని టాక్. ఈ సందర్భంగా చార్మీ పుట్టినరోజు ఫోటో అభిమానులకు సర్‌ప్రైజ్‌గా నిలిచింది. ఆమె ఈ ఫోటోలో బ్లాక్ అండ్ వైట్ డ్రెస్‌లో అద్భుతంగా కనిపించింది, ఆమె అందం, స్టైల్ అందరినీ ఆకట్టుకుంది. "చార్మీ ఎప్పటిలాగే అద్భుతంగా ఉంది, మళ్లీ నటించాలని కోరుకుంటున్నాం" అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటో ఆమె పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఓ చిన్న ట్రీట్‌గా నిలిచింది. చార్మీ నిర్మాతగా తన దృష్టిని కొనసాగిస్తున్నప్పటికీ, ఆమె నటనకు తిరిగి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆమె ఎనర్జిటిక్ పర్ఫామెన్స్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ ఇప్పటికీ అభిమానుల మదిలో నిలిచి ఉన్నాయి. ఆమె త్వరలో నటనలోకి రీఎంట్రీ ఇస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక నెక్స్ట్ నిర్మాతగా ఆమె విజయ్ సేతుపతి పూరి కాంబినేషన్ కోసం సిద్ధం అవుతున్నారు.

## బిడ్డొచ్చే వేళ స్టార్ హీరోకి కలిసొచ్చేనా?

కియరా అద్వానీ లాంటి ట్యాలెంటెడ్ నటిని ప్రేమించి పెళ్లాడాడు సిద్ధార్థ్ మల్హోత్రా. అయితే పెళ్లి తర్వాత ఎందుకనో సిద్ధార్థ్ కి సరైన హిట్టు పడలేదు. ఇటీవలే కియరా ప్రెగ్నెన్సీని కన్ఫామ్ చేసింది. అయితే ఇకపై అతడి కెరీర్ గ్రాఫ్ లో ఛేంజ్ అనూహ్యంగా ఉంటుందని అభిమానులు ఊహిస్తున్నారు. తన భార్య తనకు బిడ్డను ఇచ్చే లోపే అతడు మరో బంపర్ హిట్టు కొట్టాలని కసితో ఉన్నాడట. తదుపరి మల్హోత్రా ప్రయోగాత్మక చిత్రంలో నటించనున్నాడు. కోటా ఫ్యాక్టరీ, పంచాయత్ వంటి ఐకానిక్ సిరీస్‌లను కొనుగోలు చేసిన టివిఎఫ్ స్టూడియో ఇప్పుడు సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్



అనే జానపద థ్రిల్లర్‌ను తెరకెక్కించనుంది. దీనికి దీపక్ మిశ్రా దర్శకుడు. అద్భుత కథల ఎంపికలతో టివిఎఫ్ ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించింది. కోటా ఫ్యాక్టరీ, పంచాయత్ లాంటి వైవిధ్యమైన సిరీస్ లతో ప్రజల దృష్టిని ఆకర్షించిన టీవీఎఫ్ మరో వైవిధ్యమైన స్క్రిప్టుతో విజయం కోసం ఎదురు చూస్తున్న సిద్ధార్థ్ లోటును భర్తీ చేస్తుందని భావిస్తున్నారు. టీవీఎఫ్ తో పాటు ఏక్తా కపూర్ బాలాజీ టెలీఫిలింస్ ఇందులో పెట్టుడులు పెడుతుంది. సిద్ కి షేర్షా తర్వాత సరైన హిట్ లేదు. థాంక్ గాడ్, యోధ కూడా ఆశించిన విజయాలను సాధించలేదు. కానీ ఇప్పుడు బిడ్డొచ్చే వేళ మంచి హిట్టొస్తుందని ఆశిస్తున్నాడు. అది వ్వాన్ తో సాధ్యమవుతుందని అభిమానులు భావిస్తున్నారు. జాన్వీతో పరమ్ సుందరి కూడా సిద్ధార్థ్ కి విజయాన్ని అందించాల్సి ఉంటుంది.





## యాక్షన్ లో కమల్-సింబు రణం!




కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్ అంటే ఎప్పుడూ ఓ ప్రత్యేక ఆకర్షణ ఉంటుంది. దశాబ్దాల తర్వాత వీరిద్దరూ మళ్లీ కలిసి 'థగ్ లైఫ్' సినిమాతో రాబోతున్నారు, ఈ చిత్రం జూన్ 5న విడుదల కానుంది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, రెడ్ జైంట్ మూవీస్ సంయుక్త నిర్మాణంలో రూపొందిన ఈ సినిమా ట్రైలర్ విడుదలై, అభిమానులను ఆకర్షించింది. ఈ ట్రైలర్ యాక్షన్, ఎమోషన్, డ్రామాతో మణిరత్నం మార్క్ కు తగ్గట్లే ఉంది. ట్రైలర్‌లో గ్యాంగ్‌స్టర్ రాజకీయాలు, వ్యక్తిగత పునరాగమనం నేపథ్యంలో కమల్ హాసన్, సింబు మధ్య బలమైన బంధాన్ని చూపించారు. కమల్ హాసన్ ఒక సీనియర్ గ్యాంగ్‌స్టర్‌గా, సింబు ఆయన శిష్యుడిగా కనిపిస్తారు. గురు-శిష్యుల సంబంధంగా మొదలైన ఈ బంధం, క్రమంగా ఒక డెడ్లీ రైవలరీగా మారుతుంది. కమల్ హాసన్ తన లెగసీ, ప్రతీకారం మధ్య సంఘర్షణలో మాగ్నెటిక్‌గా కనిపిస్తే, సింబు తన గురువును సవాలు చేసే యువకుడిగా ఇంటెన్స్ ఎమోషన్స్‌తో ఆకట్టుకున్నాడు. మణిరత్నం సిగ్నేచర్ స్టైల్ ఈ ట్రైలర్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. ఎలిగెంట్ అయినప్పటికీ రా ఎమోషన్స్‌తో నిండి ఉంది. ఏఆర్ రహమాన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్‌కు, ఎమోషన్స్‌కు ఊపిరిలా మారింది. రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ అద్భుతమైన ఫ్రేమ్‌లతో కథలోని గ్రాండ్‌నెస్, గ్రిట్‌ను అద్భుతంగా బంధించింది. ట్రైలర్‌లోని ప్రతి షాట్ సినిమాటిక్ బ్యూటీని, ఎమోషనల్ డెప్త్‌ను చూపిస్తోందని అభిమానులు అంటున్నారు. ట్రైలర్‌లో కమల్ హాసన్ ఒక గ్యాంగ్‌స్టర్‌గా తన సామ్రాజ్యాన్ని కాపాడుకునే క్రమంలో చూపించిన ఇంటెన్సిటీ అద్భుతంగా ఉంది. సింబు క్యారెక్టర్ ఎదుగుదల, గురువుతో సంఘర్షణ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. త్రిష, జోజు జార్జ్, అలీ ఫజల్, పంకజ్ త్రిపాఠి వంటి నటులు కూడా ట్రైలర్‌లో కనిపించి, సినిమాపై అంచనాలను పెంచారు. ఈ సినిమా భారీ స్క్రీన్‌పై చూడాల్సిన యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని టాక్ నడుస్తోంది. సినిమా రిలీజ్‌కు రెండు వారాల ముందు ఈ ట్రైలర్‌తో ప్రమోషన్స్ జోరందుకున్నాయి. ట్రైలర్‌లోని యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ మూమెంట్స్ అభిమానులను థియేటర్‌లో ఓ ఫైరీ షోడౌన్‌ను ఆశించేలా చేశాయి. మణిరత్నం స్టైలిష్ డైరెక్షన్, కమల్-సింబు కెమిస్ట్రీ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. మొత్తంగా, 'థగ్ లైఫ్' ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. ఇక జూన్ 5న ఈ సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

## వారికి చుక్కలు చూపిస్తున్న డిజిటల్ ప్లాట్‌ఫామ్స్!



కరోనా మహమ్మారి కారణంగా ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లకు మంచి క్రేజ్ ఏర్పడింది. నచ్చిన సినిమాలు, సిరీస్‌లు థియేటర్‌కు వెళ్లకుండా ఇంట్లోనే ఉండి చూసే ఫెసిలిటీ ఉండటంతో చాలా వరకు ప్రేక్షకులు ఓటీటీలకు ఎడిక్ట్ కావడం మొదలైంది. దీంతో సినిమాలు, సిరీస్‌లని భారీ స్థాయిలో కొనడం ప్రారంభించిన ఓటీటీ ప్లాట్ ఫామ్‌లు వాటి ప్రవాహం భారీగా పెరగడంతో క్రమ క్రమంగా సినిమాలు, సిరీస్‌లని కొనడం తగ్గించి మేకర్స్‌కు షాక్ ఇవ్వడం మొదలు పెట్టాయి. కేవలం స్టార్ హీరోలు, స్టార్ ప్రొడక్షన్ కంపనీలు నిర్మించిన సిరీస్‌లు, సినిమాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ కొత్త మేకర్స్‌ని పక్కన పెడుతుండటంతో చాలా వరకు మేకర్స్ తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు. అంతకు ముందు డిజిటల్ రైట్స్ కోసం భారీ మొత్తాన్ని అందించి చాలా వరకు నిర్మాతలకు లాభాల్ని అందించి సిరీస్‌లు, ఓటీటీ మూవీస్‌కు ఊతం ఇచ్చిన ఓటీటీలు ఇప్పుడు కేవలం సెలక్టీవ్‌గా సినిమాలు, సిరీస్‌లని మాత్రమే కొంటూ మిగతావారికి చుక్కలు చూపిస్తున్నాయి. తక్కువ బడ్జెట్‌లో ఓ మోస్తారు పేరున్న నటీనటులతో నిర్మించిన వాటికి పెద్దగా ఇంపార్టెన్స్ ఇవ్వడం లేదు. దీంతో చిన్న సినిమాలు, సిరీస్‌లు నిర్మిస్తున్న మేకర్స్ ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాకుండా ఈ మధ్య డిజిటల్ ప్లాట్ పామ్స్ కొత్త పద్ధతిని కూడా అనుసరిస్తున్నాయి. చాలా మంది సినిమాలు తీసివాటిని థియేటర్లలో రిలీజ్ చేసుకునే వీలు, డబ్బులు లేకపోవడంతో ఓటీటీలని ఆశ్రయిస్తున్నారు. అలా తీసుకొచ్చిన సినిమాలని పే పర్ వ్యూ పద్ధతిలో తీసుకుంటూ కొత్త తరహాలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు మేకర్స్ వాపోతున్నారు. చిన్న బడ్జెట్ సినిమాల నిర్మాతలకు తమ చిత్రాలని థియేటర్లలో రిలీజ్ చేయడానికి సరిపడా డబ్బులు ఉండటం లేదు. అంతే కాకుండా పబ్లిసిటీకి బడ్జెట్ కేటాయించలేకపోతున్నారు. దీంతో ఓటీటీలు కూడా ఈ సినిమాలని తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. దీంతో దాదాపు 300 సినిమాలు ప్రస్తుతం రిలీజ్‌కు నోచుకోక పీకల్లోతు కష్టాల్ని ఎదుర్కొంటున్నాయని ఇన్ సైడ్ టాక్. శాటిలైట్ మార్కెట్ కూడా వీరికి డోర్లు క్లోజ్ చేయడంతో చిన్న సినిమాలు నిర్మించిన నిర్మాతలంతా ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారట. ఇది ఇప్పుడు టాలీవుడ్‌లో ప్రధాన సమస్యగా మారిందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## థై స్లిట్ లెహంగాలో మీనాక్షి కిల్లర్ ఫోజ్

అందానికి అందం ప్రతిభ రెండూ ఉంటే స్కై ఈజ్ లిమిట్ అన్న చందంగా ఎదిగేందుకు ఛాన్సుంది. గ్లామ్ అండ్ గ్లిజ్ ప్రపంచంలో నేటితరం నటీమణులు దూసుకెళుతున్నారు. మునుపటితో పోలిస్తే పెద్దతెర, ఓటీటీ తెరపై ప్రయోగాత్మక కథలు తెరకెక్కుతున్నాయి. దానికి తగ్గట్టే నటీమణులకు కూడా నటించేందుకు స్కోప్ పెరిగింది. ఆ కోవలో చూస్తే నేటితరం హీరోయిన్ మీనాక్షి చౌదరి తదుపరి నటనకు ఆస్కారం ఉన్న పాత్రలలో అవకాశం అందుకుంటోంది. ఈ సంవత్సరం ప్రారంభంలో మీనాక్షి చౌదరి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సాధించింది. ఆ తర్వాత వరుస సినిమాలతో బిజీ అయిపోయింది. మీనాక్షి తదుపరి అనగనగ ఒక రాజులో నవీన్ పోలిశెట్టితో కలిసి కనిపించనుంది. తాజా కథనాల ప్రకారం, మీనాక్షి




బాలీవుడ్‌లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతోంది. స్త్రీ 2 నిర్మాత దినేష్ విజన్ సినిమాలో కీలక పాత్రను పోషించే అవకాశం ఉందని కథనాలొచ్చాయి. మాడాక్ ఫిల్మ్స్ మీనాక్షి కోసం ఒక స్క్రిప్టును సిద్ధం చేస్తోంది. ఇందులో హీరో ఎవరో ఇంకా వెల్లడించాల్సి ఉంది. మరోవైపు మీనాక్షి సోషల్ మీడియాల్లో తన ఫాలోవర్స్ ని నిరాశపరచడం లేదు. వరుసగా క్రేజీ మ్యాగజైన్ కవర్ షూట్లతోను మీనాక్షి అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఫేస్ మ్యాగజైన్ కవర్ పేజీ కోసం అద్భుతమైన ట్రెడిషనల్ లెహంగాలో దర్శనమిచ్చింది. అయితే ఇది చూడటానికి సాంప్రదాయబద్ధంగా కనిపించినా థై స్లిట్ ఎలివేషన్ తో మోడ్రన్ టచ్ ని మీనాక్షి చూపించింది. డిజైనర్ బ్లౌజ్, ఇన్నర్ అందాలను తాకుతూ దుపట్టా, బాటమ్ లో థై స్లిట్ ఎలివేషన్ ప్రతిదీ దేనికదే ప్రత్యేకం. ది ఆర్ట్ ఆఫ్ బికమింగ్: మీనాక్షి రీన్ ఆఫ్ రీఇన్వెన్షన్ పేరుతో సరికొత్త కవర్ స్టార్‌గా మీనాక్షిని ఫేస్ మ్యాగజైన్ ప్రెజెంట్ చేస్తోంది. నేటి జెన్ జెడ్ హీరోయిన్ మీనాక్షి కొత్త లుక్ ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది.

## ఫైనల్‌గా శ్రీవిష్ణు తనకు లక్కీ ఛార్మ్ అయ్యాడుగా!

సినీ ఇండస్ట్రీలో ఎప్పుడు ఎవరి కెరీర్ ఎలాంటి మలుపు తీసుకుంటుందో ఎవరూ చెప్పలేరు. రాత్రికి రాత్రే బ్లాక్ బస్టర్లని దక్కించుకుని స్టార్‌డమ్‌ని సొంతం చేసుకున్న వాళ్లున్నారు. ఎన్నేళ్లైనా ఒక్క హిట్ దక్కని వారూ ఉన్నారు. కొంత మంది రెండు మూడు సినిమాల తరువాత సక్సెస్ బాటపడితే కొంత మంది మాత్రం ఆ సక్సెస్ కోసం వేచి చూడాల్సిన పరిస్థితి. గత కొన్నేళ్లుగా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంది హాట్ లేడీ కేతిక. తను కెరీర్ ప్రారంభించి నాలుగేళ్లవుతోంది. పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరి హీరోగా నటించిన రొమాంటిక్ మూవీతో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ ఢిల్లీ సోయగం అంతకు ముందు డబ్‌స్మాష్ వీడియోలతో పాపులర్ అయింది. అదే పాపులారిటీ కారణంగా పూరి దృష్టిలో పడిన కేతిక రొమాంటిక్ మూవీతో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. హీరోయిన్‌గా తనకిదే తొలి సినిమా. ఇది తనకు ఆశించిన విజయాన్ని



అందించలేకపోయింది. కావాల్సిన గ్లామర్ ఉన్నా, ఎక్స్ పోజింగ్‌కు ఎలాంటి అభ్యంతరం చెప్పలేకపోయినా కానీ తనని విజయం వరించలేదు. ఆతరువాత చేసిన లక్ష్య, రంగరంగ వైభవంగ, బ్రో వంటి సినిమాలు కేతికకు విజయాన్ని అందించలేకపోయాయి. కెరీర్ ప్రారంభించి నాలుగేళ్లు కావస్తున్నా కేతికకు సక్సెస్ అందని ద్రాక్షగా మారి దోబూచులాడుతోంది. సక్సెస్ కోసం నాలుగేళ్లుగా ఎదురు చూస్తున్న కేతిక కల హీరో శ్రీవిష్ణు కారణంగా తాజాగా నెరవేరింది. శ్రీవిష్ణుతో కలిసి కేతిక నటించిన లేటెస్ట్ మూవీ సింగిల్. మే 9న విడుదలైన ఈ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే సూపర్ హిట్ టాక్‌ని సొంతం చేసుకుంది. ఇప్పటి వరకు ఈ సినిమా రూ.15 కోట్లు రాబట్టి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కెరీర్ ఇక కష్టమేనా అనుకున్న సమయంలో కేతికకు హిట్ ఇచ్చిన శ్రీవిష్ణు ఆమె కెరీర్‌కు ప్లస్ అయ్యాడు. ఆమె పాలిట లక్కీ ఛార్మ్‌గా మారాడు.

దీంతో కేతిక కెరీర్ కొత్త మలుపు తిరిగింది. ఈ సినిమా తరువాత కేతిక క్రేజ్ పెరుగుతుందని, వరుసగా క్రేజీ ప్రాజెక్ట్‌లు తనని వరిస్తాయని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. అన్నట్టుగా కేతిక సింగిల్ తరువాత తమిళ దర్శకుడు రాజేష్ ఎం. సెల్వ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే తమిళ, తెలుగు భాషల్లో రిలీజ్ కాబోతోంది.

Printed by Yendluri Srinivasa Rao, Published by Yendluri Srinivasa Rao, Owned by Yendluri Srinivasa Rao, Printed at Sri Kanaka Bhargav Offset Printers, D.No.3-1514/1, Anjaneya Colony, Reddypalem, Guntur -1, Published at D.No. 30-679, Opp. Keerthi Deluxe, Enugupalem Road, Vinukonda, Guntur Dist., Cell:94407 29604, Editor: Yendluri Srinivasa Rao, RNI Registration No.: APBIL/2018/76841